Pubilshed from Tirupathi
PRGI NO : APTEL/25/A2316

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




తిరుపతి TIRUPATHI | సంపుటి : 01 | సంచిక : 233 | శనివారం | మే 9, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ
Vol.No : 01 | Issue No : 233 | Saturday | 9 MAY 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-
Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## పేదల సంక్షేమం కోసమే

# సమీక్షలు..సమావేశాలు

### ఇళ్లు కట్టాలి..ఇళ్ల స్థలాలు ఇవ్వాలి..క్రమబద్ధీకరించాలి

- ప్రజలకు విద్య, వైద్యం, విద్యుత్ భారాలు తగ్గాలి
- జాతీయ, అంతర్జాతీయ విద్యకు పావల వడ్డీ రుణాలు
- ఎస్సీలకు కలిగే ప్రయోజనాలన్నీ బుడగజంగాలకు కల్పించండి
- రూరల్ ఆటోనగర్‌ల ఏర్పాటుపై దృష్టి సారించండి
- అరకు కాఫీకి గ్లోబల్ బ్రాండ్ రావాలి
- 7వజిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

"సంతృప్త స్థాయిలో అందరికీ ఇళ్లు ఇవ్వాలని... అవసరమైన వారికి ఇళ్ల స్థలాలు, ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్న వారికి క్రమబద్ధీకరించడం వంటి అంశాలపై ప్రభుత్వ యంత్రాంగం ఫోకస్ పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. 2027 చివరి నాటికి రీ-సర్వే పూర్తి చేయడంతోపాటు... 22ఏ భూముల సమస్యలను పరిష్కరించాలని స్పష్టం చేశారు. 7వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో భాగంగా రెండో రోజున సీఎం చంద్రబాబు సంక్షేమ శాఖలు, రెవెన్యూ, హౌసింగ్, సమ్మర్ యాక్షన్ ప్లాన్ వంటి అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."

2 పేజీలో..

ఆగస్టు 15లోగా 2.50 లక్షల ఇళ్లకు సామూహిక గృహ ప్రవేశాలు జరగాలి. డిసెంబర్ నాటికల్లా మరో 2.38 లక్షల ఇళ్లకు గృహ ప్రవేశాలు జరిగేలా చర్యలు తీసుకోవాలి. 2027 డిసెంబర్ నాటికి మరో 10 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యం. 2 లక్షల మందికి ఇంటి జాగాలు అవసరం అవుతాయని అంచనా. 3 సెంట్లు గ్రామాల్లో, 2 సెంట్లు అర్బన్ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వాల్సి ఉంది. లబ్దిదారులు అంగీకరిస్తే... ప్రస్తుతం ఉన్న వారికి అదే లే అవుట్లల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వండి






## వామపక్షాల మద్దతు

- మళ్లీ గవర్నర్ వద్దకు విజయ్

తమిళనాడు : తమిళనాడులో గత కొద్దిరోజులుగా నెలకొన్న ఉత్కంఠకు నేటితో తెరపడే అవకాశం కనిపిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుచుకున్నప్పటికీ, మెజారిటీ మార్కుకు కొంచెం దూరంలో ఆగిపోయిన తమిళగ వెట్రి కళగం (టివికె) అధినేత విజయ్ ఎట్టకేలకు మ్యాజిక్ ఫిగర్‌ను చేరుకున్నారు. టివికెకు మద్దతిచ్చేందుకు వామపక్షాల తోపాటు, వీసీకే సమ్మతించినట్లు సమాచారం. - మిగతా 2లో..



## కాంగ్రెస్‌కు డిఎంకె గుడ్ బై

తమిళనాడు : తమిళనాడు రాజకీయాల్లో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. దశాబ్ద కాలంగా కొనసాగుతున్న డిఎంకె - కాంగ్రెస్ బంధానికి తెరపడింది. - మిగతా 2లో..



## పుదుచ్చేరిలో.. ఐదోసారి సీఎంగా రంగస్వామి

- పుదుచ్చేరిలో ఎన్డీయే కూటమి ఘన విజయం
- 5 స్థానాలకు పరిమితం అయిన డీఎంకే
- 12 చోట్ల విజయం సాధించి అతిపెద్ద పార్టీగా అవతరించిన రంగస్వామి పార్టీ

2 పేజీలో..

పుదుచ్చేరి : పుదుచ్చేరి సీఎం రంగస్వామి చరిత్రపుట్లోలకి ఎక్కబోతున్నారు. కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘనవిజయం సాధించడంతో, రంగస్వామి ఐదోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టేందుకు

## బెంగాల్ తొలి బీజేపీ సీఎంగా సువేందు అధికారి..

- పశ్చిమ బెంగాల్ బీజేపీ శాసనసభాపక్ష నేతగా సువేందు అధికారి ఎన్నికయ్యారు
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా కోల్‌కతాలో అధికారికంగా ప్రకటించారు
- భవానీపూర్‌లో మమతా బెనర్జీపై గెలిచిన సువేందుకే సీఎం పీఠం
- రేపు కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో ప్రమాణస్వీకారం
- ప్రధాని మోదీ హాజరుకానున్నట్లు సమాచారం



2 పేజీలో..

పశ్చిమ బెంగాల్ : పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కొత్త శకం ప్రారంభమైంది. రాష్ట్ర బీజేపీ శాసనసభాపక్ష నేతగా సువేందు అధికారి ఎన్నికయ్యారు. కోల్‌కతాలో శుక్రవారం జరిగిన బీజేపీ నూతన ఎమ్మెల్యేల సమావేశంలో ఈ మేరకు ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు.

## ఏపీ ఈసెట్ 2026 ఫలితాలు విడుదల

### మొత్తం 91.72 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత

- ఫలితాలను 'ఎక్స్' వేదికగా ప్రకటించిన మంత్రి నారా లోకేశ్
- అధికారిక వెబ్‌సైట్‌తో పాటు వాట్సాప్‌లోనూ ర్యాంకు కార్డుల వెల్లడి
- బీటెక్ సెకండియర్‌లోకి లేటరల్ ఎంట్రీ కోసం ఈ పరీక్ష

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :

ఆంధ్రప్రదేశ్‌లో ఇంజినీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపీ ఈసెట్-2026) ఫలితాలు విడుదలయ్యాయి. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శుక్రవారం ఈ ఫలితాలను 'ఎక్స్' వేదికగా అధికారికంగా ప్రకటించారు.

ఈ పరీక్షలో మొత్తం 91.72 శాతం ఉత్తీర్ణత నమోదైనట్టు ఆయన వెల్లడించారు. ఈ ఏడాది ఏప్రిల్ 23న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఈ ప్రవేశ పరీక్షకు మొత్తం 32,434 మంది విద్యార్థులు హాజరు కాగా, వారిలో 29,750 మంది అర్హత సాధించారు. ఈసెట్‌లో అర్హత సాధించిన విద్యార్థులందరికీ మంత్రి లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. పాలిటెక్నిక్, డిప్లొమా కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు నేరుగా బీటెక్, బీఈ కోర్సుల ద్వితీయ సంవత్సరంలో చేరేందుకు (లేటరల్ ఎంట్రీ) ఈసెట్ ప్రవేశ పరీక్షను నిర్వహిస్తారు. దీని ద్వారా విద్యార్థులు ఒక విద్యా సంవత్సరాన్ని ఆదా చేసుకునే అవకాశం కలుగుతుంది.

2 పేజీలో..





## లోయలో భారీ కెంపు...!

మయన్మార్ : మయన్మార్ లో భారీ కెంపు లభ్యమైంది. మాండలే నగరంలోని మొగాక్ ప్రాంతంలో 11 వేల క్యారెట్ల (2.2 కేజీలు) బరువున్న కెంపును గుర్తించినట్లు ఆ దేశ అధికారులు వెల్లడించారు. ఇలా లభ్యమవడం అరుదైన విషయమని చెప్పారు. కాగా మయన్మార్‌లోని మొగాక్ ప్రాంతానికి కెంపుల లోయ అనే పేరు కూడా ఉన్నది. ఆ లోయలో గతంలో కూడా రూబీలు లభ్యమయ్యాయి. 1990లో 496 క్యారెట్లు, 1996లో 21,450 క్యారెట్లు, 2022లో 2,789 క్యారెట్ల బరువున్న రూబీలు ఆ లోయలో లభించాయి. 1996లో దొరికిన రూబీ కంటే ప్రస్తుతం లభ్యమైన రూబీ విలువ ఎక్కువగా ఉండొచ్చని తెలుస్తోంది. అయితే ఆ విలువ ఎంత ఉండొచ్చనేది మాత్రం అధికారులు వెల్లడించలేదు. 2015లో జరిగిన ఒక వేలంలో 25.59 క్యారెట్ల మయన్మార్ రూబీ 30.33 మిలియన్ల డాలర్లు (రూ.286 కోట్లు) పలికింది.

## ప్రజల సమయాన్ని వృధా చేయొద్దు

- అర్జీల పరిష్కారంలో బ్రాండ్ తెచ్చుకోవాలి
- ఇకపై ప్రజా ప్రతినిధులు... అధికారులు ఉమ్మడిగా పీజీఆర్ఎస్
- ప్రతీ శుక్రవారం ఫీల్డ్ గ్రీవెన్స్ డే
- సత్వర ఫైళ్ల క్లియరెన్సుతో సత్వర సేవలు
- టెక్నాలజీని వినియోగించండి... మానవీయ కోణంతో వ్యవహరించండి
- 7వ రోజు జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు




2 పేజీలో..

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: అర్జీలు, ఫిర్యాదులు పరిష్కారంలో ఎలాంటి అలక్ష్యం చూపొద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. కొందరు కలెక్టర్లు అర్జీలు తీసుకుని కారులోనే పడేస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయని.. అలా జరగ్గకూడదని సీఎం స్పష్టం చేశారు.



## రాష్ట్రంలో కొత్తగా 12 డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు

### ప్రైవేట్ ఏజెన్సీకి టెండర్ ద్వారా నిర్వహణ భాధ్యతలు

- ఇప్పటికే కూటమి పాలనలో 12 కేంద్రాలు ఏర్పాటు
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

రాష్ట్రంలో కొత్తగా 12 డయాలసిస్ కేంద్రాలు (రక్త శుద్ధి) ఏర్పాటు కాబోతున్నాయి. టెండర్ ద్వారా ఎంపికచేసిన సంస్థ 3 నెలల్లోగా ఈ కేంద్రాల నిర్వహణ బాధ్యతల్ని చేపట్టనుంది. ప్రైమ్ మినిస్టర్ నేషనల్ డయాలసిస్ ప్రోగ్రాం' (పీవీచీణ్రా) కింద రాష్ట్రంలోని సెకండరీ ఆసుపత్రుల్లో (జిల్లా, ప్రాంతీయ, సామాజిక) 61 కేంద్రాలు నడుస్తున్నాయి. వీటికి అదనంగా ఈ 12 కేంద్రాలు వస్తున్నాయి. అదనపు కేంద్రాలతో కలిపి మొత్తం 73 అందుబాటులో ఉంటాయి.

2 పేజీలో..

కొత్త కేంద్రాల రాకతో దూర ప్రాంతాలకు వెళ్లి రక్త శుద్ధి చేయించుకునే రోగులకు అవస్థలు తగ్గుతాయి. ఈ సేవలు పూర్తిగా ఉచితం. ఈ కేంద్రాల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వశీఐదేళ్లకు కలిపి సుమారు రూ. 30 కోట్ల వరకు ఖర్చు పెడుతుంది.ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల్లో డయాలసిస్ చేయించుకోవాలంటే ఒక్కొక్క సెషన్ కు కనీసం రూ.3,000 నుంచి రూ.4,000 వరకు వ్యయమవుతుంది. ఒక్కొక్కరికి నెలకు నాలుగైదుసార్లు రక్త శుద్ధి చేయాల్సి ఉంటుంది.

**కిడ్నీ రోగులకు సాంత్వన చేకూర్చేలా**

గత వైకాపా (2019-2024) పాలనలో 19 కేంద్రాలు ఏర్పాటయ్యాయి.

## 12 నుండి ఏపీ ఈఏపీ సెట్ 2026 పరీక్షలు

- నిమిషం ఆలస్యమైన పరీక్షకు గైర్హాజరే
- జూన్ 1న ఫలితాలు
- ఏపిఈఏపీ సెట్ చైర్మన్ ప్రసాద్ వెల్లడి




ప్రజాభూమి ప్రతినిధి, కాకినాడ : ఏపీ ఈ ఏపీ సెట్ 2026 పరీక్షలు ఈనెల 12, 13, 14, 15, 18 తేదీలలో ఇంజనీరింగ్ పరీక్షలు, 19, 20 తేదీలలో అగ్రికల్చర్ ఫార్మసీ స్ట్రీమ్ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు ఏపీ ఈ ఏపీ 2026 చైర్మన్, జేఎన్టీయూకే విసి ప్రొఫెసర్ సిఎస్ఆర్ కె ప్రసాద్ తెలిపారు. ఈ పరీక్షలకు ఇంజనీరింగ్ విభాగానికి రెండు లక్షల 75 వేల 784, అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షకు 78,435 మందితో పాటు మొత్తం మూడు లక్షల 55 వేల 11మంది పైగా నమోదైనట్లు ప్రసాద్ తెలిపారు.శుక్రవారం జేఎన్టీయూలోని విసి చాంబర్లో విలేకరులతో సమావేశం నిర్వహించి ఏపీఈ ఏపీ సెట్ 2026 విషయాలను వెల్లడించారు.

2 పేజీలో..

ప్రజాభూమి

శనివారం, మే 9, 2026 2

## సంపాదకీయం

### మ్యాజిక్ ఫిగర్ లేకపోవడం

# గవర్నర్ తప్పా ?

రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, చట్టాలు, శాసనసభ, లోక్‌సభ అంటే తెలియని వారంతా..ఇప్పుడు చట్టసభలకు ఎన్నికవుతున్నారు. భారత ప్రజాస్వామ్యంలో ఉన్న వెసలుబాటు కారణంగా ఎవ్వరైనా చట్టసభలకు ఎన్నిక కావచ్చు. ఎన్నికయ్యాక అయినా చట్టాలు, రాజ్యాంగ గురించి తెలుసుకుంటే బాగుండేది. కానీ అలా జరగడం లేదు. డబ్బులు, పలుకుబడి, మందబలం ఉంటే ప్రజాప్రతినిధులు అవుతున్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే ఏమీ తెలియకుండా బయట ఉండేవారు చట్టాల గురించి, రాజ్యాంగం గురించి మాట్లాడేస్తున్నారు. తమిళనాడు విషయంలో ఇదే జరుగుతోంది. టివికె పార్టీ పార్టీ పెట్టి,108 సీట్లు నెగ్గి, అత్యధిక మెజార్టీ సీట్లతో విజయ్ ముందున్నారు. ఆయన ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే 118 సీట్లు ఉండాలి. కేవలం అందరికన్నా మెజార్టీ సాధిస్తే లేదా అతిపెద్ద పార్టీగా అవతరిస్తే ప్రభుత్వం ఏర్పాటు చేయాలని రూల్ ఏమీ లేదు. 118 సీట్లకు సంబంధించి మద్దతు పత్రాలను సమర్పించాలని గవర్నర్ విశ్వనాథ్ కర్లేకర్ కోరడంలో కూడా వింతేమీ లేదు. మద్దతు ఉందని తెలిస్తే తప్పకుండా ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానించాల్సిందే. అలా కాకుండా అతిపెద్ద పార్టీగా గెలిచాం కనుక ప్రభుత్వ ఏర్పాటుకు పిలవాలని గవర్నర్‌ను డిమాండ్ చేయడం సరికాదు. అలాగే గవర్నర్‌ను నిందించడం అంతకన్నా సరికాదు. అందుకే చట్టం, రాజ్యాగం తెలియని నటులు ప్రకాశ్ రాజ్, విశాల్, కాంగ్రెస్ నేతలు గవర్నర్ తీరును తప్ప పడుతున్నారు. వీరంతా బిజెపి వ్యతిరేకులు కనుక గవర్నర్‌ను తప్ప పడుతున్నారు. గతంలో అనేక రాష్ట్రాల్లో ఇలా మద్దతు ఉన్నా లేకున్నా ప్రభుత్వాల ఏర్పాటుకు పిలిచి, బొక్కబోర్లా పడ్డ సంఘటనలు ఉన్నాయి. అలాగే హార్స్ ట్రేడింగ్ జరగడం చూశాం. కాబట్టి గవర్నర్ అనుసరించిన విధానమే రాజ్యాంగబద్ధం. అందుకే ఎన్నికల ఫలితాలు వచ్చి ఐదు రోజులు కావస్తున్నా.. వ్యవహారం ముందుకు కదలడం లేదు. టివికె అధినేత విజయ్‌కు మద్దతు ఇచ్చే వారు లేఖలు సమర్పించి ఉంటే ఈ పంచాయితీ రాదు. తమిళనాడు రాజకీయం రసకందాయంలో పడడానికి హంగ్ ఏర్పడడమే ప్రధాన కారణం. అలాగే గట్టిగా ఏ ఒక్క పార్టీ కూడా మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించలేదు. ఐదు సీట్లు కాంగ్రెస్ మాత్రమే ప్రకటించింది. అదికూడా మద్దతు లేఖ సమర్పించలేదు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఏ ఒక్క పార్టీ, కూటమికి మెజారిటీ రాకపోవడంతో ప్రభుత్వ ఏర్పాటులో ప్రతిష్టంభన ఏర్పడింది. దీనికి గవర్నర్ తప్ప కాదు.ఆయన బిజెపి మనిషి కనుక ఇలా చేశారని అనేవాళ్లు మూర్ఖులు తప్ప మరొకరు కాదు. 234 సీట్లున్న తమిళనాడు అసెంబ్లీలో సినీ హీరో విజయ్ నేతృత్వంలోని టీవీకే 108 స్థానాల్లో గెలిచి మెజారిటీకి కాస్తా దూరంలో నిలిచి పోయారు. స్టాలిన్ నాయకత్వం లోని డీఎంకే కూటమి 73 స్థానాలకు పరిమితం కాగా, పళనిస్వామి నేతృత్వంలోని అన్నా డీఎంకే కూటమి 53 స్థానాలు గెలుచుకున్నది. ఈ మూడింటిలో ఏవో రెండు పార్టీలు కలిస్తే తప్ప ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం లేదు. ఎవరికి వారే భీష్మించుకొని కూర్చోవడంతో కొత్త ప్రభుత్వం ఏర్పాటు ఆగిపోయింది. గవర్నర్‌ను విజయ్ సంప్రదించినా ఫలితం దక్కలేదు. ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించా లంటే మ్యాజిక్ ఫిగర్ సభ్యుల మద్దతు తప్పనిసరి అని గవర్నర్ స్పష్టంచేశారు. దీంతో తమిళనాడులో సీఎం పీఠం ఎవరిది అనే తీవ్ర ఉత్కంఠ దేశవ్యాప్తంగా నెలకొన్నది. బీహార్‌లో 2005 ఎన్నికల్లో జేడీయూ, ఆర్జేడీ, ఎల్‌జేపీలో ఏ పార్టీ కూడా మ్యాజిక్ ఫిగర్ దాటలేదు. దీంతో అక్కడ ప్రభుత్వ ఏర్పాటులో ప్రతిష్టంభన నెలకొన్నది. తాము ఎవరికీ మద్దతిచ్చేది లేదని మూడు పార్టీల నేతలు భీష్మించుకున్నారు. విధి లేని పరిస్థితుల్లో గవర్నర్ బూటాసింగ్ రాష్ట్రపతి పాలనకు సిఫారసు చేశారు. అసెంబ్లీ రద్దు చేశారు. వ్యవహారం కోర్టు దాకా వెళ్లింది. ప్రతిష్టంభన పేరుతో అసెంబ్లీని రద్దు చేయడం అప్రజాస్వామికమని సుప్రీంకోర్టు తప్పపట్టింది కానీ అప్పటికే రద్దయిన అసెంబ్లీ పునరుద్ధరించలేదు. ఆరునెలలకే అసెంబ్లీ ఎన్నికలు జరిగి జేడీయూ అధికారంలోకి వచ్చింది. సర్కారియా కమిషన్ సిఫారసుల ప్రకారం గవర్నర్ తొలుత మెజారిటీ సాధించిన పార్టీకి లేదా ప్రీపోల్ సంకీర్ణానికి అవకాశం ఇవ్వాలి. లేదా ఎన్నికల తర్వాత ఏర్పడ్డ సంకీర్ణానికి అవకాశం ఇచ్చి బలపరీక్షకు పురమాయిం చాలి. సర్వసాధారణంగా జరుగుతున్న తంతు ఇదే. ఎన్నికల్లో ఎవరికీ మెజారిటీ రాని సందర్భంలో అత్యధిక స్థానాలు గెలిచిన పార్టీని ప్రభుత్వం ఏర్పాటు కోసం ఆహ్వానించ వచ్చునా లేదా అన్న విషయంలో మాత్రం గవర్నర్లు ఒక్కొక్క సందర్భంలో ఒక్కొక్క విధంగా నిర్ణయాలు తీసుకున్నారు. అలా తీసుకున్న సందర్భం లో విమర్శలు కూడా ఎదుర్కొన్నారు. ఇలా గోవా, కర్నాటక, మహారాష్ట్రల్లో తలబొప్పి కట్టిన సంఘటనలు ఉన్నాయి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 164 నిబంధన ప్రకారం ముఖ్యమంత్రిని గవర్నర్ నియమిస్తారు. ముఖ్యమంత్రి సలహాపై ఇతర మంత్రులను నియమిస్తారు. గవర్నర్ అభీష్టం ఉన్నంతకాలం వారు పదవిలో ఉంటారు. ఈ మేరకు గవర్నర్‌లు అంతా ఒకే రీతిన వ్యవహరించారు. కానీ ఎన్నికల్లో హంగ్ ఏర్పడితే ముందుగా ఎవరిని ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలన్న విషయంలో ఒక విధానం అంటూ లేకుండా పోయింది. అక్కడే గవర్నర్ల విచక్షణాధికారం చట్టాన్ని అపహాస్యం చేసిన సందర్భాలు చూశాం. రాజకీయ నేతలను గవర్నర్లుగా నియమించడం మొదలయ్యాక విచక్షణాధికారం ఆయా పార్టీల విధానాలకు అనుగుణంగా మారింది. ఇలాంటి దుష్ట సంప్రదాయాలను కాంగ్రెస్ పార్టీ మొదలు పెట్టింది. బిజెపి కొనసాగిస్తోంది. అత్యధిక స్థానాలు గెలుచుకున్న పార్టీని ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించాలా వద్దా అనే విషయంలో ఒక స్పష్టత ఇస్తే తమిళనాడు వంటి వివాదాలు భవిష్యత్తులో తలెత్తవు. ఆ దిశగా కేంద్రం రాజ్యాంగ సవరణ చేస్తే మరీ మంచిది. డీఎంకే, అన్నాడీఎంకే కూటములు ప్రభుత్వ ఏర్పాటుకు ముందుకు రాని నేపథ్యంలో విజయ్‌కి గవర్నర్ అవకాశం ఇస్తే పెద్దగా అభ్యంతరాలు ఎందుకని చాలామంది ప్రశ్నిస్తున్నారు. కానీ ఇక్కడా గవర్నర్ తన పరిధి మేరకు, రాజ్యాంగ బద్ధంగానే మద్దతు లేఖలు కోరారు. అందులో తప్పకూడా లేదు. తన బలాన్ని నిరూపించుకోవడానికి రెండు వారాల సమయం కావాలని అడగడంతోనే అక్కడ మెలిక ఉంది. అధికారంలోకి వచ్చిన తరవాత ఓ పదిమంది ఎమ్మెల్యేలను కొనడం సులువు. అలాంటి ఉదాహరణలు కోకొల్లలు. కాబట్టి హార్స్ ట్రేడింగ్‌కు అవకాశం లేకుండా, నడుచుకోవాలన్న గవర్నర్ నిర్ణయం సమర్థనీయం. అన్నా డీఎంకే, డీఎంకేల్లో ఒకరు మద్దతిస్తే విజయ్ ముఖ్యమంత్రి కావచ్చు. లేదా డీఎంకే, అన్నా డీఎంకే కూటములు కలిస్తే కాంగ్రెస్, బీజేపీ సహకారం లేకపోయినా ప్రభుత్వం ఏర్పాటు చేయగలిగే 121 సీట్ల బలం వారికి ఉన్నది. ఈ క్రమంలో గవర్నర్‌ను విమర్శించే వారు చట్టాలను, రాజ్యాంగాన్ని తెలుసుకుంటే మంచిది. మరీ ముఖ్యంగా సినిమా నటులకు ఇది వర్తిస్తుంది.

# పేదల సంక్షేమం కోసమే సమీక్షలు..సమావేశాలు

. ఇబ్బందులు లేని చోట భూసేకరణ, సమీకరణతో ఇళ్ల స్థలాలు ఇవ్వండి.

ప్రభుత్వ భూములు, కొండ ప్రాంతాల్లో నిర్మించుకున్న ఇళ్లను క్రమబద్ధీకరించాలి. ఇళ్ల క్రమబద్ధీకరణలో ఏమైనా ఇబ్బందులు వస్తే కెబినెట్ కు పంపాలి... మేం ఆమోదిస్తాం. ఇళ్ల క్రమబద్ధీకరణ పూర్తి చేయగలిగితే... విజయవాడలో 60 వేల మందికి, విశాఖలో 30 వేల మందికి లబ్ది చేకూరుతుంది. గుంటూరులో 22ఏ భూముల సమస్యలను పరిష్కరించాలి. వచ్చే కలెక్టర్ల సమావేశంలోగా 22ఏ పెండింగ్ ఉండకూడదు. భూవివాదాల్లో అతిపెద్ద లిటిగెంట్ రెవెన్యూ విభాగమే. 4 లక్షలకు పైగా భూవివాదాల కేసులు పెండింగులో ఉన్నాయి. ఖాళీగా ఉన్న డీఆర్వోలు, ఆర్డీవోల స్థానాలకు త్వరలో పోస్టింగ్స్ ఇస్తాం. జిల్లా కార్యాలయాల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు చేపడదాం. రీసర్వే ప్రక్రియను 2027 మార్చిలోగా పూర్తి చేయాలి... పట్టాదారు పాస్ పుస్తకాలు కూడా జారీ కావాలి.“అని సీఎం ఆదేశించారు.

**కమిషన్ నివేదిక ఆధారంగా స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు**

“బుడగ జంగాలను ఎస్సీల్లో చేర్చాలనే డిమాండ్ ఉంది... దీనిపై కేంద్రంతో మాట్లాడతాం. కేంద్రం నుంచి అనుమతులు వచ్చేలోపు ఉద్యోగాలు మినహా ఎస్సీలకు వర్తింప చేసే ప్రతి ప్రయోజనాన్ని బుడగజంగాలకు వర్తింప చేయాలి. రాష్ట్రంలో బీసీ కులాల వెనుకబాటుతనంపై అధ్యయనం చేయడానికి ఓ ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేశాం. కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా స్థానిక సంస్థల్లో తగిన రిజర్వేషన్లు కల్పించేందుకు చర్యలు చేపడతాం. బీసీ హాస్టళ్లల్లో ఆర్వో యూనిట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం... హాస్టళ్లకు మరమ్మత్తులు చేపట్టాం. ముస్లిం జనాభా ఉన్న చోట 175 నియోజకవర్గాల్లోనూ రూరల్ ఆటోనగర్ లు ఏర్పాటు చేస్తే ఓ పారిశ్రామిక వాడ సిద్ధం అవుతుంది. వక్ఫ్ బోర్డు స్థలాల్లో ఈ పారిశ్రామికవాడలను మైనారిటీల కోసమే ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలి... జీవనోపాధి హబ్‌లుగా వీటిని అభివృద్ధి చేయాలి. జలధార, పశుగ్రాసం సహా వివిధ కార్యక్రమాలను కేంద్ర పథకాలతో ఇంటిగ్రేట్ చేసి అమలు చేయాలి. ప్రజలపై ఆర్థిక భారం తగ్గించేలా అధికారులు కృషి చేయాలి. విద్య, వైద్యం, విద్యుత్ ఖర్చుల నుంచి ప్రజలకు ఊరట కలిగించేలా అధికారులు చొరవ చూపాలి. ప్రభుత్వ పథకాలు.. ప్రభుత్వ చేపట్టే కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా ప్రజలకు లబ్ది కలుగుతుందనే అవగాహన పెంచాలి. కలెక్టర్ల సమావేశాలు... సమీక్షలు... గంటల తరబడి మీటింగులు అన్నీ ప్రజల కోసమేననే అంశాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. పేద, మధ్య తరగతి, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుంది. విద్య, వైద్యం, సామాజిక అభివృద్ధి విషయాల్లో ప్రత్యేక దృష్టి పెట్టాం. ఎన్ఐటీ, ఐఐఎం, ఐఐటీ లాంటి ప్రఖ్యాత సంస్థల్లో బడుగులకు, పేదలకు సీట్లు దక్కించుకునేలా పని చేయాలి. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ వర్గాలకు అందరికీ సమన్యాయం జరగాలి. అన్ని వర్గాల యువతకూ నైపుణ్యాభివృద్ధి జరగాలి. 11 లక్షల మందికి పైగా కుటుంబాలను పీ4 కింద అడాప్ట్ చేసుకున్నాం. విద్యతో పాటు ఆర్థిక చేయూత, ఉపాధి ఉద్యోగం లాంటి అంశాలతో పాటు జీవన ప్రమాణాలు మెరుగుపడాలి. 10-20 ఫార్ములాతో పీ4 కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నాం. మన రాష్ట్రానికి సౌర విద్యుత్ ఓ గేమ్ చేంజర్, ఎస్సీ,ఎస్టీలు, బీసీలకు రాయితీపై సోలార్ రూఫ్ టాప్ ఇస్తున్నాం. ప్రజలకు విద్య కోసం పెడుతున్న ఖర్చు తగ్గించాలి. విద్యా శాఖ ఇటీవల కాలంలో చక్కగా పని చేస్తోంది... ప్రభుత్వ స్కూళ్లల్లో అడ్మిషన్లు పెరిగాయి. ప్రజలు వైద్యంపై పెట్టే ఖర్చును కూడా గణనీయంగా తగ్గించాలి. మెరుగైన వైద్యం అందించాలి. విద్యుత్ ఛార్జీలు తగ్గేలా చేస్తే పేదవారికి మెరుగ్గా ప్రయోజనాలు అందుతాయి. సంక్షేమం, సాధికారిత అనేది నిరంతర కార్యక్రమంగా కొనసాగాలి. జల్ జీవన్ మిషన్ ద్వారా సురక్షితమైన తాగునీరు, వ్యర్థాల నిర్వహణ, గ్యాస్, వీధి దీపాలు, సిమెంట్ రోడ్లుతో క్లీన్ విలేజ్ గా తీర్చిదిద్దాలి. ప్రజల జీవనప్రమాణాలు పెంచేలా చర్యలు చేపడుతున్నాం. కుటుంబ అవసరాలు, సామాజిక అవసరాలు తీరితే సుస్థిరాభివృద్ధి దిశగా ముందుకు వెళ్లాం.”అని సీఎం వివరించారు.

**ప్రభుత్వ లక్ష్యం... ప్రజల సంక్షేమం**

“నిర్దుష్టమైన తేదీల్లో దీపం-2.0 కింద ఇచ్చే సబ్సిడీ డబ్బులు లబ్దిదారులకు ఇచ్చేలా చూడాలి. దీపం-2.0 పథకానికి ఇప్పటి వరకు రూ.3,504 కోట్లు మేర ఖర్చు అయ్యింది. దీపం-2.0 పథకం కింద 1.08 కోట్ల మంది లబ్దిదారులు ఉన్నారు. స్త్రీశక్తి కింద ఇప్పటి వరకు 60.6 కోట్ల ప్రయాణాలు చేశారు. ఏడాదికి రూ. 1940 కోట్లను స్త్రీ శక్తికి ఖర్చు పెడుతున్నాం. తల్లికి వందనం ద్వారా 67 లక్షల మందికి రూ.10 వేల కోట్ల ఇస్తున్నాం. మే 19వ తేదీన మత్స్యకారుల సేవలో కార్యక్రమం రూ.286 కోట్ల మేర లబ్దిదారులకు పంపిణీ చేస్తున్నాం. హాస్టళ్లల్లో ఏదీ వృధా కాకుండా చూడాలి. నెట్ జీరో విధానాన్ని హాస్టళ్లకు వర్తింప చేయాలి. హాస్టళ్ల కిచెన్ల నుంచి వ్యర్థాలను సర్క్యులర్ ఎకానమీకి అనుసంధానం చేయాలి.. నెట్ జీరో హెల్తీ క్యాంపస్ లు ఏర్పాటు చేయాలి. కిచెన్, ఫ్రూట్ గార్డెన్లు వచ్చేలా చూడాలి. గిరిజన, ఎస్సీ సంక్షేమ శాఖలో చదువుతున్న విద్యార్థులు ఐఐటీ ర్యాంకులు సాధించేలా శిక్షణ ఇవ్వాలి. పావలా వడ్డీకే జాతీయ, అంతర్జాతీయ సంస్థల్లో చదువుకునేలా విద్యారుణం ఇప్పించేలా కార్యాచరణ చేపట్టాలి. విదేశాల్లో ఉద్యోగాలు దక్కించుకునేలా ఎస్సీ,ఎస్టీ యువతకు జర్మన్ భాష నేర్పిస్తున్నాం. గిరిజన ప్రాంతాల్లో కాఫీ, పసుపు, కుంకుమపువ్వు సాగును చేపడుతున్నాం... వ్యాల్యూ అడిషన్ వచ్చేలా ప్రాసెసింగ్ ప్రక్రియ చేపట్టాలి. నేచురల్ ఫార్మింగ్, ట్రేసబిలిటీ, సర్టిఫికేషన్ లాంటి ప్రక్రియలు కూడా చేపట్టాలి. అరకు కాఫీ గ్లోబల్ బ్రాండ్ గా మారేందుకు ఉన్న అవకాశాలను వినియోగించుకోవాలి... వీటికి పర్యాటక ప్రాజెక్టులను లింక్ చేయాలి.”అని ముఖ్యమంత్రి చెప్పారు.

# ప్రజల సమయాన్ని వృథా చేయొద్దు

శుక్రవారం 7వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ రెండో రోజున వివిధ అంశాలపై సమీక్షించారు. ఫైళ్ల క్లియరెన్స్.. ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, డేటా లేక్, అవేర్, వాట్సాప్ గవర్నెన్స్ వంటి అంశాలపై చర్చించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...”ఇ-ఫైళ్ల క్లియరెన్స్ రోజుల వ్యవధి నుంచి గంటల వ్యవధిలోకి రావడం మంచి పరిణామం. ఇ-ఫైళ్ల క్లియరెన్స్‌లో వేగంగా ఉన్న మంత్రులు, కలెక్టర్లు, ఎస్పీలు, సెక్రటరీలకు సీఎం అభినందనలు. పెద్దమొత్తంలో ఫైళ్లు వచ్చినా సరాసరి 10 గంటల వ్యవధిలో ఫైళ్లను డిస్పోజ్ చేసిన సీఎస్ సాయి ప్రసాద్‌ను అభినందిస్తున్నా. ఫైళ్ల క్లియరెన్స్‌లో వెనుకబడిన పలువురు కలెక్టర్లు, ఎస్పీలు, జాయింట్ కలెక్టర్లు వేగం పెంచాలి. గత మూడు నెలలతో పోల్చుకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఫైళ్ల క్లియరెన్స్ సమయం 10 రోజుల నుంచి రెండు రోజులకు తగ్గింది. ఫైళ్లను త్వరగా క్లియర్ చేస్తే ప్రభుత్వ సేవలు మరింత త్వరగా అందుతాయి. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సులో ఫైళ్ల క్లియరెన్స్ అతి ముఖ్యమైన అంశం. సీఎస్, సెక్రటరీలు, హెచ్వోడీలు మొదలుకుని.. మండల స్థాయి వరకు ఫైళ్ల క్లియరెన్సులో వేగం పెరగాలి. మ్యానువల్ ఫైళ్లనేవి దాదాపు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పాలనకు టెక్నాలజీ అనుసంధానించడంతోపాటు... హ్యూమన్ టచ్ కూడా ముఖ్యం. మానవీయ కోణంలో ఆలోచించి పరిపాలన చేపట్టాల్సిన అవసరం ఉంది. 24 గంటల్లోపు ఇ-ఫైల్స్ డిస్పోజ్ చేసేలా మంత్రులు, అధికారులు శ్రద్ధ పెట్టాలి. ఫైళ్ల క్లియరెన్స్ విషయంలో అందరి పని తీరును ఎప్పటికప్పుడు నమోదు చేస్తూనే ఉన్నాం. జిల్లాల్లో ఇ-ఆఫీస్ ద్వారా లేని ఫైల్స్ ఎన్ని ఉన్నాయో గుర్తించండి. జిల్లా స్థాయిలో, హెచ్‌ఓడీలు తప్పనిసరిగా ఇ-ఫైల్స్ మాత్రమే జనరేట్ చేయాలి. ప్రజలకు సేవలందించే విషయంలో వినూత్న ఆలోచనలతో పాటు... మరింత మెరుగైన పాలనకూ కలెక్టర్లు వినూత్నంగా ఆలోచించాలి.”అని సూచించిన సీఎం చంద్రబాబు.

**పీజీఆర్ఎస్ కోసం ప్రజా దర్బార్లు**

“పీజీఆర్ఎస్ కోసం ప్రజాదర్బార్ లాంటి ఓ వేదికను ఏర్పాటు చేయబోతున్నాం. ఫిర్యాదులు స్వీకరించే సమయంలోనే ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పరిష్కరించే ప్రయత్నం చేద్దాం. సింగపూర్ లో ఇదే రకంగా ఫిర్యాదుల పరిష్కారం జరుగుతోంది. మండల స్థాయిలోనూ పీజీఆర్ఎస్ విధానంలో వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించటం ద్వారా ప్రజలకు ఉపయోగపడుతుంది. ప్రతి సోమవారం కలెక్టరేట్లో గ్రీవియన్స్ స్వీకరిస్తున్నట్టే... ఇకపై ప్రతి శుక్రవారం నియోజకవర్గాల్లో గ్రీవియన్స్ స్వీకరించాలి. ప్రతీ శుక్రవారం ఫీల్డ్ గ్రీవెన్స్ డేగా నిర్ణయిచాం. సమస్యలు పరిష్కారమైతే బ్రాండ్ రావటంతో పాటు ప్రజల్లో విశ్వాసం పెరగటం ముఖ్యం. కాగితాలు తీసుకుని కార్లో వదిలిపెట్టొద్దు... పిటిషన్లకు పరిష్కారం చూపాలి. ప్రతీ నెలా ఒక నియోజకవర్గాన్ని నాలుగు సార్లు సందర్శించాలి. సమస్యల పరిష్కారానికి గుడ్ విల్ మిషన్ గా కలెక్టర్లు క్షేత్రస్థాయికి వెళ్లాలి. అన్ని వీడియో కాన్ఫరెన్సులను కూడా ఒకరోజుకు పరిమితం చేద్దాం.”అని ముఖ్యమంత్రి అన్నారు.

**ఆన్ లైన్ సేవలతో అవినీతికి చెక్**

“ప్రభుత్వ నిబంధనలు, ప్రొసీజర్స్ సులభతరం కావాలి. కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఉంటే ఎంత టైమ్ వృధా అవుతుందో ఆలోచించండి. ప్రజలకు త్వరితగతిన సేవలు అందిస్తూ.. ఆన్ లైన్ సేవలను పూర్తిగా అందుబాటులోకి తెస్తే ప్రజల సమయం వృధా కాదు. టెక్నాలజీ ఇంటిగ్రేషన్ జరిగితే... పాలన సులభతరం అవుతుంది. వాట్సప్ గవర్నెన్సు మనమిత్ర ద్వారా పౌరసేవలపై ప్రజలకు శిక్షణ ఇస్తున్నాం. ఇప్పటికే 29 లక్షల మందికి ట్రైనింగ్ ఇచ్చాం... 90 శాతం ప్రభుత్వ సేవలు వాట్సప్ లో అందుబాటులో ఉన్నాయి. డిసెంబరు నాటికి అన్ని సేవల్ని వాట్సప్ లో అందించేలా చూడాలి. మాన్యువల్ టచ్ పాయింట్ల వద్దకు వచ్చే ప్రజలకు వాట్సప్ వినియోగాన్ని వివరించాలి. స్మార్ట్ ఫోన్లు లేని కుటుంబాలు 34 శాతంగా ఉన్నాయి. ఆన్ లైన్ సేవల ద్వారా అవినీతితో పాటు దుర్వినియోగం కూడా తగ్గుతుంది. అవేర్ 2.0 నుంచి వచ్చే సమాచారాన్ని ఇంటిగ్రేట్ చేసుకుంటూ నిర్ణయాలు తీసుకోవాలి. పిడుగుల హెచ్చరికలను జారీ చేయటంలో ఇంకా పర్ఫెక్షన్ రావాలి. తుపాన్ల హెచ్చరికల సమయంలో నేరుగా మొబైళ్లకే మెసేజీలు పంపించాలి. తుపాన్ల హెచ్చరికలను స్వర్ణ గ్రామ,వార్డుల ద్వారా కూడా పంపించాలి. సీవీడ్ సాగుపై తీరప్రాంత జిల్లాల కలెక్టర్లు దృష్టి పెట్టాలి. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల్లో అక్రమ కట్టడాలపై దృష్టి పెట్టాలి. మున్సిపాలిటీలు, సెమీ అర్బన్ ప్రాంతాల్లో ఎలాంటి అక్రమ నిర్మ?ణాలూ లేకుండా చూడాలి.”అని సీఎం ఆదేశించారు. ఇక అవేర్, డేటా లేక్ అంశాలపై జరిగిన సమీక్షలో భాగంగా సీఎం కొన్ని కీలక సూచనలు చేశారు. పరిపాలనలో భాగంగా వేర్వేరు వెబ్ సైట్లు, డ్యాష్ బోర్డులు కాకుండా ఒకే ప్లాట్ ఫాంపై ఉండేలా చూడాలని ఐటీ శాఖకు సీఎం సూచించారు. అన్ని శాఖలకు సంబంధించిన కేపీఐలతో ఓ డ్యాష్ బోర్డు తయారు చేస్తామని ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ తెలిపారు. రోజువారీ లక్ష్యాలను ఈ డ్యాష్ బోర్డు నుంచి గుర్తించి దానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకునే వెసులుబాటు ఉంటుందని మంత్రి లోకేష్ చెప్పారు. 90 రోజుల్లో ఈ డ్యాష్ బోర్డును అందుబాటులోకి తెస్తామని ఐటీ మంత్రి వెల్లడించారు. ఈ సమావేశంలో మంత్రులు, సీఎస్ సాయి ప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కు డిఎంకె గుడ్ బై

కాంగ్రెస్‌తో పొత్తు ముగిసినట్లు డిఎంకె అధికారికంగా ప్రకటించింది. అంతేకాకుండా, ‘ఇండియా’ కూటమి నుంచి కూడా తాము వైదొలుగుతున్నట్లు స్పష్టం చేసింది. ఈ సందర్భంగా స్పీకర్ ఓం బిర్లాకు డిఎంకె ఎంపి కనిమొళి తాజాగా లేఖ రాశారు. పొత్తు ముగిసిందని అందువల్ల ఇప్పటి వరకు పార్లమెంటులో కాంగ్రెస్ ఎంపిలతో కలిసి కూర్చుంటున్న డిఎంకె సభ్యులు ఇకపై వారి పక్కన కూర్చోవడం సముచితం కాదని లేఖలో పేర్కొన్నారు. తమకు లోక్‌సభలో ప్రత్యేక సీట్లు కేటాయించాలని, తద్వారా సభలో తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలు కల్పించాలని కోరారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత టివికె కు కాంగ్రెస్ మద్దతు తెలపడంతో డిఎంకె ఈ నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్, డిఎంకె మధ్య బంధం ముగిసిపోవడంతో క్షేత్రస్థాయిలో పరిస్థితులు ఉద్రిక్తతకు దారి తీశాయి. మయిలడుతురై లో కాంగ్రెస్ మద్దతుదారులపై డిఎంకె మద్దతుదారులు భౌతిక దాడులకు పాల్పడ్డారు. ఇటీవల జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో సినీనటుడు విజయ్ నేతృత్వంలోని టివికె పార్టీ 108 స్థానాల్లో విజయం సాధించి అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ, ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 118 సీట్ల మ్యాజిక్ ఫిగర్‌ను అందుకోలేకపోయింది. డిఎంకె కూటమిలో ఉండి 5 స్థానాలను గెలుచుకున్న కాంగ్రెస్ పార్టీ, అనూహ్యంగా టివికె ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతు ప్రకటించింది. కాంగ్రెస్ తీసుకున్న ఈ నిర్ణయం డిఎంకె అధినాయకత్వానికి తీవ్ర ఆగ్రహం కలిగించింది. వెన్నుపోటు పొడిచారంటూ మండిపడింది. తమ కూటమి అండతో ఎన్నికల్లో గెలిచి, ఫలితాలు రాగానే టివికె కు మద్దతు ఇవ్వడంపై డిఎంకె నేతలు నిప్పులు చెరుగుతున్నారు. “మా అండతో గెలిచి, మాకే వెన్నుపోటు పొడిచారు” అంటూ కాంగ్రెస్‌పై తీవ్రస్థాయిలో ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ నమ్మకద్రోహం వల్లే పొత్తును రద్దు చేసుకుంటున్నామని, ఇకపై కాంగ్రెస్‌తో తమకు ఎలాంటి సంబంధం ఉండబోదని డిఎంకె స్పష్టం చేసింది.

## బెంగాల్ తొలి బీజేపీ సీఎంగా సువేందు అధికారి..

ఈ కార్యక్రమానికి కేంద్ర పరిశీలకుడిగా హాజరైన కేంద్ర హోంమంత్రి అమిత్ షా... బెంగాల్ బీజేపీ శాసనసభాపక్ష నేతగా సువేందు అధికారి పేరును అధికారికంగా ప్రకటించారు.

ఈ క్రమంలో బెంగాల్ తొలి బీజేపీ ముఖ్యమంత్రిగా సువేందు రేపు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ చారిత్రాత్మక విజయం సాధించి, 15 ఏళ్ల తృణమూల్ కాంగ్రెస్ పాలనకు తెరదించిన విషయం తెలిసిందే. మొత్తం 294 స్థానాలకు గాను 207 సీట్లు గెలుచుకొని బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోంది. ఈ నేపథ్యంలో శాసనసభాపక్ష నేత ఎన్నిక కోసం కోల్‌కతాలోని బిశ్వ బంగ్లా కన్వెన్షన్ సెంటర్‌లో ఎమ్మెల్యేలు సమావేశమయ్యారు. ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ సహ పరిశీలకునిగా వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో సువేందు అధికారి నందిగ్రామ్‌తో పాటు భవానీపూర్ స్థానం నుంచి కూడా గెలుపొందారు. ముఖ్యంగా భవానీపూర్‌లో తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీపై 15 వేలకు పైగా ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించడం ఆయనకు కలిసొచ్చింది. మే 9న కోల్‌కతాలోని ప్రసిద్ధ బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో సువేందు అధికారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యే అవకాశం ఉంది. సువేందు అధికారి ఎన్నికతో రాష్ట్రంలో బీజేపీ నేతలు, కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు.

## వామపక్షాల మద్దతు

దీంతో విజయ్ శుక్రవారం మరోసారి గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను కలిసేందుకు సిద్ధమయ్యారు. సాయంత్రం 4.30 గంటలకు లోక్‌భవన్‌కు వెళ్లి ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతివ్వాలని కోరనున్నట్లు సమాచారం. విజయ్ నేతృత్వంలో ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతివ్వాలని సిపిఐ, సిపిఎం, వీసీకే పార్టీలు నిర్ణయించుకున్నాయి. దీనిపై ఈ సాయంత్రం పార్టీలన్నీ కలిసి సంయుక్త ప్రకటన చేయనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే విజయ్‌కు కాంగ్రెస్ మద్దతు ప్రకటించిన సంగతి తెలిసిందే. లెఫ్ట్, కాంగ్రెస్, వీసీకే మద్దతుతో టివికె బలం 118కి చేరనుంది. ఈ ఎన్నికల్లో టివికె పార్టీ 108 సీట్లు సాధించింది. అయితే, అందులో విజయ్ రెండు చోట్లా గెలవడంతో సంఖ్యాబలం 107గా మారింది. పార్టీల వారీగా సంఖ్యాబలం ఇలా ఉంది.. టివికె : 107, కాంగ్రెస్ : 5, సిపిఐ : 2, సిపిఎం : 2, వీసీకే : 2

### పుదుచ్చేరిలో..ఐదోసారి

## సీఎంగా రంగస్వామి

రంగం సిద్ధమైంది. మొత్తం 30 స్థానాలున్న అసెంబ్లీలో ప్రభుత్వ ఏర్పాటుకు 16 స్థానాలు అవసరం కాగా, ఎన్డీయే కూటమి 18 స్థానాలను (ఏఐఎన్ఆర్సీ-12, బీజేపీ-4, స్వతంత్రులు-2) కైవసం చేసుకుని స్పష్టమైన మెజారిటీని దక్కించుకుంది. రంగస్వామి నేతృత్వంలోని ఏఐఎన్ఆర్సీ 16 స్థానాల్లో పోటీ చేసి 12 చోట్ల విజయం సాధించి అతిపెద్ద పార్టీగా అవతరించింది. డీఎంకే 5, కాంగ్రెస్ ఒక్క స్థానానికి పరిమితం అయ్యాయి. పుదుచ్చేరి రాజకీయాల్లో అత్యంత సామాన్యుడిగా, మృదుభాషిగా పేరున్న రంగస్వామిని ఎమ్మెల్యేలందరూ తమ శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో, త్వరలోనే ఆయన ఐదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ విజయం రంగస్వామి వ్యక్తిగత ఇమేజ్‌కు నిదర్శనం మాత్రమే కాకుండా, పుదుచ్చేరిలో ఎన్డీయే పట్టును మరింత బలోపేతం చేసింది.

### ఏపీ ఈసెట్ 2026

## ఫలితాలు విడుదల

ఈసెట్‌లో సాధించిన ర్యాంకు ఆధారంగా రాష్ట్రంలోని వివిధ ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రవేశాల ప్రక్రియ జరుగుతుంది. ఫలితాలు, ర్యాంకు కార్డులను విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ ఛెం.ఖజూంఛెష్ట్రవ.ఖజూ.స్త్రశీఙ.ఱఅ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దీంతో పాటు, విద్యార్థులకు మరింత సౌలభ్యంగా ఉండేందుకు ప్రభుత్వం ఈసారి వాట్సాప్ సేవలను కూడా అందుబాటులోకి తెచ్చింది. తమ ఫోన్‌లోని వాట్సాప్ నుంచి 9552300009 నంబర్‌కు సందేశం పంపి కూడా ర్యాంకు కార్డును సులభంగా పొందవచ్చు. ఫలితాల విడుదల ప్రక్రియ పూర్తవడంతో, త్వరలోనే అడ్మిషన్ల కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను ఉన్నత విద్యామండలి విడుదల చేయనుంది. విద్యార్థులు తదుపరి ప్రకటనల కోసం అధికారిక వెబ్‌సైట్‌ను గమనిస్తూ ఉండాలని అధికారులు సూచించారు.

## రాష్ట్రంలో కొత్తగా 12 డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు

కూటమి ప్రభుత్వంలో ఇప్పటివరకు 12 కేంద్రాలు కొత్తగా ఏర్పడ్డాయి.

వీటికి అదనంగా ఈ 12 కేంద్రాలు రాబోతున్నాయని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ నేడొక ప్రకటనలో వెల్లడించారు. 23 నెలల్లో 24 కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని, కూటమి ప్రభుత్వం రోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తోందని ఆయన తెలిపారు.

**12 కేంద్రాలు ఎక్కడెక్కడ**

పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం , చిత్తూరు జిల్లా పీలేరు, వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు ఏరియా ఆసుపత్రుల్లో ఈ కేంద్రాలు ఏర్పాటుకాబోతున్నాయి. అలాగే..నెల్లూరు జిల్లా వెంకటగిరి, ప్రకాశం జిల్లా అద్దంకి, నంద్యాల జిల్లా సున్నిపెంట, తిరుపతి జిల్లా రైల్వే కోడూరు, ప్రకాశం జిల్లా కొండేపి, తూర్పుగోదావరి జిల్లా కోవూరు, కడప జిల్లా మైదుకూరు, ఎన్టీఆర్ జిల్లా నందిగామ, పల్నాడు జిల్లా వినుకొండ సామాజిక ఆసుపత్రుల్లో ఈ కేంద్రాలు వస్తున్నాయి. ఒక్కో కేంద్రంలో రక్త శుద్ధి నిర్వహణ కోసం 5 చొప్పున మెషిన్లు సమకూరుస్తారు. ఒక్కొక్క కేంద్రంలో సుమారు రూ.85 లక్షలు విలువచేసే రక్త శుద్ధి యంత్రాలు/పరికరాలను సమకూరుస్తారు. వీటివల్ల 1,500 మంది రోగులకు ప్రయోజనం చేకూరుతుంది. ఇవికాకుండా.. ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ కింద 186 అనుబంధ ఆసుపత్రుల్లోని కేంద్రాల్లో కిడ్నీ బాధితులు ఉచితంగా డయాలసిస్ సేవలు పొందుతున్నారు. పీఎంఎన్డీపీ, ఎన్టీఆర్ వైద్యా సేవా ట్రస్ట్ కింద కలిపి కిడ్నీ రోగుల కోసం ప్రతి ఏటా సుమారు రూ.165 కోట్ల వరకు కూటమి ప్రభుత్వం ఖర్చుపెడుతోంది. దీర్ఘకాలంపాటు డయాలసిస్ అవసరమైన వారి ప్రాణాలు ఈ కేంద్రాల ద్వారా నిలబడుతున్నాయి.

### 12 నుండి ఏపీ ఈఏపీ సెట్

## 2026 పరీక్షలు

ఈ సందర్భంగా ప్రొఫెసర్ ప్రసాద్ మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నాం రెండు నుంచి ఐదు గంటల వరకు ఈ పరీక్షలను రాష్ట్రంలో 142 కేంద్రాల ద్వారా నిర్వహిస్తామని చెప్పారు. విద్యార్థులు పరీక్ష సమయానికి రెండు గంటల ముందే చేరుకోవాలని ఒక్క నిమిషం దాటిన లోనికి పరీక్ష రాసేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. 23వ తేదీన కీ విడుదల చేస్తామని అందులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే వాటిని స్వీకరించి నిపుణులతో చర్చించి దానికి సమాధానం అందిస్తామని చెప్పారు. వీలైనంతవరకు జూన్ ఒకటవ తేదీన పరీక్షా ఫలితాలను వెల్లడించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు విసి ప్రసాద్ చెప్పారు. ఎంసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ ఎన్ మోహన్ రావు మాట్లాడుతూ ఏప్రిల్ 28వ తేదీ నుంచి విద్యార్థులకు అవసరమైన హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకునే అవకాశం ప్రభుత్వం వెబ్సైట్ల ద్వారా కలిపించిందన్నారు. పరీక్ష రాసే సెంటర్లో సీసీటీవీలు ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ సమావేశంలో ఓఎస్డి డి కోటేశ్వరరావు మాట్లాడుతూ ఈ పరీక్ష పూర్తి ఆన్లైన్లోనే నిర్వహిస్తున్నామని అందుకు విద్యార్థులు సిద్ధంగా ఉండాలని సూచించారు.

ప్రజాభూమి



# ఆపదలో అండగా... సేవల్లో మిన్నగా రెడ్ క్రాస్

**- అవసరంలో ఆదుకునే చేయి... రెడ్‌క్రాస్ సేవా స్ఫూర్తి**
**- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**




ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ: సమాజంలో ఆపద సమయంలో ముందుండి సేవలు అందిస్తూ మానవత్వానికి ప్రతీకగా నిలు స్తున్న సంస్థ రెడ్‌క్రాస్ అని, అవసరంలో ఉన్న వారికి అండగా నిలబడటం, విపత్తుల సమ యంలో సాయం అందించడం, రక్త దానం వంటి కార్యక్రమాల ద్వారా రెడ్‌క్రాస్ విశిష్ట సేవలు అందిస్తోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కొని యాడారు. ప్రపంచవ్యాప్తంగా మానవతా సేవల కు ప్రతీకగా నిలిచిన రెడ్‌క్రాస్ వ్యవస్థాపకులు హెన్రీ డ్యూనాంట్ జయంతి సందర్భంగా ప్రపం చ రెడ్ క్రాస్ దినోత్సవ వేడుకలు విజయవాడలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి విపత్తులు, రోడ్డు ప్రమాదాలు, అత్యవసర పరిస్థితు ల్లో రెడ్ క్రాస్ సొసైటీ అందిస్తున్న సేవలు ప్రశంసనీ యమన్నారు. సమా జంలో మానవ త్వాన్ని నిల బెట్టే సంస్థగా రెడ్ క్రాస్ విశేష పాత్ర పోషిస్తోందని పేర్కొ న్నారు. ముఖ్యంగా రక్తదాన శిబిరా లు, వైద్య సేవలు, పేదలకు సహాయం వంటి కార్యక్రమాల ద్వారా ఎం తో మందికి అండగా నిలుస్తోందన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్మన్ డా. జి.సమరం మాట్లా డుతూ యువతలో రక్తదా నంపై అవగాహన పెంచు తున్నట్లు తెలి పారు. ప్రతి ఆరోగ్యవం తుడు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపు నిచ్చారు. భవిష్యత్తులో గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని ఆరోగ్య శిబిరాలు, ప్రాథమిక చికిత్సకు సంబం ధించి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వైస్ ఛైర్మన్ డా. వెలగా జోషి మా ట్లాడుతూ రెడ్ క్రాస్ సేవలు కేవలం వైద్యరంగా నికే పరిమితం కాకుండా సామాజిక బాధ్య తను పెంపొందించే దిశగా కొనసాగుతున్నాయని అన్నారు. కార్యదర్శి చిట్టి బాబు సంస్థ చేపడుతున్న వివిధ సేవా కార్యక్రమాలను వివరించారు.

ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ కనకారావు మాట్లాడుతూ విద్యార్థుల్లో సేవాభావాన్ని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యా ప కులు, రెడ్ క్రాస్ వాలంటీర్లు, వైద్య సిబ్బంది పెద్దఎత్తున పాల్గొన్నారు. రక్తదానం, మానవతా సేవల ప్రాముఖ్యతను తెలియజేస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.

## నందిగామ ప్రాంతంలో ప్రైవేట్ ఆసుపత్రుల దోపిడి..




ప్రజాభూమి నందిగామ: నందిగామ ప్రాంతంలో ప్రైవేట్ ఆసుపత్రులకు కి గర్భిణీ స్త్రీలు వెళ్లారా అంతే సంగతులు.. కోత పడకుండా గర్భిణీ స్త్రీ లేదు. ఒక్కొక్క గర్భిణీ స్త్రీ ప్రసవానికి ఆపరేషన్ నెపంతో పాతిక నుండి నలభై వేలు వసూలు చేస్తున్న ప్రైవేట్ ఆసుప త్రులు. దీనికి తోడు నాసిరకం మందులు ఆసుప త్రిలోనే రోగులు కొనుగోలు చేయాలి. నిబంధన ప్రకారం షాపు ఉండదు, షాపులో మందులు అమ్మాలి అంటే డి ఫార్మసీ సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉం డాలి డి ఫార్మసీ సర్టిఫికెట్ ఉన్న వ్యక్తి మందులు విక్రయించాలి కానీ ఈ నిబంధనల ప్రకారం ఏవి ఆసు పత్రిలో జరగవు. ప్రతి హాస్పి టల్లో మందుల షాపు ఉంటది కానీ నిబంధనల ప్రకారం అనుమతులు ఉండవు. గర్భిణీ స్త్రీలకు సహజ ప్రసవం కంటే ఆపరేషన్ కి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులు. ప్రభుత్వ హాస్పిటల్లో వైద్యులుగా పనిచేస్తూ సొంత క్లినిక్లను నిర్వహిస్తున్న కొందరు డాక్టర్లు.. మెడికల్ నిబంధనల ప్రకారం ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తూ సొంత క్లినిక్లను నిర్వహించ కూడదు.ఇటువంటి వైద్యులపై జిల్లా వైద్య అధికారి చర్యలు తీసుకోరా అని నందిగామ ప్రాంత ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఒక రోగి ఆసుపత్రి కి వెళితే డాక్టర్ ఫీజు,రక్త పరీక్షలు,నాసిరకం నాణ్యతలేని మందులు ఈ విధంగా దోపిడీకి గురవుతున్న రోగి.ఇప్పటికైనా నందిగామ ప్రాంతంలో డ్రగ్ ఇన్స్పెక్టర్, డీ ఎం హె ఓ, తదితర జిల్లా అధికారులు తనిఖీలు చేస్తారా లేదా అని ఈ ప్రాంత ప్రజలు వేచి చూస్తున్నారు.

## నిద్రమత్తులో మున్సిపల్ శాఖ అధికారులు సిబ్బంది

**తవ్విన గుంతల బారి నుండి విముక్తి కలిగించండి..చరిత్రలో నిర్లక్ష్యానికి నిదర్శనంగా మిగిలిపోతున్న నందిగామ మున్సిపల్**



ప్రజాభూమి నందిగామ: నందిగామ పట్టణ పరిధిలో గల రామన్నపేట ఆటో స్టాండ్ వద్ద పైప్లైన్ లీకేజీ కొరకు తవ్విన గుంత నెల రోజులు పైగా అవు తున్న పట్టించుకోకుండా చో ద్యం చూస్తున్న మున్సిపల్ శాఖ అధికారులు. నిత్యం జనసాంద్ర తతో రద్దీగా ఉండే రామన్నపేట ఆటో స్టాండ్, మరోపక్క ప్రభుత్వ బంగ్లా రహదారి,గుంత కోసం తవ్విన మట్టి రోడ్డుపై, త్రాగునీరు వదిలే వాల్ పై ఎటువంటి మూత లేదు. ఆదమరిచి వాహనదారులు గాని,చిన్నపిల్లలు,వృద్ధులు,గాని పడితే వికలాంగుల అవటం ఖాయం... కనీసం ఎటువంటి బార్గెట్స్ కూడా పెట్టలేదు.వానలు వరదలు వచ్చి గుంటలు వాటంతట అవే మూసుకో పోవడం తప్ప మేము పనిచేసి మూసి వేయడం జరగదు అంటూ నిర్లక్ష్యం వహిస్తున్న మున్సిపల్ అధికారులు.ఏ ప్రభు త్వ అధికారిగాని నాయకులు గాని వచ్చి ఉండాలన్న ఎటువంటి మీటింగ్లు జరగాలన్న ప్రభుత్వ బంగ్లా కి వెళ్లాల్సిందే అయినా ఆ రోడ్డులో ఆ గుంతను గాలికి వదిలేసి.. నాయకులను ఉన్నత అధికారులను సైతం లెక్కచేయకుండా 'మా దారి రహదారి మేము చేస్తే చేస్తాం లేకపోతే లేదు' అన్నట్టు వ్యవహరి స్తున్న మున్సిపల్ శాఖ అధికారులు.

నందిగామ నుండి గుడిమెట్ల వెళ్లే రోడ్డు ప్రమాదకరంగా మారిం దని, అడుగడుగునా పైప్లైన్ లీక్ కొరకు తవ్విన గుంతలు తవ్విన గుంటలు సరిగ్గా పూడ్చకొండ అలాగే వదిలేసి రోడ్డును సర్వనాశనం చేశారు అని వాహనదారులు వాపోతున్నారు.ప్రజల భద్రత పట్ల ఇంత నిర్లక్ష్యం వహించ డానికి కారణం ఏంటి అని వాహనదారులు, ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. 'లోగుట్టు పెరుమాళ్ళ కు ఎరుక 'అన్న రీతిలో వ్యవహరిస్తున్న మున్సిపల్ శాఖ అధికారులు.ఇటువంటి గుంతలపై పైప్లైన్ లీకేజీలపై15 రోజుల క్రితం ప్రజాభూమి పత్రికలో వార్తలు వెలువడిన పట్టించుకోకుండా చోద్యం చూస్తున్న మున్సిపల్ శాఖ అధికారులు.ప్రమాదం జరిగితే గాని స్పందించే విధంగా లేరు ఈ మున్సిపల్ శాఖ అధికారులు, సిబ్బంది.ఇప్పటికైనా మున్సిపల్ శాఖ అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకముందే పైప్లైన్ లీకేజీ ను త్వరితగతిన పూర్తి చేసి గుంతను మూసివేసి, సరిలేని గుంత లను సరిచేసి వాహనదారులకు ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## అవనిగడ్డ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్



అవనిగడ్డ ప్రజా భూమి ప్రతినిధి అవనిగడ్డ నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో శుక్ర వారం నిర్వహించిన 'ప్రజా దర్బా ర్'కు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక సమస్యలపై నాయకులకు వినతి పత్రాలు సమర్పించారు. బాధితుల సమస్యలను సావధానంగా విన్న నాయకులు, వాటిని తక్షణమే పరిష్కరించేలా సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు,స్వచ్ఛ ఆంధ్రా కార్పొరేషన్ డైరెక్టర్ బోలెం నాగమణి,ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ కార్పొరేషన్ డైరెక్టర్ పైడిపాముల స్వప్న,కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి రావి రత్నగిరి,కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కొల్లూరి బసవేశ్వరరావు, పార్టీ నాయకులు మండలి రామమోహనరావు,పర్చూరి దుర్గాప్రసాద్,మేడికొండ విజయ్,కంచర్ల ఆనంద్,గుంటూరు వినయ్ బాబు, నాగిడి రాంబాబు,కొల్లూరి వాసు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి సచివాలయంలో రెండవ రోజు కలెక్టర్ల కాన్ఫరెన్స్

**కృష్ణా జిల్లా అభివృద్ధిపై దిశానిర్దేశం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**



అమరావతి/ ప్రజాభూమి ప్రతినిధి రాష్ట్ర రాజధాని అమరావతి సచివాలయం 5వ బ్లాక్‌లో నిర్వహిస్తున్న 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ రెండో రోజు ఉత్సాహంగా కొన సాగింది. ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కృష్ణా జి ల్లాకు సంబంధించిన పలు కీలక అంశాలు చర్చకు వచ్చాయి.ఈ సమావేశంలో జిల్లా ఇన్-చార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష్, రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ పథకాల అమలు తీరును వారు ముఖ్యమంత్రికి వివరించారు.కృష్ణా జిల్లా కలెక్టర్ డీ. బాలాజీ ఈ కాన్ఫరెన్స్‌లో పాల్గొని, జిల్లా యంత్రాంగం చేపట్టిన ప్రాధా న్యత అంశాలను నివేదించారు. పాలనలో పారదర్శకత, ప్రజలకు సత్వ ర సేవలు అందించడమే లక్ష్యంగా పని చేయాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అధికారులను ఆదే శించారు. రెండవ రోజు సమావేశంలో జిల్లా అభివృద్ధి ప్రణాళికలు, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రధానంగా చర్చలు జరిగాయి.

## ఫైళ్ల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**
**ఇ-ఫైల్స్ క్లియరెన్స్‌లో వేగం పెరగాలి.. 24 గంటలే లక్ష్యం**
**ప్రతి శుక్రవారం క్షేత్రస్థాయిలో ఫీల్డ్ గ్రీవెన్స్ డే**
**కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విజ్ఞప్తికి సీఎం సానుకూల స్పందన**



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా ప్రజా సమస్యల పరిష్కారంలోనూ, ప్రభుత్వ దస్త్రాల (ఫైళ్ల) క్లియరెన్స్‌లోనూ అధికారులు ఎలాంటి అలసత్వం ప్రదర్శించకూడదని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు స్పష్టం చేశారు. అమరావతి సచివాలయంలో జరిగిన రెండో రోజు జిల్లా కలెక్టర్ల కాన్ఫ రెన్స్‌లో ఆయన పాలనాపరమైన అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించారు. టెక్నాలజీని వాడుకుంటూనే, మాన వీయ కోణంలో పరిపాలన సాగించాలని పిలుపునిచ్చారు.వేగవంతమైన పాలనే లక్ష్యంముఖ్యమంత్రి మాట్లాడుతూ.. గత మూడు నెలల్లో ఫైళ్ల క్లియరెన్స్ సమయం 10 రోజుల నుండి 2 రోజులకు తగ్గడం శుభప రిణామమని, అయితే దీనిని 24 గంటల్లోపు పరిష్కరించే స్థాయికి తీసుకురావాలని ఆదేశించారు. సగటున 10 గంటల్లోనే ఫైళ్లను డిస్పోజ్ చేసిన సీఎస్ సాయి ప్రసాద్‌ను ఆయన అభినందించారు. ఇదే వేగాన్ని జిల్లా స్థాయి నుండి మండల స్థాయి వరకు అధికారులు కొనసాగించాలని సూచించారు.ఇకపై ప్రతి శుక్రవారం ఫీల్డ్ గ్రీవెన్స్ డేప్రజల ఫిర్యాదుల పరిష్కారం (PGRS) కోసం సింగపూర్ తరహాలో సరికొత్త వేదికను ఏర్పాటు చేయబోతున్నట్లు సీఎం ప్రకటిం చారు. కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ చేసిన సూచన మేరకు, ప్రతి సోమ వారం కలెక్టరేట్‌లో గ్రీవెన్స్ నిర్వహించినట్లే.. ప్రతి శుక్రవారం నియోజకవ ర్గాల్లో ఫీల్డ్ గ్రీవెన్స్ డే నిర్వహించాలని నిర్ణయించారు. దీనివల్ల అధికారులు నేరుగా క్షేత్రస్థాయికి వెళ్లి సమస్యలను పరిష్కరించే వీలుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.కృష్ణా జిల్లా కలెక్టర్ చొరవ.. సమస్యలకు పరిష్కారంఈ సమావేశంలో కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా అభివృద్ధికి సంబం ధించి పలు కీలక అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్లారునేరుగా సెస్సు జమ క్రీడలు, గ్రంథాలయాల నిర్వహణకు సంబంధించి సెస్సు నిధులు నేరుగా ఆయా సంస్థలకే ఆన్‌లైన్‌లో బదిలీ అయ్యేలా చూడాలని కోరారు. దీనిపై సీఎం సానుకూలంగా స్పందిస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్‌ను ఆదేశించారు.అసంపూర్తి భవనాల పూర్తి 60 నుంచి 90 శాతం పనులు పూర్తయి ఆగిపోయిన ప్రభుత్వ భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ కోరారు. ఇందుకు స్పందించిన సీఎం.. సీఎస్ఆర్ నిధులతో మ్యాచింగ్ చేస్తూ నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ నెలాఖరులోగా ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు.పుట్టగొడుగుల సాగుకు ప్రోత్సాహం జిల్లాలో పుట్టగొడుగుల పెంపకానికి మార్కెట్ యార్డుల్లో స్థలం కేటాయించేందుకు కలెక్టర్ కోరిన అనుమతికి సీఎం వెంటనే అంగీకారం తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టరేట్ నుంచి పలువురు జిల్లా అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.




## వినియోగదారుడికి అండగా డిస్ట్రిక్ట్ కమిషన్..

**బ్యాంక్, కొరియర్ సంస్థల నిర్లక్ష్యంపై కొరడా**
**చెక్కులు పోగొట్టినందుకు రూ.11.10 లక్షల భారీ జరిమానా**
**కోటక్ మహేంద్ర బ్యాంక్, ప్రొఫెషనల్ కొరియర్‌కు వినియోగదారుల కమిషన్ సంచలన ఆదేశం**

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి వినియోగదారుడు సమర్పించిన విలువైన చెక్కులను బాధ్యతారాహిత్యంగా పోగొట్టినందుకు గాను కోటక్ మహేంద్ర బ్యాంక్ (విజయవాడ) మరియు ప్రొఫెషనల్ కొరియర్ సంస్థలకు కృష్ణా జిల్లా వినియోగదారుల వివాద పరిష్కార కమిషన్ గట్టి షాక్ ఇచ్చింది. బాధితుడికి రూ. 11,10,100 నష్టప రిహారంగా చెల్లించాలని కమిషన్ అధ్యక్షులు చింతలపూడి కిషోర్ కుమార్, సభ్యురాలు శ్రీలక్ష్మి రాయల్ శుక్రవారం తీర్పు వెలువరించారు.అసలేం జరిగింది?మచిలీపట్నం ఈడేపల్లికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఎం.ఎన్.వి.ఎస్. మెహర్ సాయి మల్లిక్, 2021లో శ్రీలక్ష్మి ప్రసాద్ అనే వ్యక్తికి రూ. 7 లక్షలు అప్పుగా ఇచ్చారు. ఆ బాకీ తీర్చే క్రమంలో శ్రీలక్ష్మి ప్రసాద్ 2024 ఫిబ్రవరిలో రూ. 5.25 లక్షల విలువైన రెండు చెక్కులను మల్లిక్‌కు అందజేశారు.బ్యాంక్ నిర్లక్ష్యం: మల్లిక్ ఆ చెక్కులను విజయవాడ లోని కోటక్ మహేంద్ర బ్యాంకులో కలెక్షన్ కోసం వేశారు. నిధుల లేమి కారణంగా ఆ చెక్కులు బౌన్స్ అయ్యాయి.కొరియర్ మిస్సింగ్: బౌన్స్ అయిన చెక్కులను తిరిగి ఇవ్వమని అడగగా, బ్యాంక్ వారు ప్రొఫెషనల్ కొరియర్ ద్వారా పంపామని చెప్పారు. కానీ ఆ కవర్లు వినియోగదారుడికి చేరలేదు.అంగీ కరించిన బ్యాంక్: కొరియర్ కవర్లు మిస్ అయినట్లు అంగీకరించిన బ్యాంక్, మొదట కేవలం రూ. 12,686 మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుంది.కమిషన్ ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుచెక్కులు మరియు ప్రామిసరీ నోట్లు లేకపోవడంతో చట్టపరంగా బాకీ వసూలు చేసుకునే అవకాశం కోల్పోయానని బాధితుడు 2025 మే నెలలో కమిషన్‌ను ఆశ్రయించారు. ఇరువర్గాల వాదనలు విన్న కమిషన్, సేవల్లో లోపం స్పష్టంగా ఉందని నిర్ధారిస్తూ ఈ క్రింది విధంగా ఆదేశించిందివివరాలు చెల్లించాల్సిన మొత్తంన ష్టపరిహారం (చెక్కుల విలువ) రూ. 10,50,000మానసిక వేదనకు రూ. 50,000కోర్టు ఖర్చుల నిమిత్తం రూ. 10,000మొత్తం రూ. 11,10,100 ఈ మొత్తాన్ని 30 రోజుల్లోపు చెల్లించాలి. జాప్యం జరిగితే వార్షిక 9 శాతం వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది. అలాగే కొరియర్ సంస్థ వసూలు చేసిన రూ. 100 లను కూడా తిరిగి ఇవ్వాలని ఆదేశించింది.వినియోగదారుడి తరఫున సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ బృందం వాదనలు వినిపించారు. తక్కువ కాలంలోనే న్యాయం జరగడం పట్ల బాధితుడు మరియు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మద్యం మత్తులో స్టీరింగ్ పడితే.. జేబు ఖాళీ అవ్వాల్సిందే

**డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో ఏడుగురికి రూ. 70 వేల జరిమానా**



మచిలీపట్నం/ క్రైమ్ ప్రజాభూమి ప్రతినిధి మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఆర్.పేట సీఐ ఏసుబాబు హెచ్చరించారు. కృష్ణా జిల్లా ఎస్పీ వి . విద్యా సాగర్ నాయుడు ఆదేశాల మేరకు, మచిలీ పట్నం డీఎ స్పీ పర్యవేక్షణలో పట్టణంలో నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహి స్తున్నారు.కోర్టు తీర్పు – భారీ జరిమానారా బర్ట్‌సన్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల నిర్వహించిన తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన ఏడుగురిని పోలీసులు స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. కేసును విచారించిన న్యాయమూర్తి భూపతిన శ్రీనివాసు, నిందితులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఒక్కొక్కరికి రూ. 10,000 చొప్పున, మొత్తం రూ. 70,000 భారీ జరిమానా విధించారు.మీ ప్రాణం.. మీ కుటుంబానికి ముఖ్యంమద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల మీ ప్రాణాలకే కాకుండా, తోటి ప్రయాణికులకు కూడా ముప్పు వాటిల్లుతుంది. జరి మానాలు కట్టడం కంటే నిబంధనలు పాటించడం ఉత్తమం అని ఆర్.పేట సీఐఏసుబాబు తెలిపారు ప్రతిరోజూ ఆర్.పేట సీఐ మరియు ఎస్ఐల ఆధ్వర్యంలో తనిఖీలు.మద్యం తాగి పట్టుబడితే జైలు శిక్ష లేదా భారీ జరిమానా తప్పదు.ప్ర జలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలి.

## కప్పలదొడ్డిలో బడి పిలుస్తోంది

**ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన 10 మంది విద్యార్థులు**




మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడమే లక్ష్యంగా చేపట్టిన బడి పిలుస్తోంది ప్రచార కార్యక్రమంలో భాగంగా కృష్ణ జిల్లా విద్యాశాఖ అధికారి యు.వి. సుబ్బారావు శుక్రవారం గుడూరు మండలం కప్పలదొడ్డి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఇంటింటికీ వెళ్లి అవగాహన గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లిన విద్యాశాఖ బృందం, ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న నాణ్యమైన విద్య, ప్రభుత్వం కల్పిస్తున్న అత్యాధునిక మౌలిక సదుపాయాలు మరియు విద్యార్థులకు అందుతున్న వివిధ రకాల ప్రయోజనాల గురించి తల్లిదండ్రులకు వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో, పిల్లలందరినీ ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని విద్యాశాఖ అధికారి విజ్ఞప్తి చేశారు.ప్రైవేట్ నుండి ప్రభుత్వ బడికి..విద్యాశాఖ అధి కారుల అవగాహనతో ప్రభావితు లైన తల్లిదండ్రులు, ప్రైవేట్ పాఠ శాలల్లో చదువుతున్న 10 మంది విద్యార్థులను తక్షణమే ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించారు. అధికా రుల సమక్షంలోనే ఈ ప్రవే శాల నమోదు ప్రక్రియ పూర్తయ్యింది. అంగన్‌వాడీ కేంద్రం తనిఖీఅనం తరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని విద్యాశాఖ అధికారి సందర్శించారు. అక్కడ చిన్న పిల్లల హాజరు శాతం, వసతులను పరిశీలించడంతో పాటు, ప్రాథ మిక పాఠశాలలతో అనుసంధానమైన (మ్యాపింగ్) విద్యార్థుల వివ రాలను అడిగి తెలుసుకున్నారు.పాల్గొన్న అధికారులుఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధి కారులు బి.ఎస్.సి. శేఖర్ సింగ్, పి. సుబ్రహ్మణ్యం, కప్పలదొడ్డి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు సుధారాణి, ఉపాధ్యాయులు, క్లస్టర్ వనరు లవ్యక్తులు (సి.ఆర్.పిలు) పాల్గొన్నారు.



## మచిలీపట్నంలో ఎస్బీఐ ఉద్యోగుల మౌన ధర్నా

**డిమాండ్లు నెరవేర్చాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన**




మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడ రేషన్ పిలుపు మేరకు, బ్యాం కు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మచిలీపట్నంలో ఈరోజు మౌన ధర్నా (Silent Sit Agitation) నిర్వహించారు. స్థానిక బ్యాంకు ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి శాంతియుత మార్గంలో తమ నిరసనను వ్యక్తం చేశారు.ప్రధాన డిమాండ్లు ఇవేసిబ్బంది నియామకం బ్యాంకుల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలి.అవుట్‌సోర్సింగ్ నిలిపివేత శాశ్వత ప్రాతిపదికన చేయాల్సిన పనులను అవుట్‌సోర్సింగ్‌కు ఇవ్వడం ఆపాలి.పనిభారం తగ్గింపు ఉద్యోగులపై రోజురోజుకూ పెరుగుతున్న పని ఒత్తిడిని తగ్గించేలా చర్యలు తీసుకోవాలి.సమస్యల పరిష్కారం పెన్షన్ మరియు మెడికల్ సదుపాయాలకు సంబం ధించిన పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి.యాజ మాన్యం మొండివైఖరి వీడాలిఈ సందర్భంగా ఫెడరేషన్ నాయకులు మాట్లాడుతూ.. ఉద్యోగుల సమస్యలపై ఎన్నిసార్లు విన్న విం చినా యాజమాన్యం నుంచి సరైన స్పందన రాకపోవడం వల్లే ఈ ఆందోళన బాట పట్టాల్సి వ చ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు పోరాటం ఆపబోమని, రాబోయే రోజుల్లో ఫెడరేషన్ పిలుపు మేరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చ రించారు.పాల్గొన్న ముఖ్యులు:ఈ నిరసన కార్యక్రమంలో మచిలీపట్నం రీజినల్ సెక్రటరీ ఎల్. సుబ్రహ్మణ్యం, లోకల్ సెక్రటరీలు ఎస్. ఝాన్సీ, ఎం. కావ్యా, జి. విజయ కృష్ణ, జి. వాసు దేవ్, ఎం. లక్ష్మి నారాయణ, కె.డి. శ్రీ చరణ్ మరియు పెద్ద సంఖ్యలో బ్యాంకు ఉద్యోగులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

## కాకర్లమూడిలో శ్రీ భూలోక మాత విగ్రహ ప్రతిష్టోత్సవం వికృతి శ్రీనివాస్ బాబుకు ఆహ్వానం



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా కృష్ణాజిల్లా పెడన కాకర్లమూడిపరిధిలోని కాకర్లమూడి గ్రామంలో మే 10వ తేదీ ఆది వారం నాడు అత్యంత వైభవంగా నిర్వహించ తలపెట్టిన శ్రీ భూలోక మాత విగ్రహ ప్రతిష్టా మహోత్సవానికి జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ వికృతి శ్రీనివాస్ బాబు (కొరియర్ శ్రీను) కి అధికారిక ఆహ్వానం అందింది. శుక్రవారం నాడు ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్ బాబు ని మర్యాదపూర్వకంగా కలిసి, ఆహ్వాన పత్రికను అందజేసి ఈ పుణ్యకార్యానికి విచ్చేయవలసిందిగా కోరారు.శ్రీ భూలోక మాత విగ్రహ ప్రతిష్టా మహోత్సవం.కాకర్లమూడి గ్రామం.తేదీ: 10-05-2026 ఆదివారంవికృతి శ్రీనివాస్ బాబు (కొరియర్ శ్రీను), జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్.ఈ సంద ర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, గ్రామంలో నిర్మించిన నూతన ఆలయంలో అమ్మ వారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం శాస్త్రోక్తంగా జరగనుందని, ఈ ఆధ్యాత్మిక వేడుకలో శ్రీనివాస్ బాబు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఆహ్వానం అందుకున్న శ్రీనివాస్ బాబు సానుకూలంగా స్పందిస్తూ, ఈ పవిత్ర కార్యక్రమంలో తప్పక పాల్గొంటానని హామీ ఇచ్చారు.

## చినుకు పడితే నరకమే.

### పెదపాడు మండలంలో కరెంటు సరఫరా దుస్థితి.

ప్రజాభూమి ప్రతినిధి–పెదపాడు

ఏలూరు జిల్లా పెదపాడు మండలంలో గల గ్రామాలకు పెదపాడు విద్యుత్ సబ్స్టేషన్ నుంచి కరెంటు సరఫరా అవుతుంది. అప్పుడప్పుడు జరిగే వాతావరణ మార్పుల వల్ల కొద్దిపాటి గాలులు వీచినప్పుడు, చినుకులు పడిన కరెంటు సరఫరాకు సబ్ స్టేషన్ లో నిలుపుదల చేస్తారు. ఒక్కో సమయంలో గాలులు తగ్గిన, చినుకులు ఆగిన కరెంటు సరఫరా మాత్రం పునరుద్ధరించడంలో అధికారుల బాధ్యతలు రాహిత్యంగానే వ్యవహరిస్తారు. కరెంటు ఎప్పుడు వచ్చేది తెలుసుకోవడానికి సంబంధిత విద్యుత్ సబ్స్టేషన్కు ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఆ సమయంలో విధులు నిర్వహించే సిబ్బంది ఫోన్లో సమాధానం చెప్పడానికి స్పందించిన దాఖలాలు శూన్యం. ఒక ప్రభుత్వ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోకపోవడంలో పెదపాడు ఎలక్ట్రికల్ సబ్స్టేషన్ ప్రథమ స్థానం ఉందనే చెప్పవచ్చు. ఒక్కోమారు సిబ్బంది ఫోన్లో స్పందించిన చెప్పే సమాధానం చాలా వివాదాయకంగా ఉంటుంది. మీ గ్రామంలో ఉన్న లైన్మెన్ తో మాట్లాడుకోండి మా దగ్గర బాగానే ఉంది మాకు అంతవరకు తెలుసు అనే సమాధానం తప్ప మరి ఏ ఇతర సమాధానాలు అక్కడ విధులు నిర్వహించే సిబ్బంది చెప్పరు. సంబంధిత అధికారులకు ఫోన్ చేస్తే కరెంటు వస్తుంది కొద్దిసేపు, కాసేపు అంటారే కానీ అది ఎప్పుడు వస్తుందో ఎవరికీ తెలియదు. బలమైన గాలులు వీచే సమయంలోనూ వర్షాలు



కురిసేటప్పుడు ముందస్తుగా కరెంటును నిలుపుదల చేసే బాధ్యత తర్వాత ఇచ్చే సమయంలో అధికారులు చూపించరు.

ఇక కొన్ని గ్రామాల్లో గత ప్రభుత్వంలో విధుల్లో చేరిన సిబ్బంది అయితే వాళ్లు చెప్పిందే వేదంగా పనిచేస్తారు. వారికి అంతంత మాత్రమే తెలిసినట్లుగా చెప్పడం తప్ప బాధ్యత ఏ మాత్రం లేదు. ప్రభుత్వం నుంచి జీతభత్యాలు అందుకుంటున్న ప్రజలకు సేవ చేయాలన్న ఆలోచనలు చేసేవారు చాలా తక్కువనే చెప్పవ చ్చు. రాత్రి అయినా పగలైనా కరెంట్ సరఫరా లో అంతరాయం ఏర్పడినప్పుడు వెంటనే సర ఫరాను మెరుగుపరచిన దాఖలాలు శూన్యం. మా జీతాలు మాకు వస్తాయి సమయానికి పని చేసినా చేయకపోయినా మాకు ఇబ్బంది లేదు అన్న చందం తప్ప, కరెంటు పునరుద్ధరించే సమయంలో బాధ్యతగా వ్యవహరించి వినియోగదారులకు సరైన సమయంలో సరైన విధముగా సమాధానపరిచి కరెంటు పునరుద్ధరించడంలో శ్రద్ధ చూపించే అధికారులు అక్కడ చాలా తక్కువ. దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించి విధులు నిర్వహించే సిబ్బందికి తగిన చర్యలు తీసుకుంటే గాని వ్యవస్థ మెరుగుపడుదని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రపంచ రెడ్క్రాస్ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బడేటి చంటి




ప్రజాభూమి ప్రతినిధి –ఏలూరు

స్థానిక ప్రభుత్వాసుపత్రి ప్రాంగణంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ కార్యాలయంలో ప్రపంచ రెడ్క్రాస్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బడేటి చంటి హాజరై, రెడ్క్రాస్ సంస్థ అందిస్తున్న సేవలను ప్రశంసించారు. రెడ్క్రాస్ సహ వ్యవస్థాపకుడు జీన్ –హేన్రి డ్యూనంట్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకల్లో ఎమ్మెల్యే చంటి ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రపంచ తలసేమియా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని పరిశీలించి, స్వచ్ఛందంగా రక్తదానం చేసిన దాతలను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో పక్కదారి పట్టిన రెడ్క్రాస్ సేవలను పారదర్శకంగా ప్రజలకు అందించేలా చర్యలు తీసుకున్నామని, ప్రస్తుతం రాష్ట్రంలోనే ఏలూరు రెడ్క్రాస్ సంస్థ ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. అనంతరం అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో రెడ్క్రాస్ జిల్లా చైర్మన్ ఎంబీఎస్వీ ప్రసాద్, ఆసుపత్రి అధికారులు, వైద్యులు, నర్సింగ్ ఫార్మసీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ ఉద్యోగుల నిరసన

### "అహ్మద్ బాబు బారి నుంచి మా శాఖను కాపాడండి" అంటూ ఆందోళన



ప్రజాభూమి ప్రతినిధి –ఏలూరు

స్థానిక నరసింహారావుపేటలోని కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ కార్యాలయం వద్ద ఉద్యోగులు శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. శాఖలో నెలకొన్న సమస్యలు, ప్రభుత్వ ఆదేశాలను అమలు చేయడంలో నిర్లక్ష్యం జరుగుతోందని ఆరోపిస్తూ ఉద్యోగులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కమర్షియల్ టాక్స్ కమిషనర్ అహ్మద్ బాబు వ్యవహార శైలిపై ఉద్యోగులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "ప్రభుత్వ ఆదేశాలను పట్టించుకోవడం లేదు.. శాఖ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు.. బాబు బారి నుంచి మా శాఖను కాపాడండి" అంటూ నినాదాలు చేశారు. ఉద్యోగుల హక్కులు, పెండింగ్ సమస్యలు, పరిపాలనా నిర్ణయాలపై వెంటనే స్పందించాలని వారు డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని, లేదంటే భవిష్యత్తులో మరింత ఉధృతంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో శాఖకు చెందిన పలువురు ఉద్యోగులు, సంఘ నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

## ఏలూరులో మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మామిళ్లపల్లి జయప్రకాశ్



ప్రజాభూమి ప్రతినిధి –ఏలూరు

వై.ఎస్ . రాజశేఖర రెడ్డి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు సేవ చేయడమే లక్ష్యమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జి మామిళ్లపల్లి జయప్రకాశ్ పేర్కొన్నారు. ఏలూరు నగరంలోని 24వ డివిజన్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో శనివారపు పేటలోని వైఎస్సార్ విగ్రహం వద్ద వేసవికాలాన్ని పురస్కరించుకొని మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ మదిరి నిర్మల జేవియర్ మాస్టర్, వెంపటి స్టాలిన్ బాబు, జక్కుల బెనిర్జి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మామిళ్లపల్లి జయప్రకాశ్ ముందుగా డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ప్రజలకు స్వయంగా మజ్జిగ పంపిణీ చేసి వేసవి తీవ్రతలో ఉపశమనం కలిగించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రజాసేవను ఆదర్శంగా తీసుకొని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని తెలిపారు. మండుతున్న ఎండల్లో ప్రజలకు చల్లని మజ్జిగ అందించడం సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.

## దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆకస్మిక తనిఖీలు



ప్రజాభూమి ప్రతినిధి –పెదవేగి

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ శుక్రవారం పెదవేగి మండలంలోని రామసింగవరం, కూచింపూడి గ్రామ సచివాలయాలను ఆకస్మికంగా సందర్శించారు. సచివాలయాల్లో సిబ్బంది హాజరు, రికార్డులను పరిశీలించి విధుల్లో అలసత్వం ప్రదర్శించవద్దని సూచించారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, గ్రామ సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలని ఎమ్మెల్యే ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జనగణన సర్వేను పూర్తి నిబద్ధతతో నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. సచివాలయాలకు వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడిన ఎమ్మెల్యే, అర్జీదారులకు నిర్ణీత సమయంలో సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మేత ధరలు పెంచితే ఫీడ్ కంపెనీలను బహిష్కరిస్తాం

- 13న అమలాపురంలో రాష్ట్రస్థాయి సమావేశం
- ఆక్వా రైతు సంఘం అధ్యక్షులు గాంధీ భగవాన్ రాజు

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

నష్టాల ఊబిలో కొట్టుమిట్టాడుతున్న ఆక్వా రైతులను దెబ్బతీసే విధంగా మళ్లీ గనుక మేత ధరలు పెంచితే ఆ కంపెనీల మేతలను వినియోగించకుండా సామూహికంగా బహిష్కరిస్తామని జయభారత్ క్షీరా రామా ఆక్వా రైతు సంఘం అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు హెచ్చరించారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో శుక్రవారం ఆక్వా రైతు సంఘం నాయకులతో కలసి ఏర్పాటు చేసిన



సమావేశంలో గాంధీ భగవాన్ రాజు మాట్లాడారు. మేత కంపెనీలు కిలోకి రూ. 20 పైబడి పెంచుతామని దరఖాస్తు చేసు కో వడం రైతులకు ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదని ఆయన విమర్శించారు. గతంలో మేత ధరలు తగ్గిన సమయంలో కూడా 1 రూపాయి తగ్గించలేదని, ఆ తర్వాత నాలుగు రూపాయలు రైతులు వత్తిడి మేరకు తగ్గించి ఇప్పుడు మళ్లీ పెంచుతామని చెప్పడం దురదృష్టకరమన్నారు. ఆక్వా రైతుల సమస్యను ప్రభుత్వాన్నికి విన్నవించేందుకు ఈనెల 13వ తేదీ ఉదయం 10 గంటలకు అమలాపురంలో నిర్వహించే రాష్ట్రస్థాయి సమావేశానికి ఆక్వా రైతులు పెద్ద ఎత్తున హాజరుకావాలని గాంధీ భవన్ రాజు కోరారు. మేత ధరలు పెంచే నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోకపోతే స్థాయిలో ఆక్వారైతులంతా సమైక్యంగా రోడ్డు పైకి వచ్చి ఆందోళన నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సంఘ నాయకులు సత్యనారాయణ రాజు, వేగేసిన శ్రీహరి రాజు, శ్రీనివాస్రాజు తదితరులు పాల్గొన్నారు.

## పీఎండీఎస్ కిట్లతో ప్రకృతి వ్యవసాయానికి ప్రోత్సాహం



ప్రజాభూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండల ఏపీ సీఎన్ఎఫ్ (ప్రకృతి వ్యవసాయం) సిబ్బంది రైతులకు ఉపయోగపడే విధంగా పీఎండీఎస్ కిట్లను సిద్ధం చేశారు. ప్రతి కిట్లో 9 రకాల మిశ్రమ జాతులతో పాటు మొత్తం 30 రకాల విత్తనాలను సుమారు 15 కిలోల పరిమాణంలో ప్యాకింగ్ చేశారు. ప్రధాన పంట విత్తే 45 రోజుల ముందుగా ఈ విత్తనాలను పొలాల్లో చల్లుకోవడం ద్వారా భూమి సారవంతం పెరగడంతో పాటు సూక్ష్మ జీవుల వృద్ధికి దోహదపడుతుందని సిబ్బంది తెలిపారు. లైన్ సోయింగ్ పద్ధతిలో సాగు చేయడానికి వీలుగా ఉండే ఈ విత్తనాలు భూఉష్ణోగ్రత తగ్గించడంలో కూడా సహాయపడతాయని వివరించారు. అకాల వర్షాలు వచ్చినా భూమి కోతకు గురికాకుండా కాపాడటంతో పాటు, నేలకు అవసరమైన పోషకాలు సహజంగా అందుతాయని పేర్కొన్నారు. దీంతో రైతులు ప్రకృతి వ్యవసాయంలో మెరుగైన ఫలితాలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. మండలంలో ప్రస్తుతం 600 పీఎండీఎస్ కిట్లు అందుబాటులో ఉన్నాయని, అవసరమైన రైతులు ఆగిరిపల్లి ప్రకృతి వ్యవసాయ సిబ్బందిని సంప్రదించి పొందాలని ఏపీ సీఎన్ఎఫ్ సిబ్బంది కోరారు.

## సహజ వ్యవసాయ విధానాలతో భూసారం పరిరక్షణ

- నవధాన్యాల సాగుతో భూసారం పెంపు
- రసాయన ఎరువుల భారాన్ని తగ్గిద్దాం.

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

భూసారాన్ని పెంచి రసాయనాలు ఎరువుల భారం తగ్గించేలా నవధాన్యాల సాగు నేల తల్లికి మేలని మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం, డి ఆర్ డి ఏ పి డి రాంబాబు, వ్యవసాయ శాఖ ఏడిఏ నాగ కుమార్ పిలుపునిచ్చారు. రామచంద్రపురం మండలంలో భూసారాన్ని పెంపొందిస్తూ రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించే లక్ష్యంతో నవధాన్యాల సాగు కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ, మహిళా సంఘాల అనుబంధ శాఖల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభించారు. రామచంద్రపురం మండల సమాఖ్య కార్యాలయంలో ప్రత్యేకంగా తయారు చేసిన నవధాన్యాల విత్తన కిట్లను రైతులు, మహిళా సంఘ సభ్యులకు వాసంశెట్టి సత్యం చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ సహజ వ్యవసాయ విధానాల ద్వారా నేల సారాన్ని కాపాడుకోవడం ఎంతో అవసరమని, నవధాన్యాల సాగు రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనాలను అందిస్తుందని పేర్కొన్నారు. కోనసీమ జిల్లా డి ఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాంబాబు మాట్లాడుతూ పి ఎమ్ డి ఎస్ విత్తనాల కిట్ల తయారీకి మహిళా సంఘాల ద్వారా రూ.3 లక్షల ఆర్థిక సహాయం అందించి, ఆ నిధులతో విత్తనాలను కొనుగోలు చేసి రైతులకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాలు వ్యవసాయ రంగంలో కీలక పాత్ర పోషించడం ఆనందదాయకమన్నారు. రామచంద్రపురం వ్యవసాయ శాఖ ఏ డి ఏ నాగ కుమార్ మాట్లాడుతూ 31 రకాల నవధాన్యాలతో తయారైన ఈ విత్తనాలను పంట కోతకు వారం రోజుల ముందు చేలల్లో చల్లితే, అనంతరం అవి మొలకెత్తి పెరిగిన తర్వాత కలియదున్నడం ద్వారా నేలలో సహజ పోషకాలు పెరుగుతాయని వివరించారు. దీనివల్ల భూసారం మెరుగుపడి, తదుపరి పంటలకు అవసరమైన పోషకాలు సహజంగా అందుతాయని తెలిపారు. భూమిలో తేమ శాతం ఉంచే శక్తి ని పెంపొందించి, తదుపరి పంట బెట్టను తట్టుకోనే శక్తి ని పెంపొందించి ఆరోగ్యకరమైన పంట పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పీడీ రాంబాబు, ఏ డి ఏ నాగబాబు, రైతులు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వి.వి.వి కుమారి, ఏపీఎం శ్రీధర్, వివో ఏ లు , ఎంఎస్ అకౌంటెంట్, ఏపీసీఎన్ ఎఫ్ సిబ్బంది మరియు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## దెందులూరులో పారిశుధ్యంపై రాజీ లేదు

### ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ హెచ్చరిక



ప్రజాభూమి ప్రతినిధి –పెదవేగి

గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ విషయంలో అలసత్వం వహిస్తే సహించబోమని దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ అధికారులను హెచ్చరించారు. శుక్రవారం పెదవేగి మండలం రామసింగవరం గ్రామంలో ఆయన ఆకస్మికంగా పర్యటించి, డ్రైనేజీలు పూడికతో నిండిపోవడం, మురుగునీరు నిల్వ ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. 'స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర' లక్ష్యాలకు విఘాతం కలిగించే విధంగా అధికారులు వ్యవహరించరాదని సూచించిన ఎమ్మెల్యే, తక్షణమే పారిశుధ్య పనులు మెరుగుపర్చాలని ఆదేశించారు. అవసరమైతే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గ్రామాల అభివృద్ధిలో కూటమి నాయకులు, కార్యకర్తలు కూడా భాగస్వామ్యం కావాలని కోరిన ఆయన, ప్రజల్లో పారిశుధ్యంపై అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామస్తులతో మాట్లాడి స్థానిక సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే, నిల్వ ఉన్న మురుగునీటిని తొలగించి బ్లీచింగ్ చల్లాలని పంచాయతీ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు.

## రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

ప్రజాభూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఆసుపత్రి నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని డిప్యూటీ డీఎంహెచ్వో డా. ఎస్. పద్మావతి సూచించారు. శుక్రవారం ఆగిరిపల్లి మండల పరిధిలోని సగ్గూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి రికార్డులు, ఔట్ పేషెంట్ (ఓపీ) హాజరు నమోదు, స్టాక్ రిజిస్టర్, రక్త పరీక్షల వివరాలు, వ్యాక్సినేషన్ రికార్డులు, ల్యాబ్ నిర్వహణ, పారిశుధ్య పరిస్థితులను పరిశీలించారు.
అనంతరం డా. పద్మావతి మాట్లాడుతూ ఆసుపత్రి నిర్వహణపై ఎటువంటి ఫిర్యాదులు రాకుండా సమర్థవంతంగా సేవలు



అందించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు తగిన సౌకర్యాలు కల్పించి సకాలంలో వైద్యం అందించాలని, ప్రసవాల సంఖ్య పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. హెచ్పీవీ వ్యాక్సినేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మంజులాదేవి మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

## వసతి గృహాల్లో ఉన్న బాల బాలికల సంక్షేమాన్ని పర్యవేక్షించాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ్.

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా

స్వచ్ఛంద సంస్థల వసతి గృహాలలో ఆశ్రయం పొందుతున్న బాలబాలికల సంక్షేమాన్ని పర్యవేక్షించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. అభిషేక్ గౌడ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లో శుక్రవారం జిల్లా స్థాయి చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ ఇన్స్పెక్షన్ కమిటీ సమావేశం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జేసీ అభిషేక్ గౌడ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు లైసెన్స్ పొందిన 23 చిల్డ్రన్ హోమ్ లను అధికారులు ప్రతీ నెలా సందర్శించి వారి యోగక్షేమాలను, ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు పరీక్షిస్తూ ఉండాలన్నారు. జిల్లాలో ఇంకా రిజిస్టర్ కాకుండా విద్యా సంస్థలతో అనుసంధానమై ఉన్న చిల్డ్రన్ హోమ్ లను వాటిని కూడా పరిశీలించి రిజిస్టర్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిఈఓ ను జేసీ ఆదేశించారు. చిల్డ్రన్ హోమ్స్, హాస్టల్స్ ను హాస్టల్స్ నియమ నిబంధనల ప్రకారము ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ద్వారా అనుమతి పొంది నిర్దిష్టమైన ప్రమాణాలను పాటిస్తూ నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని డి ఇ ఓ కు సూచించారు. . గా ఇప్పటివరకు ఈ చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ సందర్శించిన సమయంలో గుర్తించిన హోమ్ ల యొక్క పరిస్థితుల్ని వెంటనే వాటిని మార్పు చేసుకోవాలని అక్కడ ఆశ్రయం పొందుతున్న బాలలకు మరింత మంచి సౌకర్యాలు అందించాలని



వారికి నెలవారి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని అదేవిధంగా వారి యొక్క మానసిక అభివృద్ధిని సైకియాట్రిస్ట్ విభాగం నుంచి ఉన్న కౌన్సిలర్స్ ద్వారా ఒక ప్రస్నావళి రూపొందించి దానిద్వారా పిల్లల్లో మానసిక పరిపక్వతను గమనించాలని, ఏదైనా మానసిక రుగ్మత, ఆందోళనలకు గురయ్యే లక్షణాలను గమనిస్తే వెంటనే వాటిని కౌన్సింగ్, చికిత్స ద్వారా నివారించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ డీసీపీవో సిహెచ్ సూర్య చక్రవేణి , డీఈవో వెంకట లక్ష్మమ్మ ఐసిడిఎస్ పిడి పి శారద , సిబ్బంది కుమారి జ్యోతి, ,జిసిడిఓ నవీన, జిల్లా స్థాయి కమిటీ సభ్యులు ఐకే రాజు – రవితేజ చిల్డ్రన్ హోమ్, మెడికల్ డిపార్ట్మెంట్ నుంచి డాక్టర్ వి సాహిత్య, సైకియాట్రిస్ట్ విభాగం నుంచి డాక్టర్ ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా సంఘాల యానిమేటర్లకు సెల్‌ఫోన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నానాజీ



ప్రజాభూమి – కాకినాడ

కాకినాడ రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు నందమూరి తారకరామారావు సమావేశం మందిరంలో డ్వాక్రా యనిమేటర్ల సెల్ ఫోన్ల పంపిణీ శుక్రవారం ఘనంగా జరిగింది. డిఆర్‌డిఏ (సెర్ప్ ) ఆధ్వర్యంలో ఏపీఎం సత్యనారాయణ అధ్యక్ష తన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాల్గొని కూటమి ప్రభుత్వం డ్వాక్రా యానిమాటర్స్‌కి మంజూరు చేసిన సెల్ ఫోన్స్ ను కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ డ్వాక్రా గ్రూపులను బలోపేతం చేసిన ఘనత మన సీఎం నారా చంద్రబాబు నాయుడు దే అని, అదే విధంగా మన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించే వ్యక్తి అని తెలిపారు.. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా డ్వాక్రా మహిళలు పారదర్శకంగా ఉండాలనే ఉద్దేశం తో కూటమి ప్రభుత్వం ఈ సెల్ ఫోన్స్ అందించడం జరిగింది అని అన్నారు. అనంతరం వివోఏ గంగాభవాని మాట్లాడుతూ పని ఒత్తిడికి తగ్గట్టుగా మా దగ్గర సెల్ఫోన్లో లేకపోవడంతో ఇబ్బంది పడేదని కానీ అడిగిన రెండు నెలలకే మా యానిమేటర్లకు సెల్ ఫోన్ అందించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కూటమి ప్రభుత్వానికి ,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి అలాగే మాకు సెల్ఫోన్ అందించిన ఎమ్మెల్యే నానాజీకి ప్రత్యేకమైన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ ,కటకంశెట్టి బాబీ ,పెంకే శ్రీనివాస్ బాబా , శిరంగు శ్రీనివాస్ , నూరుకుర్తి వెంకటేశ్వర రావు , పితాని లీల, నందిపాటి అనంతలక్ష్మి త్రిమూర్తులు, రుద్ర పద్మావతి, వల్లూరి రాజా ,మాదారపు తాతాజీ ,సీతయ్య దొర , బోళ్ల కృష్ణ మోహన్ , కరెడ్ల గోవింద్, నూకల నారాయణ రావు ,సోదే ముసలయ్య ,ఓసుపల్లి రాజేశ్వరి , ప్రకాష్ గౌడ్ ,గేదల చిన్నారావు , నున్న గణేష్ నాయుడు ,సునీల్ , శాండీ ,ఎల్లుర్తి మున్నా ,వెంకట రమణ ,మాలతి , లక్ష్మి దేవి , గంగాద్రి మరియు డ్వాక్రా యానిమేటర్లు తదితరులు పాల్గొన్నారు..

## సత్రంపాడు అంబికా దేవి గుడికి సోలార్ సిస్టం అందజేత



ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా

ఏలూరు జనసేన పార్టీ నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్త నారా శేషు సత్రంపాడు లో గల అంబికా దేవి ఆలయా విద్యుత్ వినియోగానికి సంబంధించిన సోలార్ సిస్టంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం అంబికాదేవిని కుటుంబ సమేతంగా దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అంబికా రాజా, ఆలయ అర్చకులు, నారా శేషు కుటుంబ సభ్యులకు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మే 25 నుంచి రోహిణి కార్తె

### తీవ్ర ఎండలు.. జాగ్రత్తలు తప్పనిసరి



ప్రజాభూమి ప్రతినిధి – పెదపాడు

తెలుగు రాష్ట్రాల్లో మే నెలలోనే ఎండలు తీవ్రంగా మండిపోతున్నాయి. ఈ నేపథ్యంలో, 2026లో రోహిణి కార్తె మే 25 నుంచి జూన్ 2 వరకు ఉంటుందని, ఈ సమయంలో అధిక వేడి గాలులు, తీవ్రమైన ఎండలు, అగ్నిప్రమాదాలు, ఉక్కపోత ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు మధ్యాహ్నం వేళ బయటకు రావద్దని, డీహైడ్రేషన్ బారిన పడకుండా ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. మట్టికుండ నీళ్లు, మజ్జిగ, పండ్ల రసాలు వంటివి తీసుకోవాలని, వేపుళ్లు, మసాలా పదార్థాలకు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు.

## విద్యార్థిని జయశ్రీని అభినందించిన వైసీపీ నాయకులు



ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు

పాలకొల్లు నియోజకవర్గం యలమంచిలి మండలానికి చెందిన అంబటి జయశ్రీ 10 వ తరగతి లో 592/600 లో ఉత్తీర్ణత చెంది ప్రభుత్వ పాఠశాలల్లో జిల్లా ప్రథమ స్థానంలో వచ్చినందున...జోగాడ ఉమామహేశ్వరరావు నిర్వహిస్తున్న రాహుల్ సామాజిక సేవా సంస్థ ఆద్వర్యంలో శాలువా కప్పి మెమెంటో ఇచ్చి చీర స్వీట్స్ ఇచ్చి జయశ్రీని ఘనంగా సత్కరించారు. అలాగే వైసిపి నాయకులు ఉనికల శ్రీను కూడా జయశ్రీకు శాలువా కప్పి 1000 నగదు బహుమతి అందజేశారు. వైసిపి నాయకులు వీరా మల్లిఖార్జునుడు కూడా నూలు దండ వేసి సరస్వతి దేవిఫోటోను బహూకరించారు. పాలకొల్లు రాహుల్ సామాజిక సేవా సంస్థ వృద్ధాశ్రమంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాలకొల్లు వైసిపి మున్సిపల్ విభాగం అధ్యక్షులు జోగి వెంకటేశ్వరరావు, పూలపల్లి గ్రామ వైసిపి అధ్యక్షులు ఉనికిల శ్రీను, వైసిపి చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు వీరా మల్లిఖార్జునుడు, వైసిపి పట్టణ యువజన విభాగం ఉపాధ్యక్షులు బాలిసాయి, 9వ వార్డు వైసిపి కార్యదర్శి గంగిరెడ్ల ప్రసాద్ తదితరులు పాల్గోన్నారు.

## మంత్రి సుభాష్ ప్రేరణతో సేవా కార్యక్రమాల్లో నిమగ్నం

- జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు
- పల్లిపాలెంలో మూలారెడ్డి జయంతి వేడుకలు
- బిజెపి శ్రేణులు ఆధ్వర్యంలో వస్త్రాలు పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి – కాజులూరు

ప్రజాసేవ చేయడమే పరమార్థంగా భావించాలని రాజకీయ నాయకులకు కొత్త భాష్యం తెలిపిన చేయడమే స్థానిక ఎమ్మెల్యే, కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రేరణతో పలు సేవా కార్యక్రమాల్లో బిజెపి పార్టీ తరపున నిమగ్నమవుతున్నామని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు అన్నారు. ఈ మేరకు శుక్రవారం కాజులూరు మండలం పల్లిపాలెం గ్రామంలో భారతీయ జనతా పార్టీ కాజులూరు మండల శాఖ ఆధ్వర్యంలో దివంగత నల్లమిల్లి మూలారెడ్డి జయంతి పురస్కరించుకుని బిజెపి ఆధ్వర్యంలో కూటమి నాయకులతో కలిసి సేవా కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి మండల బిజెపి అధ్యక్షులు పుణ్యవంతులు శివాజీ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథులుగా పల్లెపాలెం గ్రామ టిడిపి అధ్యక్షులు బి. ఆదినారాయణ ,కోనా జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు హాజరయ్యారు, ఈ కార్యక్రమంలో మహిళలకు చీరలు రవికలు, పురుషులకు పంచెలు కండువాలు వితరణ చేశారు, సేవ ద్వారా ప్రతి కార్యకర్త ప్రజలకి చేరువై తమ తమ పార్టీల్ని బలోపేతం చేసుకోవాలని ఈ సందర్భంగా కూటమి నాయకులు అభిప్రాయపడ్డారు. ముఖ్య అతిథి సలాది వీరబాబు మాట్లా డుతూ ప్రజాసేవ చేయడమే పరమార్థంగా భావించాలని రాజకీయ నాయకులకు కొత్త భాష్యం తెలిపిన తమ స్థానిక శాసనసభ్యులు కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రేరణ వల్లే ఇలాంటి సేవా కార్యక్రమంలో నిమగ్ననమవుతున్నామని అన్నారు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాసరెడ్డి మాట్లా డుతూ, మూలారెడ్డి ఆయన నియోజకవర్గం లో ప్రజలకు అనేక సేవలను అందించారని, అలాంటి వారి స్ఫూర్తిని కొనసాగిస్తూ సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు, ప్రజలకు సేవ చేయడానికే రామచంద్రపురం నియోజవర్గంలో కూటమి నాయకులందరూ పనిచేస్తున్నారని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు రాయపు రెడ్డి భైరవమూర్తి, సొసైటీ డైరెక్టర్ కోటి నాగేశ్వరరావు, తాతపూడి గోపాలరావు, కాలా నరసింహమూర్తి, కాదా బుజ్జి, మండల ప్రధాన కార్యదర్శిలు నిమ్మన రాజేష్, వాసంశెట్టి రామకృష్ణ, ఓబీసీ మోర్చా అధ్యక్షులు జక్కా శ్రీనివాసరావు అధిక సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ఐక్యతతో పార్టీ అభివృద్ధికి పాటుపడాలి : కోనసీమ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు



ప్రజాభూమి ప్రతినిధి – కాజులూరు

ఐక్యమత్యంతో ప్రతి ఒక్కరూ పార్టీ అభివృద్ధికి పాటుపడాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు ఆ పార్టీ కార్యకర్తలు సూచించారు. ఈ మేరకు ప్రతి నెల మొదటి వారం మండల కార్యవర్గ సమావేశం జరుపాన్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, జిల్లా పార్టీ అధ్యక్షులు అడబాల సత్యనారాయణ పిలుపుమేరకు భారతీయ జనతా పార్టీ కాజులూరు మండల కార్యవర్గ సమావేశం మండల కేంద్రమైన కాజులూరులో నిర్వహించారు. మండల అధ్యక్షులు పుణ్యమంతులు శివాజీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల ఇంచార్జ్ సలాది శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబులు హాజరయ్యారు. పార్టీ బలోపేతానికి అన్ని మోర్చాల అధ్యక్షుల్ని నియమిస్తున్నట్లు మండల అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ తెలియజేసారు. అలాగే మన ఊరు మన జెండా అన్ని గ్రామాల్లో ఇప్పటికే చాలా వరకు పూర్తయ్యాయని మిగిలిన గ్రామాలు కూడా బుక్ చేసిన కార్యకర్తలు అందరూ ముందుకు రావాలని చురుగ్గా పనిచేయాలని సూచనలు చేశారు. అలాగే జనతా వారిది కార్యక్రమంలో భాగంగా ప్రతి సోమవారం మీ సమస్యలను మీ గ్రామంలో ఉన్న సమస్యలను తెలియజేస్తే పరిష్కార దిశగా గట్టి ప్రయత్నం చేస్తామని కార్యకర్తలందరూ గ్రామాల్లో ఉన్న సమస్యలను ప్రజల వద్దకు వెళ్లి తెలుసుకొని పరిష్కరించే దిశగా పనిచేయాలని సూచించారు. భారతీయ జనతా పార్టీ ఎదుగుదలకు మండలంలో పార్టీ సూచనలు మేరకు అన్ని కార్యక్రమాలు చేస్తున్నామని ప్రజలు బిజెపి వెంట నరేంద్ర మోడీ వెంట ఉన్నారని కార్యకర్తలందరూ భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి మరింత చురుకుగా పనిచేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు కోరారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు తలాటం అమ్మాజీ, కార్యదర్శి బందారు సత్యనారాయణ, జక్కా శ్రీనివాసు వాసంశెట్టి రామకృష్ణ,నిమ్మన రాజేష్,సాయి పాల్గొన్నారు.

## అమరావతి అభివృద్ధిలో రైతులు భాగస్వాములు కావాలి

### లింగాయపాలెం, ఉద్దండరాయునిపాలెం గ్రామసభల్లో కమిషనర్ వి. విజయరామరాజు

ప్రజాభూమి ప్రతినిధి – అమరావతి

ప్రజారాజధాని అమరావతి నగర నిర్మాణాన్ని వేగవంతం చేసే చర్యల్లో భాగంగా లింగాయపాలెం, ఉద్దండరాయునిపాలెం గ్రామాల్లో శుక్రవారం APCRDA ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. ఈ సభల్లో APCRDA కమిషనర్ వి. విజయరామరాజు ఐఏఎస్ పాల్గొని, భూసమీకరణ, గ్రామకంఠం సమస్యల పరిష్కారంపై రైతులతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రాజధానిలో చేపట్టిన రహదారులు, ఎల్పీఎస్ జోన్ల అభివృద్ధి ప్రాజెక్టుల నిమిత్తం భూసేకరణ నోటిఫికేషన్ విడుదల చేసినప్పటికీ, రైతులు ఇప్పటికీ భూసమీకరణ (ల్యాండ్ పూలింగ్) విధానంలో చేరే అవకాశం ఉందని స్పష్టం చేశారు. భూసేకరణ కంటే భూసమీకరణ ద్వారా రైతులకు మెరుగైన ప్రయోజనాలు చేకూరుతాయని, కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సభలో గ్రామస్తులు ప్రస్తావించిన గ్రామకంఠం సమస్యలపై కమిషనర్ సానుకూలంగా స్పందించారు. గ్రామకంఠం ఇబ్బందులను పరిష్కరించి, రైతులకు ఊరట కలిగించేలా పటిష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్తున్నామని, త్వరలోనే వీటికి శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. రాజధాని నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నందున, అభివృద్ధి ప్రక్రియలో రైతులు అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. అనంతరం వార్షిక కౌలు చెల్లింపుల గురించి ప్రస్తావిస్తూ, 12వ ఏడాది కౌలు జమ చేసే ప్రక్రియ కొనసాగుతోందని, ఆధార్ సీడింగ్ పెండింగ్‌లో ఉన్న రైతులు వెంటనే పూర్తి చేసుకోవాలని సూచించారు. అలాగే రిటర్నబుల్ ప్లాట్లు పొందిన రైతులు తమ రిజిస్ట్రేషన్లను త్వరితగతిన ముగించు కోవాలని కోరారు.

## ప్రజా దర్బార్ ద్వారా ప్రజలకు మరింత దగ్గరగా ప్రభుత్వ పాలన

### కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట

ప్రజా దర్బార్ ద్వారా ప్రభుత్వం ప్రజలకు మరింత దగ్గరగా ఉంటూ, వారి అవసరాలు, సమస్యలు తెలు సుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నా రు. శుక్రవారం ఆత్రేయపురం మండలం వద్దిపర్రులో ఆయన ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు, అర్జీలు స్వీకరించారు. ప్రతి అధికారి బాధ్యతతో, పారదర్శకంగా పనిచేసి ప్రజలకు న్యాయం చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేస్తేనే ప్రజల సమస్యలకు సమగ్ర పరిష్కారం లభిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రజల నుంచి కూడా ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. మొత్తం 25 వినతులు అందాయన్నారు.

## వీధి బాలలకు అండగా ఐసిడిఎస్ ఆశ్రమం



ప్రజాభూమి – కాకినాడ రూరల్

కాకినాడ రూరల్ మండలంలోని కొవ్వూరు గ్రామంలో రోడ్డు పక్కన ఇద్దరు వీధి బాలలు చెత్త సేకరిస్తూ ఉండగా స్థానిక కమ్యూనిటీ సభ్యులు గమనించారు. ఆ పిల్లల తల్లిదండ్రుల ఆచూకీ కోసం ప్రయత్నిస్తూ, వారి సంరక్షణ నిమిత్తం రెండు రోజుల పాటు తమ ఇంట్లో ఉంచి చూసుకున్నారు. అనంతరం పిల్లల తల్లిదండ్రుల వివరాలు తెలియకపోవడంతో చైల్డ్ హెల్ప్ లైన్ 1098కు ఫోన్ చేసి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి.హెచ్. లక్ష్మి ఆదేశాల మేరకు, చైల్డ్ హెల్ప్ లైన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది జె. సత్యనారాయణ మరియు ఆర్. రవికుమార్ కొవ్వూరు గ్రామానికి చేరుకుని, గ్రామ సచివాలయం మహిళా సంరక్షణ కార్యదర్శి సహకారంతో ఆ ఇద్దరు పిల్లలను రెస్క్యూ చేశారు. చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సిబ్బంది పిల్లలను వివరాలు అడగగా, బాలుడు తన పేరు రమేష్ అని, వయస్సు సుమారు 5 సంవత్సరాలు అని తెలిపాడు. బాలిక తన పేరు మరియమ్మ అని, వయస్సు సుమారు 8 సంవత్సరాలు అని తెలిపింది. అయితే పిల్లలు తమ తల్లిదండ్రుల పేర్లు లేదా వారి ఆచూకీ వివరాలు తెలియజేయలేకపోయారు. దీంతో ఆ ఇద్దరు పిల్లలను చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సిబ్బంది చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరుపరిచారు. కమిటీ ఆదేశాల మేరకు బాలికను వన్ స్టాప్ సెంటర్‌లో, బాలుడిని శిశు గృహంలో సంరక్షణ నిమిత్తం తాత్కాలికంగా ఉంచి అవసరమైన వసతి కల్పించారు. ఎవరైనా ఈ పిల్లల తల్లిదండ్రుల ఆచూకీ తెలిసిన పక్షంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098కు ఫోన్ చేసి సమాచారం అందించాలని అధికారులు కోరారు. సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ :8374496614

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జడ్జీలకు స్వాగతం



ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం

రామచంద్రపురం 13వ అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు జడ్జిగా బి హెచ్ వి లక్ష్మీ కుమారి, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు జడ్జిగా బాధ్యతలు చేపట్టిన ఎమ్.వెంకటేశ్వరరావు లకు రామచంద్రపురం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోటిపల్లి లోవరాజు ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ మేరకు శుక్రవారం ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నిజాం శారద, అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వి. నాగేశ్వరరావు నాయక్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కే. తిరుమలరావు, ఏపీపీ రామ తులసి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నీలం మధుసూదన్ రావు, వైస్ ప్రెసిడెంట్ బి. తారకేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ, ఆక్వా వ్యర్థాలతో అద్భుత సంపద సృష్టి

### పశ్చిమ గోదావరి జిల్లా 'సర్క్యులర్ ఎకానమీ బ్లూప్రింట్' ను ప్రశంసించిన సిఎం!

ప్రజాభూమి ప్రతినిధి – అమరావతి

7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేసిన ప్రజెంటేషన్ "సర్క్యులర్ ఎకానమీ బ్లూప్రింట్" అందరి దృష్టినీ విశేషంగా ఆకర్షించింది. వ్యవసాయం, ఆక్వా రంగాల ద్వారా వచ్చే వ్యర్థాలను పర్యావరణానికి ముప్పుగా కాకుండా, అత్యంత విలువైన బయో–ఉత్పత్తులుగా, సంపదగా ఎలా మార్చవచ్చో ఆమె తన ప్రజంటేషన్‌లో కళ్లకు కట్టినట్లు వివరించారు. పశ్చిమ గోదావరి జిల్లా వ్యవసాయం పరంగా ఎంతో సంపన్నమైనదని, 2026 నాటికి తలసరి ఆదాయం రూ. 3.5 లక్షలు దాటబోతోందని, కానీ పారిశ్రామిక రంగం మాత్రం కేవలం 16 శాతం వాటాతో వెనుకబడి ఉందన్న వాస్తవాన్ని ఆమె సభ ముందు ఉంచారు. కేవలం వ్యవసాయంపైనే ఆధారపడకుండా, జిల్లాను



పారిశ్రామికంగా కూడా అభివృద్ధి చేయడానికి ఈ వ్యర్థాల నుంచి సంపద సృష్టించే (వేస్ట్ టు వెల్త్) మోడల్ ఒక గొప్ప పరిష్కారమని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా వరి, ఆక్వా, పశు సంపద, కోకో.. ఈ నాలుగు రంగాల్లో వ్యర్థాలను ఎలా వాడుకుంటున్నారో కలెక్టర్ నాగరాణి సవివరంగా వెల్లడించారు. వరిని కేవలం ఆహార పంటగానే కాకుండా పారిశ్రామిక ముడిసరుకుగా భావిస్తున్నామని, వరి పొట్టు నుంచి విద్యుత్ మరియు సిలికా జెల్, తవుడు నుంచి రైస్ బ్రాన్ ఆయిల్, అలాగే నూకలు మరియు గడ్డి నుంచి ఇథనాల్ తయారు చేసేలా అడుగులు వేస్తున్నామని తెలిపారు. ఇక ఆక్వా రంగంలో రోజూ దాదాపు 30 నుంచి 40 టన్నుల వరకు వృథాగా పోతున్న చేపలు, రొయ్యల వ్యర్థాలతో (పొలుసులు, చర్మం తదితర) విలువైన ఉత్పత్తులు తయారు చేయడం ద్వారా, ప్రస్తుతం ఉన్న 10 కోట్ల రూపాయల ఎగుమతులను ఏకంగా 50 కోట్ల రూపాయలకు (400 శాతం వృద్ధి) పెంచే అవకాశం ఉందన్నారు. పశువుల పేడ ద్వారా బయోగ్యాస్ తయారు చేసి వంటగ్యాస్ కష్టాలు తీర్చడంతో పాటు, నాణ్యమైన సేంద్రియ ఎరువులు అందించేందుకు రాబోయే రెండేళ్లలో జిల్లాలో 40 వేల బయోగ్యాస్ ప్లాంట్లను ఏర్పాటు చేయబోతున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. వ్యర్థాల నిర్వహణతో పాటు స్థానికంగా మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నామని చెబుతూ, కోకో పంట ద్వారా డ్వాక్రా మహిళలు సొంతంగా తయారు చేస్తున్న చాక్లెట్ బ్రాండ్లను కలెక్టర్ సభకు పరిచయం చేశారు. తాడేపల్లిగూడెం మండల సమాఖ్య ఆధ్వర్యంలో తయారవుతున్న "చోకో టేల్స్", ఉండి మండలం మహదేవపట్నం గ్రామంలో తయారవుతున్న "ది స్లో బీన్" చాక్లెట్లు ఎంతో నాణ్యతతో ఏడాదికి లక్షల్లో టర్నోవర్ సాధిస్తున్నాయని, ప్రభుత్వ కార్యక్రమాల్లో కూడా వీటినే వాడాలని ఆమె సూచించారు. ఈ సర్క్యులర్ ఎకానమీ విధానాలకు క్షేత్రస్థాయిలో అద్భుతమైన స్పందన వస్తోందని, ఇటీవల భీమవరంలో నిర్వహించిన సదస్సులో 500 మందికి పైగా మిల్లర్లు, స్థానిక ప్రతినిధులు ముందుకు వచ్చి దాదాపు రూ. 60 కోట్ల పెట్టుబడులు పెట్టడానికి సిద్ధమయ్యారని ఆమె వివరించారు. పారిశ్రామిక అభివృద్ధి కోసం కేవలం ఒకే చోట కాకుండా వికేంద్రీకరణ పద్ధతిలో తణుకు, తాడేపల్లిగూడెం, భీమవరం నియోజకవర్గాల్లో భూసమీకరణ ద్వారా మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేస్తున్నామని కలెక్టర్ వివరించారు. కేవలం వ్యవసాయ ఉత్పత్తులను పండించే జిల్లాగా మిగిలిపోకుండా, వ్యర్థాల్లేని (జీరో–వేస్ట్) పారిశ్రామిక కేంద్రంగా పశ్చిమ గోదావరి జిల్లా మారుతోందని, ఈ అద్భుత మైన బ్లూప్రింట్ భవిష్యత్తులో దేశానికే ఒక ఆదర్శ నమూనాగా నిలుస్తుందని నాగరాణి తెలిపారు.

ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

శనివారం 09 మే 2026

## మహిళల ఉపాధి అవకాశాల కోసం ప్రత్యేక జాబ్ మేళా




ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ అంతర్జాతీయ సంస్థ ఎఫ్ ఓ ఎక్స్ సి ఓ ఎన్ ఎన్ వారు మహిళల ఉపాధి అవకాశాల కోసం ప్రత్యేక జాబ్ మేళా నిర్వహించబడుతోంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు చెందిన మహిళలకు స్థిరమైన ఉద్యోగ అవకాశాలు కల్పించడం, ఆర్థికంగా స్వావలంబన సాధించే దిశగా ప్రోత్సహించడం ఈ జాబ్ మేళా ప్రధాన ఉద్దేశ్యం. 10వ తరగతి, ఇంటర్, ఐటిఐ అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు. ఉద్యోగ వివరాలు: పదవి: అసెంబ్లీ ఆపరేటర్ / క్వాలిటీ అసోసియేట్, పని స్థలం: దేవనహళ్లి, కె ఐ ఏ డి బి, బెంగళూరు, పని విధానం: షిఫ్ట్ బేసిస్ (ఏ బి సి) షిఫ్టులు జీతం, ప్రయోజనాలు, గ్రాస్ జీతం: ?15,795/-, అటెండెన్స్ బోనస్: ?750/-, ఫిట్ అలవెన్స్: ?1,100/- నెలకు ఎంపికైన అభ్యర్థులకు ఉచిత బస్సు సౌకర్యం, 3 పూటల భోజన సదుపాయం, ఈపీఎఫ్, ఈ ఎస్ ఐ సి, సురక్షితమైన పని వాతావరణం కల్పించబడుతుంది. తేదీ: 13-05-2026 సమయం: ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు

## ప్రతిభా పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

షహీద్ టిప్పు సుల్తాన్ ప్రతిభా పురస్కారాలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ముస్లిం విద్యార్థులకు ఉత్తమ విద్యా ప్రతిభా పురస్కారాలను అందజేయడం జరుగుతుందని అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు కల్లూరు మొహమ్మద్ ఉమర్ ఫారూఖ్ ఖాన్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ, అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్, ముస్లిం జేపీసీ ఆధ్వర్యంలో షహీద్ టిప్పు సుల్తాన్ ఉత్తమ విద్యా ప్రతిభా పురస్కారాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్, పదవ తరగతి, నీట్, జేఈఈలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ముస్లిం విద్యార్థులకు ఈ పురస్కారాలు అందజేయడం జరుగుతుందన్నారు. ముస్లిం సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులు ఈ విద్యా సంవత్సరంలో 2025-26 ప్రతిభ కనబరిచి ఉండాలన్నారు. అర్హత కలిగిన ఆసక్తి ఉన్న విద్యార్థులు శనివారం లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇంటర్మీడియట్ లో 850 మార్కులు ఆపైన సాధించిన ప్రభుత్వ, ప్రైవేటు కళాశాల విద్యార్థులు, పదవ తరగతిలో ప్రభుత్వ పాఠశాలల్లో 500, ప్రైవేటు పాఠశాలల్లో 500 మార్కులపై సాధించిన విద్యార్థులు అర్హులన్నారు. దరఖాస్తుతో పాటు ఆన్ లైన్ మార్కుల జాబితా, కుల ధ్రువీకరణపత్రం, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, జెరాక్స్ ప్రతులతో, ఫోన్ నెంబర్ తో సహా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## అన్నదానం ఎంతో మిన్న

### -వేసవి బడి విద్యార్థులకు అన్నదానం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

అన్ని దానాల్లోకెల్లా అన్నదానం ఎంతో పవిత్రమైందని వక్తలు పేర్కొన్నారు. హిందూపురం పట్టణం త్యాగరాజ నగర్ లో ఉన్న మార్గదర్శి విద్యానికేతన్ పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న ఉచిత వేసవిబడి విద్యార్థులకు శుక్రవారం దాతల సహకారంతో అన్నదానం నిర్వహించారు. రాజ్యలక్ష్మి ఫ్లవర్ డెకరేషన్ నిర్వాహకులు నాగరత్న, మోహన్ కుమార్ దంపతుల సౌజన్యంతో నిర్వహిస్తున్న వేసవిబడి విద్యార్థులకు స్థానిక పెయింటింగ్ వ్యాపారస్థులు దాతలు ధూళిపేట శకుంతలమ్మ, నాగరాజ గుప్త అన్నదానం చేశారు. ఈ సందర్భంగా మాళప్ప మాట్లాడుతూ, అన్నదానం అత్యంత శ్రేష్ఠమైనదని, మహా పుణ్య ప్రదమైనదని పేర్కొన్నారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం అంటే ప్రాణదానం చేయడమేనన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని, దానాల్లోకెల్లా అన్నదానమే మిన్న అని తెలిపారు. ఇది గత కర్మలను తొలగించి, ఆధ్యాత్మికతకు సానుకూలతను కలిగిస్తుందనే నమ్మకము అన్నదాతలలో కలిగిస్తుందని చెప్పారు. అన్నదానం, విద్యాదానం రెండూ ఎంతో పవిత్రమని వివరించారు. విద్యార్థులకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ యోగ టీచర్ శ్రీనివాసరెడ్డి, కరాటే మాస్టర్ రామచంద్ర శిష్యురాలు మాస్టర్ సిరి, యువ సినీ డైరెక్టర్ డాన్స్ మాస్టర్ సాయి ద్వారా యోగా, కరాటే, డ్యాన్స్ తరగతులు కొనసాగుతున్నాయని తెలిపారు. అనంతరం కంప్యూటర్, డ్రాయింగ్, సంగీతం తరగతులు విద్యార్థులకు శిక్షణ ప్రారంభిస్తామని చెప్పారు. ఈ సదవకాశాన్ని 6-14 ఏళ్ళ చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులను నిర్వాహకులు కే.మాళప్ప కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే.సాయికళ, మమత, సిరి, సాయి, కుమారి, సమీరా విద్యార్థులు పాల్గొన్నారు.

## హనుమాన్ శోభాయాత్రను జయప్రదం చేయండి

### -గోడ పత్రికలు విడుదల చేసిన హిందూ సురక్ష సేవా సమితి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలో ఈ నెల 12వ తేదీ మంగళవారం జరిగే హనుమాన్ జయంతి శోభాయాత్ర జయప్రదం చేయాలని హిందూ సురక్ష సేవా సమితి సభ్యులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక ప్రెస్ క్లబ్ లో శుక్రవారం హిందూ సురక్ష సేవా సమితి సభ్యులు వైటిపి శ్రీనివాసులు, చారుకీర్తి, మాజీ మున్సిపల్ చైర్మన్ బిఎస్ విద్యాసాగర్, రమేష్ రెడ్డి. నిమ్మకాయలు రాము, టైలర్ బాబు, నాగరాజు భాగ్యలక్ష్మిలు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 12 న ఉదయం 11 గంటలకు సూగూరు ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడ నుండి హనుమాన్ శోభాయాత్ర ప్రారంభమవుతుందన్నారు.ఆంజనేయ స్వామి దేవాలయం నుండి వాల్మీకి సర్కిల్, పొట్టి శ్రీరాములు సర్కిల్, మెయిన్ బజార్, గాంధీ సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, సద్భావన సర్కిల్, తెలుగు తల్లి విగ్రహం సర్కిల్ మీదుగా చౌడేశ్వరి కాలనీలో ఉన్న ఆంజనేయస్వామి దేవాలయం శోభాయాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి హిందువు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. అనంతరం శోభాయాత్రకు సంబంధించిన గోడ పత్రికలు, కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ సురక్షా సమితి కార్యకర్తలు పాల్గొన్నారు.




## రుణాలు అందేనా....!! - ఆర్భాటంగా ప్రకటనలు

- ఎస్సీ, బిసి, కాపు కార్పొరేషన్ రుణాల మంజూరుపై అయోమయం
- ఏడాది క్రితం దరఖాస్తుల స్వీకరణ -ఉపాధి కోసం వేలాది మంది ఎదురు చూపు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

సంక్షేమం...అభివృద్ధి తమకు రెండు కళ్లు... గత వైసిపి ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ, ఎస్టి, బిసి, కాపు, మైనార్టీ కింద ఋణాలను మంజూరు చేసి అర్హులైన యువతీ, యువకులకు ఋణాలను మంజూరు చేసి ఉపాధి కల్పిస్తామంటూ ఎన్నికల ప్రచారంలో ఊదరగొట్టారు. ఆర్థిక సంవత్సరానికి ముందే నోటిఫికేషన్ ఇవ్వడంతో పాటు ఇంటర్వ్యూలు నిర్వహించి చేతులు దులుపుకున్నారు. ఇప్పటి వరకు సబ్సిడి రుణాలను మాత్రం మంజూరు చేయలేదు. ప్రభుత్వం ఎస్సీ, బిసి, కాపు కార్పొరేషన్ రుణాలపై వ్యవహరిస్తున్న తీరు దరఖాస్తుదారుల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కార్పొరేషన్ రుణం మంజూరైతే ఉపాధి దొరుకుతుందని ఎదురుచూస్తున్న వేలాది మంది పరిస్థితి అగమ్యగోచరంగా తయారయింది. గత వైసిపి ప్రభుత్వం కార్పొరేషన్ రుణాలు ఇవ్వకుండా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బిసి, కాపు సామాజిక తరగతులను మోసం చేసిందంటూ కూటమి నేతలు ఎన్నికల్లో విమర్శలు గుప్పించారు. తాము అధికారంలోకి వస్తే కార్పొరేషన్ రుణాలు పునరుద్దరిస్తామని కూటమి నేతలు ఎన్నికల్లో హామీ ఇచ్చారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో బిసి, కాపు కార్పొరేషన్ రుణాలకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేశారు. దీంతో ఒక్క హిందూపురం పురపాలక సంఘంలో వివిధ కార్పొరేషన్ల ద్వారా 146 యూనిట్లు మంజూరు చేయగా 1355 మంది నిరుద్యోగులు రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో బీసీ కార్పొరేషన్ కు 120 యూనిట్లకు గాను 1133 దరఖాస్తులు, కాపు కార్పొరేషన్ కింద 11 యూనిట్లకు గాను 149 దరఖాస్తులు, ఈ బీసీ కింద 9 యూనిట్లకు 73 దరఖాస్తులు అందాయి. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఫిబ్రవరి 20వ తేదిన పురపాలక సంఘ కార్యాలయం ఆవరణలో బ్యాంకర్లు ఇంటర్వ్యూలు నిర్వహించారు. అదే విధంగా అనంతపురం, శ్రీ సత్య సాయి జిల్లాల్లో బిసి కార్పొరేషన్ కింద దాదాపు 3,600 యూనిట్లు, కాపు కార్పొరేషన్ కింద దాదాపు 1,387 యూనిట్లు, ఈడబ్ల్యూ ఎస్ కోటా కింద దాదాపు 215 యూనిట్లు మంజూరు చేసినట్లు ప్రకటనలు సైతం ఇచ్చారు. దరఖాస్తుల స్వీకరణ సైతం చేపట్టారు. దాదాపు 25 వేలకుపైగా దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తేల్చారు. దరఖాస్తుదారులకు పురపాలక సంఘ కార్యాలయాల్లో, మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో బ్యాంక్ అధికారులతో కలిసి అధికారులు ఇంటర్వ్యూ ప్రక్రియ సైతం పూర్తి చేశారు. ఇంకేముంది కార్పొరేషన్ రుణం వచ్చేసినట్లే అని అంతా అనుకున్నారు. అదే సమయంలో ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు నోటిఫికేషన్ ఇచ్చారు. గత సంవత్సరం మే 10వ తేదీ నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించారు. దాదాపు మూడు వేల దరఖాస్తులు వరకు వచ్చినట్లు లెక్కలు వేశారు. ఏం జరిగిందో, ఏమో తెలీదు హఠాత్తుగా కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తుల స్వీకరణను ప్రభుత్వం నిలిపివేసింది. ఎందుకు నిలిపివేశారో కారణాలు సైతం చెప్పలేదు. సాంకేతిక కారణాల వల్ల నిలిపివేసినట్లు చెబుతూ మసిపూసి మారేడు కాయ చేస్తున్న పరిస్థితి ఉంది. కార్పొరేషన్ రుణాల ప్రక్రియను నిలిపివేసి దాదాపు 6 నెలలు కావస్తోంది. ఇప్పటికీ ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందనా లేకుండా పోయింది.



**ఋణాలు మంజూరుపై అనుమానాలు**

గత వైసిపి ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో ఒక్క కార్పొరేషన్ రుణమూ ఇవ్వలేదు. ఎస్సీ, బిసి, కాపులకు అందిన సంక్షేమ పథకాల సొమ్మును లెక్కలు చెబుతూ మభ్యపెట్టేందుకు ప్రయత్నించింది. దీంతో ఆయా సామాజిక తరగతుల నుంచి వైసిపి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. కార్పొరేషన్ రుణాలపై సోషల్ మీడియాలో పెద్దఎత్తున విమర్శలు సైతం వెల్లువెత్తాయి. 2019కు ముందు పాలించిన ప్రభుత్వాలు కార్పొరేషన్ రుణాలకు పెద్దపీట వేస్తూ వచ్చాయి. దీంతో ఎన్నో కుటుంబాలు వ్యాపారాలకు సంబంధించిన యూనిట్లు ఏర్పాటు చేసుకుని ఉపాధి పొందాయి. ఇన్నోవా కార్లు వంటివి సైతం కార్పొరేషన్ రుణాల కింద మంజూరు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మళ్లీ కార్పొరేషన్ రుణాలపై అంతా ఆశలు పెట్టుకున్నారు. నోటిఫికేషన్ ఇచ్చినట్లే ఇచ్చి ప్రభుత్వం నిలిపివేసింది. సబ్సిడీపై కార్పొరేషన్ రుణం వస్తే యూనిట్ ఏర్పాటు చేసుకుని ఉపాధి పొందవచ్చునని వేలాది మంది కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నప్పటికీ కార్పొరేషన్ రుణాల వ్యవహారం ముందుకు సాగని పరిస్థితి ఉంది. కార్పొరేషన్ రుణాలపై ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకుని మంజూరు చేయాలని వేలాది మంది కోరుతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఎస్సీ, బిసి, కాపు సామాజిక తరగతుల్లోని యువతకు న్యాయం చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటుందో, లేదో వేచిచూడాలి.

## అధిక ధరలకు మద్యం విక్రయిస్తే కఠినచర్యలు

### -పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి -ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య



ప్రజాభూమి, హిందూపురం టౌన్

మద్యం దుకాణాల్లో అధిక ధరలకు మద్యం విక్రయాలను కొనసాగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్, ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, ఎన్ ఫోర్స్ మెంట్ విభాగం అసిస్టెంట్ కమిషనర్ ఎస్.కె.డి.వి ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ లో పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ, పెండింగ్ కేసులను, మద్యం అక్రమ రవాణా కేసులలో పట్టుబడిన వాహనాలు త్వరగా పరిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా మద్యం దుకాణాల్లో మద్యం ఎం.ఆర్.పి ధరలకే విక్రయించేలా చూడాలన్నారు. బెల్టు దుకాణాలపై కేసులు నమోదు చేయాలని పేర్కొన్నారు. అలాగే కల్లు దుకాణాల నుండి కల్లు శాంపిల్స్ సేకరించి చిత్తూరు కెమికల్ ల్యాబ్ కు పంపించాలని, కల్తీకల్లు అరికట్టేలా కల్లు అమ్మకదారులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. కల్తీకల్లు విక్రయదారులపై పిడి యాక్ట్ నమోదు చేయాలని, కర్ణాటక రాష్ట్ర మద్యం అక్రమ రవాణా దారులపై కేసులు నమోదు చేసి, పాత ముద్దాయిలు, అనుమానితులను బైండోవర్ చేయాలని ఆదేశించారు. రెండు అంతకుమించి ఒక వ్యక్తి మీద కేసులు నమోదైతే పీడీ యాక్ట్ నమోదు చేయాలని, ఎక్కువ కేసులు కల్గిన ఉన్న వ్యక్తుల మీద జిల్లా బహిష్కరణ చర్యలు చేపట్టాలని తెలిపారు. పరారీలో ఉన్న ముద్దాయిలను అరెస్ట్ చేయాలని ఆదేశించారు. ఇతర రాష్ట్ర మద్యం మపై గట్టి నిఘా ఉంచి కేసులు నమోదు చేయాలని సూచించారు. కాగా హిందూపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఉన్న రూరల్ మండలం బెంగళూరు జాతీయ రహదారి తూమకుంట చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తదానంతరం వాహనాలు తనిఖీ నిర్వహించి, సిబ్బందికి వాహనాలు క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, కర్ణాటక రాష్ట్ర అక్రమ మద్యం రవాణా అరికట్టాలని చెక్ పోస్ట్ నందు విధులకు హాజరు ఉండి, సక్రమంగా విధుల నిర్వహించాలని ఆదేశించారు. రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ సీఐ హరికృష్ణ, స్థానిక ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి నడిబొడ్డున అంతర్జాతీయ ఆతిథ్యం..రాజధానిలో గ్లోబల్ వైబ్స్

### అమరావతిని గ్లోబల్ సిటీగా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం: మంత్రి కందుల దుర్గేష్



ప్రజాభూమి, అమరావతి,

నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో పర్యాటక, పారిశ్రామిక రంగాలు సరికొత్త పుంతలు తొక్కుతున్నాయి. కృష్ణా తీరానికి సమీపంలో రాజధాని నడిబొడ్డున ప్రతిష్టాత్మక 'కోర్టుయార్డ్ బై మారియట్' హోటల్ ప్రాజెక్టుకు శుక్రవారం ఘనంగా భూమి పూజ నిర్వహించారు. సదరన్ గ్లోబ్ హోటల్స్ ఒ రిసార్ట్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో పర్యాటక మంత్రి కందుల దుర్గేష్, పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ "ప్రజా రాజధాని అమరావతిలో అంతర్జాతీయ బ్రాండ్ అయిన 'మారియట్' హోటల్ శంకుస్థాపన జరగడం శుభపరిణామం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ ప్రకారం అమరావతిని గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దుతున్న క్రమంలో ఇటువంటి భారీ ప్రాజెక్టులు పర్యాటక రంగానికి వెన్నెముకగా నిలుస్తాయి.మారియట్ గ్రూప్ ప్రమాణాలకు అనుగుణంగా 175 రూమ్స్, విశాలమైన స్విమ్మింగ్ పూల్, బ్యాంకెట్ హాల్, బిజినెస్ లాంజ్, మల్టీ కుజీన్ రెస్టారెంట్ తదితర సకల హంగులతో రాజధానికి వచ్చే అంతర్జాతీయ పర్యాటకులకు, వ్యాపారవేత్తలకు ఇది అత్యున్నత స్థాయి వసతిని కల్పిస్తుంది" అని పేర్కొన్నారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం లింగాయపాలెంలోని ఏపీ సీఆర్డీయే కార్యాలయం ఎదురుగా నిర్మితమవుతున్న ఈ హోటల్ 2028 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని హోటల్ ప్రతినిధులు వెల్లడించారు. అమరావతి లాంటి అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో తాము ఈ హోటల్ నిర్మిస్తుండటం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. సదరన్ ట్రావెల్స్, గ్లోబ్ సివిల్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్, డెల్టా ప్యూర్ కంపెనీలు ఈ ప్రాజెక్టులో కీలక భాగస్వాములుగా వ్యవహరిస్తున్నాయి. రాజధాని ప్రాంతంలో అంతర్జాతీయ స్థాయి ఆతిథ్య రంగానికి ఈ ప్రాజెక్ట్ ఒక చిరునామాగా మారుతుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## రాష్ట్రంలో కొత్తగా 12 డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు

### ప్రైవేట్ ఏజెన్సీకి టెండర్ ద్వారా నిర్వహణ భాద్యతలు -వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రజాభూమి, అమరావతి,

రాష్ట్రంలో కొత్తగా 12 డయాలసిస్ కేంద్రాలు (రక్త శుద్ధి) ఏర్పాటు కాబోతున్నాయి. టెండర్ ద్వారా ఎంపికచేసిన సంస్థ 3 నెలల్లోగా ఈ కేంద్రాల నిర్వహణ బాధ్యతల్ని చేపట్టనుంది. ప్రైమ్ మినిస్టర్ నేషనల్ డయాలసిస్ ప్రోగ్రాం' కింద రాష్ట్రంలోని సెకండరీ ఆసుపత్రు ల్లో (జిల్లా, ప్రాంతీయ, సామాజిక) 61 కేంద్రాలు నడుస్తున్నాయి. వీటికి అదనంగా ఈ 12 కేంద్రాలు వస్తున్నాయి. అదనపు కేంద్రాలతో కలిపి మొత్తం 73 అందుబాటులో ఉంటాయి. కొత్త కేంద్రాల రాకతో దూర ప్రాంతాలకు వెళ్లి రక్త శుద్ధి చేయించుకునే రోగులకు అవస్థలు తగ్గుతాయి. ఈ సేవలు పూర్తిగా ఉచితం. ఈ కేంద్రాల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వశిఐదేళ్లకు కలిపి సుమారు రూ. 30 కోట్ల వరకు ఖర్చు పెడుతుంది.ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల్లో డయాలసిస్ చేయించుకోవాలంటే ఒక్కొక్క సెషన్ కు కనీసం రూ.3,000 నుంచి రూ.4,000 వరకు వ్యయమవుతుంది. ఒక్కొక్కరికి నెలకు నాలుగైదుసార్లు రక్త శుద్ధి చేయాల్సి ఉంటుంది. గత వైకాపా (2019-2024) పాలనలో 19 కేంద్రాలు ఏర్పాటయ్యాయి. కూటమి ప్రభుత్వంలో ఇప్పటివరకు 12 కేంద్రాలు కొత్తగా ఏర్పడ్డాయి. వీటికి అదనంగా ఈ 12 కేంద్రాలు రాబోతున్నాయని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ నేడొక ప్రకటనలో వెల్లడించారు. 23 నెలల్లో 24 కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని, కూటమి ప్రభుత్వం రోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తోందని ఆయన తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం , చిత్తూరు జిల్లా పీలేరు, వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు ఏరియా ఆసుపత్రుల్లో ఈ కేంద్రాలు ఏర్పాటుకాబోతున్నాయి. అలాగే..నెల్లూరు జిల్లా వెంకటగిరి, ప్రకాశం జిల్లా అద్దంకి, నంద్యాల జిల్లా సున్నిపెంట, తిరుపతి జిల్లా రైల్వే కోడూరు, ప్రకాశం జిల్లా కొండేపి, తూర్పుగోదావరి జిల్లా కోవూరు, కడప జిల్లా మైదుకూరు, ఎన్టీఆర్ జిల్లా నందిగామ, పల్నాడు జిల్లా వినుకొండ సామాజిక ఆసుపత్రుల్లో ఈ కేంద్రాలు వస్తున్నాయి. ఒక్కో కేంద్రంలో రక్త శుద్ధి నిర్వహణ కోసం 5 చొప్పున మెషిన్లు సమకూరుస్తారు. ఒక్కొక్క కేంద్రంలో సుమారు రూ.85 లక్షలు విలువచేసే రక్త శుద్ధి యంత్రాలు/పరికరాలను సమకూరుస్తారు. వీటివల్ల 1,500 మంది రోగులకు ప్రయోజనం చేకూరుతుంది. ఇవికాకుండా.. ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ కింద 186 అనుబంధ ఆసుపత్రుల్లోని కేంద్రాల్లో కిడ్నీ బాధితులు ఉచితంగా డయాలసిస్ సేవలు పొందుతున్నారు. పీఎంఎన్డీపీ, ఎన్టీఆర్ వైద్యా సేవా ట్రస్ట్ కింద కలిపి కిడ్నీ రోగుల కోసం ప్రతి ఏటా సుమారు రూ.165 కోట్ల వరకు కూటమి ప్రభుత్వం ఖర్చుపెడుతోంది. దీర్ఘకాలంపాటు డయాలసిస్ అవసరమైన వారి ప్రాణాలు ఈ కేంద్రాల ద్వారా నిలబడుతున్నాయి.

## పరిశుభ్రతకు విఘాతం కలిగిస్తే కఠినచర్యలు

### -మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణ పరిశుభ్రతకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ, హిందూపురం పట్టణంలోని ప్రధాన రహదారుల్లో ఉన్న డివైడర్లపై పోస్టర్లు, బ్యానర్లను అతికించడం నిషేధించడం జరిగిందన్నారు. అలా ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకోవడంతో పాటు డివైడర్ లపై ఉమ్మినా చర్యలు తప్పవన్నారు. ప్రధాన రహదారుల్లో ఉన్న డివైడర్లపై నిరంతరం సీసీ కెమెరాలు నిఘా ఉంటుందన్నారు. పట్టణ పరిశుభ్రత, అందాన్ని కాపాడేందుకు అందరూ సహకరించాలన్నారు. పట్టణ అందాన్ని కాపాడటంలో విఘాతం కల్పిస్తే మున్సిపల్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉంటుందని ఆయన తెలిపారు.

# ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7

శనివారం 09 మే 2026


# పీలేరు నియోజకవర్గ ఆలయాల అభివృద్ధికి రూ. 6.78 కోట్లు

## ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి చొరవకు దేవాదాయ శాఖ కృతజ్ఞతలు

ప్రజాభూమి:పీలేరు

నగిరిపల్లి, పీలేరు నియోజకవర్గంలోని ప్రాచీన ఆలయాల పునరుద్ధరణకు సర్వ శ్రేయోనిధుల నుంచి రూ. 6,78,50,000/- నిధులు మంజూరయ్యాయి. ఈ నిధుల మంజూరుకు విశేష కృషి చేసిన పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి గారిని నగిరిపల్లిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో పీలేరు నియోజకవర్గ దేవాదాయ శాఖ ఈవో మంజుల ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.



ప్రభుత్వం నుంచి మంజూరైన నిధుల వివరాలు:

- పీలేరు మండలం దొడ్డిపల్లి: శ్రీ చెన్నకేశ్వర స్వామి ఆలయం - రూ. 63,50,000/-
- అన్నంగి వారి పల్లె: శ్రీ మాతమ్మ ఆలయం - రూ. 75,00,000/-
- వాయల్పాడు మండలం చింతపర్తి: గుంటి వీర గంగమ్మ ఆలయం - రూ. 1,00,00,000/-
- మంజూరు: శ్రీ సోమేశ్వర స్వామి ఆలయం - రూ. 1,00,00,000/-
- గుర్రంకొండ మండలం చెర్లోపల్లి: రెడ్డమ్మ దేవత ఆలయం - రూ. 2,20,00,000/-
- కలికిరి మండలం గుండ్లూరు: శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం - రూ. 1,20,00,000/-

ఈ సందర్భంగా ఈవో మంజుల మాట్లాడుతూ "నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి గారు ప్రత్యేక చొరవ తీసుకుని సర్వ శ్రేయోనిధుల నుంచి భారీగా నిధులు మంజూరు చేయించారు. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ఆలయాలు ఇప్పుడు నూతన శోభ సంతరించుకోనున్నాయి. ఇది భక్తులకు శుభవార్త. ఎమ్మెల్యే గారి కృషి వల్లే ఇది సాధ్యమైంది" అని కొనియాడారు. ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి స్పందిస్తూ "మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలిచే ఆలయాల అభివృద్ధి మనందరి బాధ్యత. ప్రభుత్వ సహకారంతో నియోజకవర్గంలోని అన్ని ఆలయాలను దశలవారీగా అభివృద్ధి చేస్తాం. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఈసీ గ్రూపు కాలేజ్ టాపర్ వీణాధరి ని సత్కరించిన శ్రీమేధ యాజమాన్యం

ప్రజాభూమి : పీలేరు:



పీలేరు పట్టణంలోని శ్రీమేధ జూనియర్ కళాశాల సిఈసి గ్రూపు టాపర్ నవరసాల వీణాధరి ని కళాశాల యాసమాన్యం ఘ నంగా సన్మానించి సత్కరించింది. ఇటీవల విడుదలైన 2025 - 26 విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో స్థానిక కామాటంవారిపల్లికి చెందిన నవరసాల పశుపతినాథ్, లీలారాణి దంపతుల కుమార్తె నవరసాల వీణాధరి ఇంటర్ సిఈసి గ్రూపులో 941/1000 మార్కులు సాధించి కాలేజీ టాపర్ గా నిలిచింది. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక శ్రీ మేధ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ లోకేష్ బాబు టాపర్ విద్యార్థినిని శాలువా, జ్ఞాపికతో ఘనంగా సన్మానించి సత్కరించి, మరింత ప్రోత్సాహాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మేధా కళాశాల ప్రిన్సిపాల్ లోకేష్ బాబుతో పాటు అధ్యాపక బృందం, సిబ్బంది పాల్గొన్నారు

# అచ్చవెళ్లి శ్రీ గంగమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల మండలం, అచ్చవెళ్లి గ్రామంలో వెలసిన భక్తుల ఇలవేల్పు శ్రీ గంగమ్మ తల్లిని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు.గ్రామ పర్యటన లో భాగంగా అమ్మవారి ఆలయానికి చేరుకున్న ఆయనకు, ఆలయ అర్చకులు , గ్రామస్థులు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు.లోకకల్యాణం కోరుతూ, నియోజ కవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారో గ్యాలతో వర్ధిల్లాలని ఆ తల్లిని ప్రార్థించినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కడప డిసి ఎం ఎస్ చైర్మన్ వై. జయప్రకాష్ నారాయణ బాబు , బొజ్జా మైసూరారెడ్డి ,తాళ్ళపల్లి వెంకటేశ్వర రెడ్డి , మల్లెల శీను తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల పెళ్లిళ్లకు ఫంక్షన్లకు డీజే, బ్యాండ్, నిషేధం -ముస్లిం మత పెద్దలు

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల నియోజకవర్గంలో ముస్లిం సోదరులు నిర్వహించుకునే ఫంక్షన్లకు, పెళ్లిళ్లకు డీజే, బ్యాండు వాయిద్యాలు, పటాకులు నిషేధించినట్లు పులివెందుల జివెహ్మా దారులు,మతవల్లీలు, ఖాజీలు, ఉలమా వ అఇ మ్మ కమిటీ సభ్యులు శుక్రవారం నిర్ణయించారు. ఈ సందర్భంగా శుక్రవారం పులివెందుల పట్టణంలోని మెయిన్ బజార్లో ఉన్న మసీదులో వారు విలేకరులతో మాట్లాడుతూ కాలుష్యరహితం గా జరుపుకోవడానికి ,ఆడ పిల్ల వారికి అనవసరమైన ఖర్చులు తగ్గించాలని ఉద్దేశము తో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని వారు తెలిపారు.అదే విధము గా షుక్రానా రస్క్ కూడా చేయరాదు అని నిర్ణయించడం జరిగిందన్నారు. ఇందుకు వ్యతిరేకించిన ఎడల ఖాజీలు నికాహ్ చదివించడానికి రారని నిర్ణయం తీసుకోవడము జరిగినది తెలిపారు.ఈ నిర్ణయం 08-05-2026 నుండి అమలు అవుతుంది అని తెలిపారు. ఇందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని వారు కోరారు.

# రైతు ముంగిటకే రెవెన్యూ సేవలు బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రవీంద్రారెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



ప్రభుత్వ ఆదేశాల మేరకు కాసినాయన మండలం గంగనపల్లె గ్రామంలో తహశీల్దార్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో 'ఒక నెల - ఒక గ్రామం - నాలుగు పర్యటనలు' అనే వినూత్న కార్యక్రమం నిర్వహించారు. ఈ భూ సమస్యల పరిష్కార వేదికలో రైతుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి హాజరయ్యారు. గ్రామస్తుల నుంచి, రైతుల నుంచి వినతులను స్వయంగా స్వీకరించిన ఆయన, ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి సత్వర పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. అనంతరం రవీంద్రారెడ్డి మాట్లాడుతూ.. "రాష్ట్రంలో భూ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రధాన లక్ష్యం అన్నారు.ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని తీసుకువచ్చిందన్నారు.అధికారులు నేరుగా గ్రామాలకే వచ్చి సమస్యలను పరిష్కరించడం వల్ల రైతులకు సమయం, శ్రమ ఆదా అవుతాయి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అమర్నాథ్ రెడ్డి, విఆర్ఓ శ్రీనివాసులు, సర్వేర్, స్థానిక టిడిపి నాయకులు కృష్ణారెడ్డి, రోసి రెడ్డి, పీరవలి, అల్లా ప్రకాష్,క్రిష్ణయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఒడుగుల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల నియోజకవర్గంలోని ముస్లిం సోదరుల పిల్లలకు ఉచిత బడుగుల కార్యక్రమాన్ని ఈనెల 13వ తేదీ శ్రీరామ హాల్ రోడ్డు సమీపంలో ఉన్న పాత ఈద్గాలో నిర్వహిస్తున్నట్లు అబ్దుల్ రహీం మౌలానా,వలి హాజీ సబ్,ఫక్రుద్దీన్ మౌలానా, అబ్దుల్ రజాక్ మౌలానా, మసీదు అధ్యక్షుడు అబ్దుల్ హమీద్ లు తెలిపారు. శుక్రవారం వారు పట్టణంలోని పూలంగళ్ల సమీపంలో ఉన్న మసీదులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 13వ తేదీ బుధవారం ఉచిత ఒడుగులు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గ ముస్లిం సోదరులు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఒడుగులు చేయించుకున్న వారికి ఉచితంగా సరుకులు కూడా ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉలామావ అఇమ్మ పులివెందుల కమిటీ వారిచే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యోగశాన్ని ప్రతి ప్రతి ముస్లిం సోదరుడు సద్వినియం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.

# అగ్నిప్రమాదాల నివారణపై అప్రమత్తత అవసరం

### - ఫైర్ సేఫ్టీ వీక్‌లో భాగంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమం
### - మాక్‌డ్రిల్ నిర్వహణ
### - అగ్నిమాపక పరికరాల వినియోగంపై ప్రత్యక్ష ప్రదర్శన
### - ఇంచార్జీ అగ్నిమాపక కేంద్రాధికారి బి. హరిబాబు

ప్రజాభూమి, వేంపల్లె



అగ్నిప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఇంచార్జీ అగ్నిమాపక కేంద్రాధికారి బి. హరిబాబు పేర్కొన్నారు. ఫైర్ సేఫ్టీ వీక్‌లో భాగంగా శుక్రవారం వేంపల్లి పట్టణంలోని కడప రోడ్డులో గల శ్రీ మౌనిబాబా ఫిల్లింగ్ స్టేషన్‌లో అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహాలు, దుకాణాలు, వాణిజ్య సముదాయాల్లో చిన్న నిర్లక్ష్యమే భారీ అగ్నిప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా గ్యాస్ సిలిండర్లు, విద్యుత్ పరికరాల వినియోగంలో తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రమాదాలు సంభవించిన సమయంలో భయాందోళనలకు గురికాకుండా వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించాలని తెలిపారు. అనంతరం నిర్వహించిన మాక్‌డ్రిల్‌లో అగ్నిమాపక పరికరాల వినియోగ విధానం, మంటలను అదుపులోకి తీసుకొచ్చే పద్ధతులను సిబ్బంది ప్రత్యక్షంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ కేంద్ర సిబ్బంది మహమ్మద్ రఫీ, సురేంద్ర రెడ్డి, సంజీవ రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# బి.ఆర్.బి లో అదనపు బోర్డు సభ్యుడిగా ఉద్యోగోన్నతి పొందిన పీలేరు వాసి కె.వి. రెడ్డి

ప్రజాభూమి : పీలేరు:



భారతీయ రైల్వే బోర్డు (బి.ఆర్.బి)లో పీలేరు పట్టణానికి చెందిన కె. వెంకటరమణా రెడ్డి కి అత్యున్నత గ్రేడ్--16 అదనపు రైల్వే బోర్డు సభ్యుడిగా ఉద్యోగోన్నతి లభించింది. ఐఈఎస్ 1990 బ్యాచ్‌కు చెందిన అధికారి అయిన కె.వి.రెడ్డి పీలేరులోని ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రీలత కు స్వయాన తమ్ముడు, డాక్టర్ ఆర్. రవిశంకర్ రెడ్డి కి బావమరిది. అదేవిధంగా దివంగత విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి కె. వెంకట రడ్డి కి కుమారులు కూడా. ఈ సందర్భంగా శుక్రవారం పీలేరు లో ఆయన కుటుంబ సభ్యులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ మీడియాకు ఈ సమాచారం తెలియాజేశారు. కె.వి. రెడ్డి గతంలో గుంతకల్లు డిఆర్ఎం గా, దక్షిణ మధ్య రైల్వేలో పీసీఎస్ఓ గా, అలాగే ఐఆర్ఐఎస్ఈటీ లో ప్రొఫెసర్‌గా ఇలా ఎన్నో కీలక బాధ్యతలను విజయవంతంగా నిర్వహించారు. తన సొంత ఊరైన పీలేరు రైల్వే స్టేషన్‌ను అమృత్ రైల్వే స్టేషన్‌గా అభివృద్ధి చేయడంతో పాటు అనేక ఎక్స్‌ప్రెస్ రైళ్లకు పీలేరు స్టేషన్‌లో స్టాపేజీలు కల్పించడంలోనూ ఆయన విశేష కృషి ఉంది. భవిష్యత్తులో తిరుపతి నుండి సికింద్రాబాద్ వరకు రెగ్యులర్ ఎక్స్‌ప్రెస్ రైలు ఏర్పాటుకు కృషి చేస్తానని కె.వి.రెడ్డి చెప్పారన్నారు. ఉద్యోగోన్నతి పొందిన కె.వి.రెడ్డి కి కుటుంబ సభ్యులతో పాటు పీలేరు పట్టణ ప్రజలు, స్నేహితులు, అభిమానులు, రైల్వే ఉద్యోగులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# కలెక్టరేట్ లో స్పోర్ట్స్ అథారిటీ వఆధ్వర్యంలో సమ్మర్ కోచింగ్ క్యాంప్ క్రీడల ఇన్చార్జులకు క్రీడా పరికరాలు పంపిణీ చేసిన జాయింట్ కలెక్టర్ నారాయణ శర్మ, ఎమ్మెల్యే షాజహాన్ భాషా ..

మదనపల్లి, ప్రజాభూమి ప్రతినిధి :- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపుల ఆటల పోటీలలో పాల్గొనే విద్యార్థులకు క్రీడా పరికరాలను నేడు అన్నమయ్య జిల్లా స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ పిజిఆర్ఎస్ భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాష, జాయింట్ కలెక్టర్ నారాయణ శర్మ ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు, జిల్లా స్పోర్ట్స్ ఇన్చార్జులకు ఎమ్మెల్యే షాజహాన్ భాష , జాయింట్ కలెక్టర్ నారాయణ శర్మ చేతుల మీదుగా ఆటల పరికరాలను అందజేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా సమ్మర్ క్యాంపులు నిర్వహించి విద్యార్థులు, యువత తప్పుదోవ పట్టకుండా ఆటల పోటీలలో రాణించేందుకు జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపులు నిర్వహించి , విద్యార్థులను ప్రోత్సహిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన కు నిదర్శనమని అన్నారు, యువత గంజాయి, క్రికెట్ బెట్టింగ్, ఇతర చెడు అలవాట్లకు బానిసలు కాకుండ ఆటల్లో రాణించేందుకు సమ్మర్ క్యాంపులు ఏర్పాటు చేస్తుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ చంద్రశేఖర్ , వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ నవీన్ చౌదరి, క్రీడల ఇన్చార్జులు పాల్గొన్నారు..



# విధులకు డుమ్మా కొట్టిన వైద్యులు

ప్రజాభూమి, సిద్దవటం: వైద్యులు విధులకు డుమ్మా కొట్టడంతో ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా కుర్చీలు దర్శనమిచ్చాయి. సిద్దవటం మండలం లోని పి. కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు వైద్యులు ఉండగా శుక్రవారం ఇద్దరు విధులకు డుమ్మా కొట్టడంతో రోగులు మండిపడ్డారు. వైద్యుల వేషంలో అక్కడే విధులు నిర్వహిస్తున్న ఆరోగ్య కార్యకర్త జయ కుమారి రోగులకు వైద్య చికిత్సలు చేసి మందు బిల్లలు అందించారు. వైద్యులు విధులకు రాకపోవడంతో మా ప్రాణాలకు దిక్కెవరు అంటూ పలువురు మండిపడ్డారు. పి. కొత్తపల్లి గ్రామానికి చెందిన వెంకట సుబ్బమ్మ అనే మహిళకు బుధవారం రాత్రి నుండి విరోచనాలతో బాధపడుతూ వైద్యం కోసం వస్తే వైద్యులు లేకపోవడంతో వైద్య సిబ్బంది ఫ్లైవుడ్ ఎక్కించి వైద్య సేవలు అందించారు. ఇద్దరు వైద్యులు ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒక వైద్యుడు ఫీల్డ్ వర్క్, మరో వైద్యుడు ఆరోగ్య కేంద్రంలో రోగులకు వైద్యం అందించాలని ఉన్నతాధికారులు ఆదేశాలున్నా ఇద్దరు వైద్యులు విధులకు డుమ్మా కొట్టడంపై పలువురు చర్చించుకుంటున్నారు.





## వెలగని వీధి దీపాలు: పట్టించుకోని అధికారులు

# అందకారంలో మాధవరం

ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీలో వీధిదీపాలు వెలగకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రివేళ గ్రామం చీకటిమయంగా మారుతుండటంతో విషపురుగులు, దొంగల భయంతో గడపాల్సి వస్తోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు, పంచాయతీ సిబ్బందికి ఎన్నిసార్లు విన్నవించినా కాలయాపన చేస్తున్నారే తప్ప పరిష్కారం చూపడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, వెంటనే వీధిదీపాలకు మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.



# వైభవంగా శ్రీ భద్రావతి భావనారాయణ స్వామి కళ్యాణం

ప్రజాభూమి, సిద్ధవటం: మండల పరిధిలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ ఎస్.కే.ఆర్. నగర్‌లో వెలసిన పద్మశాలీయుల కులదైవం శ్రీ భద్రావతి భావనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవం గురువారం రాత్రి అత్యంత వైభవంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ అర్చకులు ఈ వేడుకను నిర్వహించారు. దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కళ్యాణం అనంతరం స్వామివారు గజవాహనంపై పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆలయ ప్రాంగణంలో భక్తులకు భారీ అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు సాయంత్రం తేరుపై స్వామి వారి గ్రామట్లత్సవం వుంటుందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# మహానాడు--2026 కో-కన్వీనర్‌గా భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఎంపిక హర్షణీయం

### - టిడిపి నాయకులు సింగారెడ్డి జయచంద్రా రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె :



తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు--2026 కార్యక్రమానికి జన సమీకరణ కమిటీ కో-కన్వీనర్‌గా టిడిపి జాతీయ ఉపాధ్యక్షుడు, రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఎంపిక కావడం హర్షణీయమని టిడిపి నాయకులు, శ్రీ వృషభాచలేశ్వర దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ సింగారెడ్డి జయచంద్రా రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి తెలుగు దేశం పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌లు మహానాడు--2026 నిర్వహణలో కీలక బాధ్యతలు అప్పగించడం ఆయనపై పార్టీ నాయకత్వానికి ఉన్న నమ్మకానికి నిదర్శనమని తెలిపారు. రాష్ట్ర నలుమూలల నుంచి భారీగా నాయకులు, కార్యకర్తలు తరలిరానున్న నేపథ్యంలో జన సమీకరణ కమిటీ బాధ్యతలు కీలకమని, భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి నాయకత్వంలో మహానాడు విజయవంతం అవుతుందనే నమ్మకం వ్యక్తం చేశారు. పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేసి మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జయచంద్రా రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు సింగారెడ్డి సాయికృష్ణ రెడ్డి, సింగారెడ్డి జయశంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేటలో కూటమి ఐక్యగళం

## స్థానిక పోరులో వైసీపీని ఢీకొనేందుకు టీడీపీ-జనసేన సిద్ధం!

ప్రజాభూమి, రాజంపేట: రాజంపేట రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా టీడీపీ-జనసేన పార్టీలు తమ మధ్య ఉన్న చిన్నపాటి భేదాభిప్రాయాలను పక్కనపెట్టి, ఐక్యంగా ముందుకు సాగాలని నిర్ణయించుకున్నాయి. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజును జనసేన సీనియర్ నేత అతికారి కృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. గతంలో కొన్ని విషయాల్లో రెండు పార్టీల నేతల మధ్య వైరుధ్యాలు తలెత్తినప్పటికీ, తాజా భేటీతో నియోజకవర్గంలో కూటమి బలోపేతమైందనే సంకేతాలు వెలువడ్డాయి. నియోజకవర్గంలోని పలు కీలక సమస్యలు, త్రాగునీటి ఎద్దడి మరియు స్థానిక అభివృద్ధి అంశాలపై వీరు సుదీర్ఘంగా చర్చించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సమర్థవంతంగా ఎదుర్కోవాలని ఇరువురు నేతలు భావిస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న కిందిస్థాయి కార్యకర్తల మధ్య పూర్తిస్థాయి సమన్వయం కోసం మండలాల వారీగా సమీక్షలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా చమర్తి జగన్ మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు మరియు పవన్ కళ్యాణ్ ఆశయాల మేరకు రాజంపేటలో కూటమి జెండా ఎగురవేస్తామన్నారు. అతికారి కృష్ణ కూడా స్పందిస్తూ, అభివృద్ధి విషయంలో రాజీ పడకుండా కలిసి పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమికి చెందిన పలువురు మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కోట గ్రామ సచివాలయం ముందే చెత్తాచెదారం ఇక పంచాయతీ పరిస్థితి ఏంటి

ప్రజాభూమి ప్రతినిధి కోట



కోట మండలం కోట దాదరాయి గుంట సెంటర్ వద్ద మెయిన్ పంచాయతీ ఆఫీస్ ఎదురుగా ఉన్న గ్రామ సచివాలయం ముందర పేరుకుపోయిన చెత్తాచెదారం జిల్లేడు చెట్లు కలుపు మొక్కలతో దర్శనమిస్తుంది. అటుగా వెళుతున్న కోట గ్రామ ప్రజలు సచివాలయ కార్యాలయాన్నే శుభ్రం చేసుకోలేని పంచాయతీ అధికారులు, పాలకులు ఇక కోట పంచాయతీని ఎలా శుభ్రం చేయగలుగుతారు అనే విమర్శలు చేస్తున్నారు. ఇది పంచాయతీ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని కోట గ్రామ ప్రజలు గుసగుసలాడుతున్నారు. కోట గ్రామ పంచాయతీ పరిధిలో అనేక ప్రాంతాలలో పేరుకుపోయిన చెత్తా చెదారం అస్తవ్యస్తంగా డ్రైనేజీ కాలువలు దీని ఫలితంగా వచ్చే దోమల బెడదతో విసిగిపోతున్నామని కోట గ్రామ ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# తాతయ్యగుంట గంగమ్మ తల్లి ఆలయంలో మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు ఘన స్వాగతం

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి



తిరుపతి గ్రామదేవత శ్రీ తాతయ్యగుంట గంగమ్మ తల్లి జాతర సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించేందుకు ఈరోజు తిరుపతికి విచ్చేశారు. ఈ సందర్భంగా తాతయ్యగుంట గంగమ్మ ఆలయం వద్ద మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులకు బీజేపీ సీనియర్ నాయకులు పొనగంటి భాస్కర్ ఘన స్వాగతం పలికారు.వేద మంత్రాల నడుమ ఆలయ అర్చకులు మంత్రి దంపతులకు ప్రత్యేక పూర్ణకుంభ స్వాగతం అందించి, అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం మంత్రి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలందరికీ ఆరోగ్యం, ఆయురారోగ్యాలు కలగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా పొనగంటి భాస్కర్ మాట్లాడుతూ తాతయ్యగుంట గంగమ్మ జాతర తిరుపతి సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోందన్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకోవడం ఆనందదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ, టీడీపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కె ఎస్ ఆర్ ఎమ్ కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో మహిళా భద్రతపై శక్తి టీమ్ అవగాహన కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి



తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ ఆదేశాల మేరకు మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ శ్రీలత ఆధ్వర్యంలో శక్తి టీమ్ ఈరోజు ఎంఆర్ పల్లి ప్రాంతంలోని కె ఎస్ ఆర్ ఎం కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో ఈగల్ టీమ్ సిబ్బందితో కలిసి మహిళా భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు ప్రస్తుత సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, టీనేజ్ వయస్సులో ఆకర్షణలకు లోనైతే కలిగే పరిణామాలు, జీవితంలో ఎదురయ్యే ఒడిదుడుకులను ధైర్యంగా ఎదుర్కొనే విధానం గురించి వివరించారు. చదువుతో పాటు తమ బలాలు, బలహీనతలను గుర్తించి ఇతర రంగాల్లో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే ఆత్మహత్య వంటి ఆలోచనలకు దూరంగా ఉండి జీవితంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని అవగాహన కల్పించారు.చైల్డ్ మ్యారేజ్ నేరమని, దాని వల్ల ఎదురయ్యే సమస్యలు, మహిళలపై జరుగుతున్న నేరాలు, మోసాలకు సంబంధించిన కేసులు, బి.ఎన్.ఎస్, బి ఎన్ ఎస్ ఎస్, పోక్సో చట్టాలపై విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా మ్యాట్రిమోనియల్ ఫ్రాడ్స్, డిజిటల్ అరెస్ట్ మోసాలు, తెలియని వీడియో కాల్స్, లోన్ యాప్స్, ఆన్‌లైన్ జాబ్స్ పేరుతో జరుగుతున్న సైబర్ నేరాలు, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా జరిగే మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.కార్యక్రమంలో శక్తి యాప్ వినియోగం, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112 సేవలు, సైబర్ నేరాల ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నంబర్ 1930 ఉపయోగాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో శక్తి టీమ్ సభ్యులు, ఈగల్ టీమ్ సిబ్బంది, కోచింగ్ ఇన్‌స్టిట్యూట్ అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రేణిగుంట తహసిల్దార్ శ్యాం ప్రసాద్‌కు ఘన సన్మానం చేసిన మండల టిడిపి నాయకులు

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



రేణిగుంట తాహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం తహసిల్దార్ శ్యాం ప్రసాద్‌ను తెలుగుదేశం పార్టీ రేణిగుంట మండల నాయకులు ఘనంగా సన్మానించారు. మండల పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారం, పరిపాలనలో ఎమ్మార్వో బాధ్యతలు తీసుకున్నప్పటినుంచి, కార్యచరణలో, చూపిస్తున్న పనితీరును టిడిపి నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు ముని చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు సూరి రాయల్, నాయకులు తహసిల్దార్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. మండలంలోని భూ సమస్యలు, రేషన్ కార్డులు మరియు ఇతర ప్రభుత్వ సేవలు ప్రజలకు వేగంగా అందేలా చూడాలని కోరారు. తహసిల్దార్ స్పందిస్తూ.. నిబంధనల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని, మండల అభివృద్ధికి మరియు శాంతిభద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపిస్టేట్ లీగల్ సెల్ ఉదయ్ కుమార్ రెడ్డి, మోహన్ రావు,భాస్కర్ రెడ్డి , కొరియర్ రవి, రమేష్,మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు ,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కోలా ఆనంద్ ఆధ్వర్యంలో మంత్రి సత్య కుమార్ యాదవ్,ను కలిసిన రేణిగుంట బిజెపి యువ నాయకులు.

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



తిరుపతి తాతాయగుంటమ్మ గంగమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు ,సత్య కుమార్ యాదవ్,ను తిరుగు ప్రయాణంలో శుక్రవారం రేణిగుంట ఎయిర్పోర్ట్,సమీపంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసిన రేణిగుంట మండల బిజెపి యువ నాయకులు, అనంతరం మంత్రి సత్య కుమార్ యాదవ్,ను దుశ్యాలువాలతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు సమంచి శ్రీనివాస్ రేణిగుంట మండల ఉపాధ్యక్షుడు రాజ రాయల్. పట్టణ అధ్యక్షుడు నరేష్ రాయల్ , తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో భక్తులకు విస్తృత వసతి సౌకర్యాలు

ప్రజాభూమి ప్రతినిధి తిరుమల



కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకునేందుకు ప్రతిరోజూ ప్రపంచ నలుమూలల నుండి వేలాది మంది భక్తులు తిరుమలకు విచ్చేస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం తిరుమల తిరుపతి దేవస్థానం విస్తృత స్థాయిలో వసతి, విశ్రాంతి, లాకర్, స్నాన, అన్నప్రసాదం తదితర సదుపాయాలను కల్పిస్తోంది. భక్తులు దర్శనానికి ముందు స్నానమాచరించి పవిత్రంగా స్వామివారి దర్శనానికి వెళ్లడం ఆనవాయితీ కావడంతో, భక్తుల ఆచారాలు మరియు మనోభావాలను దృష్టిలో ఉంచుకుని తిరుమల, తిరుపతిలో అనేక వసతి గదులు మరియు యాత్రికుల వసతి సముదాయాలను టీటీడీ నిర్మించింది. తిరుమలలో వసతి గదులు పొందదలచిన భక్తులు సీఆర్వో జనరల్ కౌంటరులో ఆధార్ కార్డు, ఫోన్ నంబరు తదితర వివరాలను నమోదు చేసుకోవాలి. అనంతరం కేటాయించబడిన గది నంబరు, ప్రాంత వివరాలు ఎస్ఎంఎస్ ద్వారా భక్తులకు పంపబడతాయి. భక్తులు సంబంధిత ఉప విచారణ కార్యాలయంలో యూపీఐ లేదా కార్డు ద్వారా చెల్లింపు చేసి గదిని పొందవచ్చు. తిరుమలలో స్థలాభావం కారణంగా 7800 వసతి గదులు మాత్రమే అందుబాటులో ఉన్నందున కుటుంబాలతో వచ్చిన భక్తులకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఒంటరి మరియు అవివాహిత స్త్రీ, పురుష జంటలకు గదులు కేటాయించబడవు.వసతి గదులు లభించని భక్తుల కోసం టీటీడీ తిరుమలలో ఐదు యాత్రికుల వసతి సముదాయాలను ఏర్పాటు చేసింది. ఈ కేంద్రాలలో భక్తులు ఆధార్ కార్డు, ఫోన్ నంబరు నమోదు చేసి ఉచిత లాకర్లు మరియు ఇతర సౌకర్యాలను పొందవచ్చు. సీఆర్వో సమీపంలోని గోవర్ధన్ సత్రం ఎదురుగా ఉన్న పీఏసీ-1లో 4 హాళ్లు, 1256 లాకర్లు ఉన్నాయి. ప్రస్తుతం పునరుద్ధరణ పనుల కారణంగా 870 లాకర్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. అన్నప్రసాదం సౌకర్యం కలదు.బాలాజీ బస్ స్టాండ్ ఎదురుగా ఉన్న పీఏసీ-2 (మాధవ నిలయం)లో 12 హాళ్లు, 3300 లాకర్లు ఉన్నాయి. అన్నప్రసాదం, తలనీలాలు సమర్పించే సదుపాయం, ప్రథమ చికిత్స కేంద్రం, విశ్రాంతి సౌకర్యాలు కల్పించబడ్డాయి.జీఎన్సీ టోల్ గేట్ నుండి రాంభగీచా బస్ స్టాండ్‌కు వెళ్లే ఔటర్ రింగ్ రోడ్డులో ఉన్న పీఏసీ-3లో 9 హాళ్లు, 1420 లాకర్లు ఉన్నాయి. తలనీలాలు సమర్పించే సదుపాయం మరియు విశ్రాంతి సౌకర్యం కలదు. బాలాజీ బస్ స్టాండ్ లోపల ఏర్పాటు చేసిన పద్మనాభ నిలయంలో 3 హాళ్లు, 960 లాకర్లు ఉన్నాయి. ఇక్కడ విశ్రాంతి, లాకర్, స్నాన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి.భక్తుల సౌకర్యార్థం నిర్మించిన పీఏసీ-5 (వేంకటాద్రి నిలయం)ను 2025 సెప్టెంబర్ 25న భారత ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. సీఆర్వో వెనుక భాగంలో ఉన్న ఈ భవనంలో 16 హాళ్లు, 2400 లాకర్లు ఉన్నాయి. అన్నప్రసాదం, తలనీలాలు సమర్పణ, ప్రథమ చికిత్స, విశ్రాంతి సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. తిరుమలలోని ఈ ఐదు యాత్రికుల వసతి సముదాయాలన్నింటిలో కలిపి మొత్తం 9336 లాకర్లు భక్తులకు ఉచితంగా అందుబాటులో ఉన్నాయి. భక్తులు తమ విలువైన వస్తువులను భద్రపరచుకోవడానికి వీటిని వినియోగించుకోవచ్చు. ఈ కేంద్రాలలో ఉచిత వేడి నీటి స్నాన గదులు, మరుగుదొడ్లు, చాపలు, రగ్గులు, అన్నప్రసాదం, తలనీలాలు సమర్పించే సదుపాయం, ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేశారు. దర్శనం అనంతరం భక్తులు లాకర్లు ఖాళీ చేసి, తీసుకున్న చాపలు, రగ్గులు తిరిగి అప్పగించాల్సి ఉంటుంది.భక్తులు ఈ యాత్రికుల వసతి సముదాయాలను వినియోగించుకుని స్వామివారి దర్శనాన్ని సుఖసంతోషాలతో పూర్తి చేసుకోవాలని, దర్శనం అనంతరం గదులు మరియు లాకర్లు వెంటనే ఖాళీ చేసి ఇతర భక్తులకు కూడా అవకాశం కల్పించాలని టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.

# రామచంద్రాపురం మండలంలో రూ.1.20 కోట్లతో 48 జల సంరక్షణ పనులు

## నీటి సంరక్షణ పనులతో మండలంలోని 3262 ఎకరాలకు సాగునీటి లబ్ధి -జలధార--జలహారతితో రైతులకు రెట్టింపు ప్రయోజనం

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

ఎండలతో ఎండిపోయిన నేలపై వర్షపు చినుకులు పడితే ఎలా జీవం మేల్కొంటుందో... ఇప్పుడు జల ధార--జల హారతి పనులతో తిరుపతి జిల్లా గ్రామాల్లో అదే దృశ్యం కనిపిస్తోంది. పూడికతీతతో మళ్లీ ఊపిరి పీల్చుకుంటున్న కాలువలు, నిండుకుండలా మారే చెరువులు, పెరుగుతున్న భూగర్భ జలాలు రైతు జీవితాల్లో కొత్త ఆశల విత్తనాలు నాటుతున్నాయి. ప్రతి నీటి బొట్టును భవిష్యత్‌కు భద్రపరిచే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఈ పనులు గ్రామీణ ప్రాంతాలకు సాగునీరు, ఉపాధి, ఆనందాన్ని ఒకేసారి అందిస్తున్నాయి. రామచంద్రాపురం మండలంలో జల ధార -- జల హారతి కార్యక్రమం క్రింద 1 కోటి 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో 48 పనులకు పరిపాలనా ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో 39 ఫీడర్ కాలువల పునరుద్ధరణ, 4 చెక్ డ్యాం లలో పూడికతీత పనులు, 4 కందిత కందకాల నిర్మాణం ఒక నీటి కుంటలో పూడికతీత పనులు చేపట్టనున్నారు. ఈ పనుల ద్వారా మండలంలోని 3262 ఎకరాలకు లబ్ధి కలగనుంది. రామచంద్రాపురం మండలంలోని కొత్తవేపకుప్పం గ్రామ పంచాయితీలో 60 మంది ఉపాధి హామీ వేతన దారులతో 1400 మీటర్ల పొడవు, 5.0 మీటర్ల వెడల్పు గల బుగ్గల కోన కాలువ



పూడికతీత పనులను రూ. 5,87,519/- అంచనా విలువతో చేపడుతున్నారు. అటవీ ప్రాంతంలో కురిసే వర్షపు నీరు ఈ కాలువద్వారా రాయలచెరువుకు వెళ్తుంది. ఈ కాలువ పనులు చేపట్టడం ద్వారా కొత్త వేపకుప్పం పంచాయితీతో పాటు నెత్తకుప్పం, పుల్లమనాయుడు కండ్రిగ ప్రాంతాలలోని రైతుల భూములకు సాగు నీరు అందనుంది. తద్వారా ఈ ప్రాంతంలో రైతులు సాగు చేస్తున్న వేరుశనగ, మామిడి చెరుకు, వరి పంటలకు నీరు సమృద్ధిగా చేకూరుతుంది.

**చెరువు పరిధిలో 400 ఎకరాలకు సాగునీరు, 18 బోర్లు, 8 బావుల్లో భూగర్భ జలాల పెరుగుదల**

సుబ్రహ్మణ్యం రెడ్డి, కొత్తవేపకుప్పం ఉపాధి హామీ వేతనదారుడు మాట్లాడుతూ జల ధార- జల హారతి పథకం క్రింద తమ గ్రామంలో బుగ్గలకోన కాలువ పనులను చేస్తున్నామన్నారు. విద్యాసాగర్ భూమి నుండి పురుషోత్తం భూమి వరకు ఈ కాలువ పని కొనసాగి రాయలచెరువులోకి ఈ నీరు చేరుతుందన్నారు. ఈ చెరువు క్రింద 400 ఎకరాల భూములకు సాగు నీరు, 18 బోర్లు, 8 బావులలో భూగర్భ జలాలు పెరిగి వ్యసాయానికి మేలు కలుగుతుందన్నారు. ఈ పని



చేపట్టడం వలన రైతులందరికీ మేలు జరగడంతో పాటు నీటి ఎద్దడి ఏర్పడకుండా ఉంటుందన్నారు. ఈ పథకం ద్వారా తమకు ఉపాధి కల్పించే పనులు కల్పిస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ కి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ధన్యవాదాలు తెలిపారు.

**వేసవిలో వలసలు తగ్గించి గ్రామాల్లోనే ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న ప్రభుత్వం**

యశోద, కొత్తవేపకుప్పం ఉపాధి హామీ వేతనదారురాలు మాట్లాడుతూ ఈ కాలువ పనులు చేపట్టడం ద్వారా రైతుల బోర్లు, బావులలో నీటి మట్టాలు పెరిగి వ్యవసాయం చేసుకునేందుకు ఎంతో దోహదపడుతుందన్నారు. అంతేకాకుండా పశువులు, గొర్రెలు, మేకలు లాంటి జీవాలకు త్రాగు నీటి కొరత కూడా తీరుతుందన్నారు. ఈ పని ద్వారా తమకు రోజుకు రూ.307/- వరకు వేతనం లభిస్తోందని ఆమె తెలిపారు. వేసవి కాలంలో బయట ప్రాంతాలకు వలస వెళ్ళకుండా ఉన్న ఊరిలోనే ఉపాధి కల్పించినందుకు ప్రధాన మంత్రికి, రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపింది. వర్షపు నీటి ప్రతి చుక్కను భూమి ఒడిలో దాచే జల ధార -- జల హారతి పనులు గ్రామీణ జీవితాలకు కొత్త ఆశలను నింపుతున్నాయి. పూడికతీతతో మళ్లీ పరవళ్లు తొక్కే కాలువలు, నిండుకుండలా మారే చెరువులు రైతు పొలాలకు జీవధారగా మారుతున్నాయి. ఉపాధితో గ్రామాలకు చిరునవ్వులు చేకూరుతుండగా, పెరుగుతున్న భూగర్భ జలాలు భవిష్యత్ తరాలకు భరోసానిస్తున్నాయి.

# గోవింద నామస్మరణతో వైభవంగా శ్రీ వేదనారాయణస్వామివారి రథోత్సవం

## భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగిన భక్తజనం - మే 9న చక్రస్నానం, ధ్వజావరోహణం

ప్రజాభూమి ప్రతినిధి నాగలాపురం



నాగలాపురం శ్రీ వేదనారాయణస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు శుక్రవారం ఉదయం జరిగిన రథోత్సవం భక్తి పారవశ్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. గోవింద నామస్మరణలు, మంగళ వాయిద్యాలు, భజనల నడుమ స్వామివారి రథయాత్ర గ్రామ వీధులను ఆధ్యాత్మిక కాంతులతో నింపింది.ఉదయం 6.25 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేదనారాయణస్వామివారు మహారథాన్ని అధిష్ఠించి నాలుగు మాడ వీధుల్లో విహరించారు. డప్పు వాయిద్యాలు, కోలాటాలు, భజన బృందాల నృత్యాలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. “గోవిందా... గోవిందా...” నామస్మరణల మధ్య భక్తులు భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగి తమ భక్తిని చాటుకున్నారు. అడుగడుగునా భక్తులు కర్పూర హారతులు సమర్పించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు. రథం యథాస్థానానికి చేరుకున్న అనంతరం వేదపారాయణం, ప్రబంధం, శాత్తుమొర నిర్వహించి మహాహారతి సమర్పించారు.రథోత్సవం ఆధ్యాత్మికంగా విశిష్టమైన తత్త్వాన్ని తెలియజేస్తుంది. శరీరమే రథం, బుద్ధి సారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలే గుర్రాలు, ఆత్మ రథికుడనే భావన ద్వారా ఆత్మానాత్మ వివేకాన్ని ఈ ఉత్సవం భక్తులకు బోధిస్తుంది. అనంతరం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు స్వామివారు, అమ్మవార్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. రాత్రి 7.30 గంటలకు అశ్వవాహన సేవ జరగనుంది.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, సూపరింటెండెంట్ శ్రీనివాసులు రెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ చెంగల్ రాయులు తదితరులు పాల్గొన్నారు.

**9న చక్రస్నానం :** బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం 10.30 గంటల నుండి 11.45 గంటల వరకు చక్రస్నానం వైభవంగా జరుగనుంది. రాత్రి 7.30 గంటలకు ధ్వజావరోహణంతో వార్షిక బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

## శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో

# ఎంజీఎం వైద్య శిబిరం విజయవంతం

ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి

ప్రపంచ ఇండియన్ రెడ్ క్రాస్ డే సందర్భం గా శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ మరియు ఎంజీఎం హాస్పిటల్స్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి మార్కెట్ యార్డ్ నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి దాదాపు 150 మంది పాల్గొని వారి ఆరోగ్య సంబంధిత సలహాలను అడిగి తెలుసుకున్నారు. శుక్రవారం కావడంతో శ్రీకాళహస్తి సంతకు వచ్చిన వారికి ఈ వైద్య శిబిరంలో పాల్గొనే అవకాశం కలిగింది. ప్రెస్ క్లబ్ వారు ఎంజీఎం హాస్పిటల్స్ వైద్య బృందం కలిసి గతంలో కూడా ఇలాంటి వైద్య శిబిరాలను నిర్వహించి ఎంతో మంది కి ఉచితంగా మందులు కూడా అందించారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే ఆలోచనలకు అనుగుణంగా ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రెస్ క్లబ్ కి ఎంజీఎం యాజమాన్యానికి శ్రీకాళహస్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ గుండె సంబంధిత, ఎముకల సంబంధిత, స్త్రీ సంబంధిత, చిన్న పిల్లల సంబంధిత మరియు జనరల్ సర్జన్ డాక్టర్లు పాల్గొన్నారు. మరియు శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ మెంబర్ లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో ఎంజీఎం హాస్పిటల్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వివేక్ చైతన్య మాట్లాడుతూ ప్రస్తుతం ఎండలు ఎక్కువగా ఉన్నందున ప్రజలు అప్రమత్తం గా ఉండాలని ఓర్స్ మరియు అవసరమగు చల్లని పానీయాలు తీసుకుంటూ తగు జాగ్రత్త లు తీసుకోవాలని అత్యవసర సమయాల్లో ఎంజీఎం హాస్పిటల్స్ 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో వుంటాయని తెలిపారు.





# పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీతో కలిసి శ్రీవారిని దర్శించుకున్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి



పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఆన్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ (2025-26) సభ్యులు ఈరోజు తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు.తిరుపతి నగరాభివృద్ధి సంస్థ (తుడా) చైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్, తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి కమిటీ సభ్యులకు సాదర స్వాగతం పలికి, వారితో కలిసి శ్రీవారి సేవలో పాల్గొన్నారు.ఉదయం విరామ సమయంలో కమిటీ సభ్యులు శ్రీవారిని దర్శించుకోగా, ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. దర్శనం అనంతరం తిరుపతి నగరం మరియు పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు, హౌసింగ్ పథకాలు, పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యక్రమాలపై కమిటీ సభ్యులకు డాలర్స్ దివాకర్ రెడ్డి వివరించారు.ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయడానికి తుడా చేపడుతున్న ప్రణాళికలు, ఆధునిక అర్బన్ ప్లానింగ్ విధానాలు, ప్రజలకు మెరుగైన వసతుల కల్పన దిశగా అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను కమిటీ సభ్యులు అభినందించారు.ఈ కార్యక్రమంలో తుడా అధికారులు, టిటిడి ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు.



# అనుబంధ ఆలయాల దర్శన వేళలు కుదించకండి

## మాజీ ధర్మకర్తల మండల అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు



ప్రజా భూమి ప్రతినిధి : శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంకు అనుబంధ ఆలయాల్లో దర్శన వేళలు కుదించడం సరికాదని శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు.శ్రీకాళహస్తి పట్టణ మరియు పరిసర ప్రాంతాల్లోని అనుబంధ ఆలయాలకు స్థానిక భక్తులు ఉదయం నుంచి రాత్రి వరకు తమ సమయ అవకాశాలను బట్టి దర్శించుకుంటూ పూజలు చేసుకుంటారన్నారు. దేవస్థానం తాజాగా అనుబంధ ఆలయాల్లో దర్శన వేళలను ఉదయం 8 నుంచి 11 వరకు,హౌహౌసాయంత్రం నాలుగు నుంచి ఏడు గంటల వరకు నిర్ణయించడం సరికాదన్నారు.హౌహౌస్థానికులు ఉదయాన్నే తమ తమ విధులకు వెళ్లే ముందు ఆలయాలకు వెళ్లి దర్శనం చేసుకుని వెళ్తారని, అదేవిధంగా సాయంత్రం పూట మహిళలు తమ సమీప ఆలయాలకు విచ్చేసి దీపారాధన పూజల్లో పాల్గొని, దీపాలు వెలిగించి పూజలు జరుపుకుంటారని గుర్తు చేశారు. దేవస్థానం ఈవో వెంకటేశ్వర్లు స్థానికుల అభిప్రాయాలను తెలుసుకొని దర్శన వేళలను కుదించకుండా స్థానికులందరూ అనుబంధం ఆలయాలలో యధావిధిగా పూజలు జరుపుకునేందుకు దర్శన వేళలను సవరించాలని విజ్ఞప్తి చేశారు. కనీసం ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు, సాయంత్రం నాలుగు నుంచి రాత్రి 8 గంటల వరకు అయినా దర్శనహౌహౌసమయాలు పెంచాలని కోరారు. అనుబంధం ఆలయాలకు స్థానికులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే యాత్రికులు కూడా విచ్చేస్తున్నారని, ఆలయాల్లో నూతన ఆర్జిత సేవలు తీసుకొచ్చి,హౌహౌధూప దీప నైవేద్యాలకుహౌహౌదిట్టాలు పెంచి భక్తులకు మరింత అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా ఆలయాలను అభివృద్ధి చేయాలని కోరారు. అనుబంధం ఆలయాల్లో దర్శన వేళలు కుదించడంపై ధర్మకర్తల మండలి కూడా స్థానిక భక్తుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని అధికారులతో చర్చించి తగు చర్యలు తీసుకునే విధంగా స్పందించాలని కోరారు. శ్రీకాళహస్తిలోని ప్రతి అనుబంధ ఆలయానికి పురాణ ప్రసిద్ధి ఉందని అలాంటి ఆలయాలను సుప్రభాతం వేళ,హౌహౌసాయం సంధ్య వేళ తగిన పూజా కార్యక్రమాలు జరిగేలా ఆలయ ఈవో వెంకటేశ్వర్లు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# రుయా ఆసుపత్రిలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి - సూపరింటెండెంట్ కు సిఐటియు వినతి




ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

రుయా ఆసుపత్రిలో పనిచేస్తున్న ఎమ్ఎన్ఓ, ఎఫ్ఎన్ఓలు మరియు నాలుగో తరగతి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి, రుయా ఆసుపత్రి వర్కింగ్ ప్రెసిడెంట్ కె. వేణుగోపాల్ మాట్లాడుతూ ఆసుపత్రిలో బెడ్ల సంఖ్యకు తగినంత మంది సిబ్బంది లేకపోవడంతో ప్రస్తుతం పనిచేస్తున్న కార్మికులపై అధిక పనిభారం పడుతోందన్నారు. రోజురోజుకు ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఎమ్ఎన్ఓ, ఎఫ్ఎన్ఓలు మరియు ఇతర సహాయక సిబ్బందిని తక్షణమే నియమించాలని కోరారు. ముఖ్యంగా చిన్నపిల్లల వార్డులో ఒక్క ఎమ్ఎన్ఓ, ఎఫ్ఎన్ఓ మాత్రమే విధులు నిర్వహించడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అక్కడ కూడా తగిన సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరారు. మొత్తం 12 సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సూపరింటెండెంట్‌కు అందజేశారు. వినతిపత్రంపై స్పందించిన రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్ మాట్లాడుతూ తన పరిధిలో ఉన్న సమస్యలను తప్పకుండా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఇప్పటికే కొన్ని మార్పులు చేపట్టినట్లు తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధి, రోగులకు మెరుగైన వైద్యం అందించడంలో యాజమాన్యం--ఉద్యోగులు కలిసి ఐక్యతతో పనిచేయాలని సూచించారు. కుటుంబ సభ్యుల్లా కలిసి పనిచేస్తే ఆసుపత్రికి మంచి పేరు తీసుకురాగలమన్నారు. అలాగే ఇటీవల కొత్తగా జాయిన్ అయిన 12 మంది ఎఫ్ఎన్ఓ, ఎమ్ఎన్ఓలకు గత ఆరు నెలలుగా పూర్తిస్థాయి వేతనాలు అందక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని నాయకులు ప్రస్తావించగా, ఆ సమస్య పరిష్కారానికి ఇప్పటికే చర్యలు ప్రారంభించామని, త్వరలోనే సానుకూల పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని సూపరింటెండెంట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రుయా ఆసుపత్రి నాలుగో తరగతి ఉద్యోగస్తుల సంఘం కార్యదర్శి ఏ. నరసింహులు, అధ్యక్షులు జి. మునిచంద్ర, కోశాధికారి శివకుమార్, కార్యదర్శి బి. గురవయ్య, మధు, నాంపల్లి సుబ్రహ్మణ్యం, రాధా, నాగ, పద్మలత, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలను నెరవేర్చుతున్న చంద్రబాబు

### -తెలుగుదేశం పార్టీ,శ్రీకాళహస్తి నియోజకవర్గం

ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి

23 నెలల పాలనా కాలంలో సంక్షేమం మరియు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలోనూ చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎన్నో విజయాలను నమోదు చేసిందని శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కొనియాడారు. మొదటగా సూపర్ సిక్స్ హామీలను పథకాలుగా నెరవేర్చి సూపర్ హిట్ అనిపించే విధంగా తల్లికి వందనం పథకానికి గాను 67.27 లక్షల మంది విద్యార్థులకు సుమారు 10,090 కోట్ల రూపాయలు సాయం అందించిన ఘనత ఎన్డీయే కూటమి ప్రభుత్వానిది అని కొనియాడారు. అలాగే... స్త్రీ శక్తి,దివ్యాంగ శక్తి, దీపం 2 పథకం కింద ఇప్పటికే 4 కోట్ల సిలిండర్లు పంపిణీ, అన్నదాత సుఖీభవ కింద 46 లక్షల మంది రైతులకు 3 విడతలు కలిపి 8, 985 కోట్లు జమ,ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛను పథకము కింద 63,000 కోట్ల రూపాయలు ఖర్చు చేసి,సంక్షేమ కార్యక్రమాల అమలులో నిబద్ధతను చూపిస్తున్న గొప్ప ప్రభుత్వం ఎన్డీయే కూటమి ప్రభుత్వం యొక్క సొంతం అని



కొనియాడారు. అభివృద్ధి వికేంద్రీకరణే లక్ష్యంగా చేసుకొని చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పెట్టుబడులకు సురక్షితమైన ప్రాంతంగా తీర్చిదిద్ది, జాతీయ మరియు అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలను రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ప్రత్యేకంగా ఆహ్వానించి,ఇతర రాష్ట్రాల కన్నా మెరుగైన ప్రోత్సాహకాలు అందిస్తోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం రాకతో రాయలసీమ మరియు ఉత్తరాంధ్ర పెట్టుబడులకు స్వర్గధామంగా మారిపోయాయని,ఇందులో విశాఖపట్నం ఐటి రంగ పరిశ్రమల స్థాపనకు అత్యంత అనుకూలమైన ప్రాంతంగా అంతర్జాతీయ ఖ్యాతి గడించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. వస్తు ఉత్పత్తి, సేవా రంగాలు మరియు ఐటీ రంగాల్లో పెట్టుబడులు సాధించడానికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని, అందులో భాగంగా 28 నూతన పాలసీలు, పరిశ్రమలకు రాయితీల కోసం దేశంలో తొలిసారి ఎస్క్రో ఖాతాలు ఎర్పాటు చేయడం, ఒక్క ఏడాదికి దేశంలోని పెట్టుబడుల్లో 25.3 శాతం ఏపీకి సాధించడం ద్వారా చంద్రబాబు నాయుడు -- బిజినెస్ రిఫార్మర్ అవార్డు సొంతం చేసుకున్నారని గుర్తు చేశారు. సమ్మిట్ లో 538 ఒప్పందాలు చేసుకొని రూ.11.38 లక్షల కోట్ల పెట్టుబడులు, 13.95 లక్షల ఉద్యోగాలు సాధించారని, 17 సమావేశాల్లో రూ.11,37,222 కోట్ల రూపాయల పెట్టుబడులు, 10,01,147 లక్షల మందికి ఉపాధి అవకాశాల కల్పన, 175 నియోజకవర్గాల్లో మీవీజు పార్కులు ద్వారా వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ ఆలోచనలు సాకారం చేయడానికి కృషి చేస్తున్న చంద్రబాబు నాయుడు నిబద్ధతను ప్రతీ ఒక్కరూ కొనియాడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి.నారాయణ,శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, బిసి విభాగం తిరుపతి పార్లమెంటు నాయకులు చాంద్ బాషా, గాజుల భగత్,గంగనపల్లి రమేష్, సులేమాన్,కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# బాలికలలో ఆత్మవిశ్వాసం పెంపొందించడానికే "కిషోరి వికాసం"

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

బాలికలలో ఆత్మవిశ్వాసం పెంపొందించడానికె ప్రభుత్వం కిషోరి వికాసం కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్టు తిరుపతి జిల్లా సత్యవేడు ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి చెప్పారు.శుక్రవారం సత్యవేడు పట్టణంలోని దలవాయి అగ్రహారం అంగన్వాడీ కేంద్రంలో కిషోర్ వికాసంపై కౌమార బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ జ్యోతి మాట్లాడుతూ బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యమన్నారు. ఇందులో భాగంగానే మే ఒకటో తేదీ నుంచి 11వ తేదీ వరకు కిషోరి వికాసంపై ప్రతి మంగళ,శుక్రవారాల్లో ఆయా అంగన్వాడి కేంద్రాల్లో కౌమార బాలికలకు అవగాహన కార్యక్రమాలు జరుగుతుందన్నారు. కౌమార దశలో బాలికలు రక్తహీనతకు గురి కాకుండా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు.దీనివల్ల ఆరోగ్యం కూడా కాపాడుకోవచ్చునన్నారు.ప్రస్తుతం మహిళపై లైంగిక దాడులు వేధింపులు అధికమవుతున్న నేపథ్యంలోమానసిక స్థైర్యంతో ముందుకు వెళ్లాలన్నారు.ఇందుకోసం బాలికలు ఉన్నత చదువులు చదువుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తద్వారా మహిళలకు ఉన్న హక్కులు,చట్టాలపై అవగాహన ఏర్పడుతుందన్నారు.చదువుతోపాటు నైపుణ అభివృద్ధి పెంచుకోవాలన్నారు.ప్రధానంగా బాలికల సగటు వివాహ వయస్సును పెంచడం,లింగ సమానత్వం తీసుకురావడంతో పాటు వారి భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశం అన్నారు. అనంతరం ఆరోగ్యం,పోషకహారం,ఋతుపారిశుభ్రత,పోస్కో యాక్ట్, బాల్యవివాహాలు, డ్రగ్స్,స్కిల్స్,సైబర్ నేరాలు తదితర అంశాలపై సూపర్వైజర్ చెంచులక్ష్మి వివరించారు.ఈ కార్యక్రమంల టాటా ట్రస్ట్ కృష్ణవేణి, అంగన్వాడీ టీచర్స్ అనురాధ,భాగ్యలక్ష్మి,కిషోరి బాలబాలికలు పాల్గొన్నారు.



# అనుమానాస్పద స్థితిలో మహిళ,కుటుంబ సభ్యుల కోసం పోలీసు వారి అన్వేషణ




ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట.

తిరుపతి జిల్లా రేణిగుంట అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రేణిగుంట విమానాశ్రయం సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఓ మహిళను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం,సుమారు 40 సంవత్సరాల వయస్సు గల మహిళ అనుమానాస్పదంగా తిరుగుతుండంతో రేణిగుంట పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకొని విచారించారు.విచారణలో ఆమె తన పేరు "చంద్రకళ"గా తెలిపినప్పటికీ,కుటుంబ సభ్యులు,స్వగ్రామం లేదా నివాస చిరునామా గురించి స్పష్టమైన వివరాలు చెప్పలేకపోయింది. ఆమె తెలుగు,హిందీ భాషల్లో అసంబద్ధంగా మాట్లాడుతుండటంతో పాటు మతిస్థిమితం సరిగా లేనట్లు పోలీసులు గుర్తించారు.దీంతో ఆమెకు అవసరమైన సంరక్షణ నిమిత్తం, ఆశ్రయం మరియు వైద్య సహాయం అందించేందుకు తిరుచానూరు మహిళా ప్రాంగణంలో తాత్కాలికంగా చేర్పించారు.సదరు మహిళకు సంబంధించిన కుటుంబ సభ్యులు,బంధువులు లేదా ఆమె వివరాలు తెలిసిన వారు ఎవరైనా ఉంటే వెంటనే రేణిగుంట అర్బన్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# ఆకాశవాణిలో బాలు బాలగేయాలు

ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు




మండల కేంద్రంలోని సాంబయ్యపాలెం పాఠశాల కి చెందిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, రచయిత, మిమిక్రీ కళాకారుడు కయ్యూరు బాలసుబ్రమణ్యం బాల గేయాలు, బాలల కథలు తిరుపతి ఆకాశ వాణి కేంద్రంలో రికార్డింగ్ జరిగింది. వేసవి సెలవులను ఎలా ఉపయోగించుకోవాలో , నీటిని ఎలా పొదుపు చేయాలో గేయాల రూపంలో , యుద్ధాల వలన నష్టాలు, మంచి స్నేహం వలన లాభాలు వంటి అంశాలతో కథల రూపంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఆకాశ వాణి అసిస్టెంట్ డైరెక్టర్ సుధాకర్ మోహన్ , రికార్డింగ్ టెక్నీషియన్ మురళి మోహన్ పాల్గొన్నారు.

# 'అల్లూరి'కి ఘన నివాళి

## గజమాలతో సత్కారించిన క్షత్రియులు



ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి

స్వతంత్ర సమరయోధులు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా అఖిల భారత క్షత్రియ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోనేటి రవిరాజు, రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర ఉపాధ్యక్షులు, జర్నలిస్ట్ యూనియన్ తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి గుండ్రాజు సుకుమార్ రాజు, ఏబీకేఎంఎస్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రాజు, సౌత్ సెంట్రల్ రైల్వే రిటైర్డ్ అధికారి నారాయణరెడ్డి, శంకర్ రాజు, సుబ్రహ్మణ్యం యాదవ్ తదితరులు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి గజమాలను వేసి ఘనంగా సత్కరించి నివాళులర్పించారు. భారత స్వాతంత్రోద్యమంలో అల్లూరి సీతారామరాజు పోరాట పటిమను, విప్లవ చైతన్య గీతికను కొనియాడారు. మన్యం వీరుడిగా బ్రిటిష్ వారి గుండెల్లో గడగడలాడించిన గొప్ప ఘనుడిగా ఖ్యాతి గడించిన అల్లూరి సీతారామరాజు త్యాగనిరతిని కొనియాడుతూ జోహార్ అల్లూరి సీతారామరాజు అంటూ నినాదాలు చేశారు. పుత్తూరులోని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి గజజమాలను వేసిన కార్యక్రమంలో పూనేటి రవి రాజు సుకుమార్ రాజు రామచంద్రరాజు శంకర్రాజు సుబ్రహ్మణ్యం యాదవ్ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏర్పాట్లపై ఏవి సమీక్షలు..??

## నిరంతరాయంగా మంచినీరు, విద్యుత్ అందిస్తారా...?

## పారిశుధ్యం పట్ల ముందస్తు చర్యలు...?

## ట్రాఫిక్ సమస్యలు - ప్రత్యామ్నాయ చర్యలు..?



ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

పై ప్రశ్నలు సత్యవేడు పట్టణ ప్రజలను, గంగమ్మ జాతరను తిలకించడానికి వచ్చే భక్తులను వేధిస్తున్నాయి ఈనెల 13 14 తేదీల్లో సత్యవేడు పట్టణంలో గంగ జాతర నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.. ఈ నేపథ్యంలో భక్తులకు వసతులు, ఇతర సౌకర్యాలు, పారిశుధ్య మెరుగు, అత్యవసరంగా చేపట్టాల్సిన అంశాలపై ముందస్తుగా గతంలో సమీక్షలు నిర్వహించేవారు. గంగ జాతర కమిటీ సభ్యులు, పత్రికా విలేకరులు, అధికార యంత్రంగంతో సమన్వయ సమావేశం ఏర్పాటుచేసి చర్యలు తీసుకునేవారు. నేడు అలాంటి సమావేశాలు జరక్క పోవడం, ప్రజాప్రతినిధులు కూడా ఎవరికి వారు తమ ఆధిపత్య పోరులో నిమగ్నమైపోయారు ఈ నేపథ్యంలో జాతరకు వచ్చే భక్తులు పలు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి తప్పదని పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు గంగ మిట్ట వద్ద ఉదయం సాయంత్రం వేళల్లో భక్తుల సంఖ్య ఎక్కువగా ఉంది ఆ ప్రాంతంలో తరచూ ట్రాఫిక్ సమస్య వేధిస్తోంది గొలుసు దొంగతనాలు జరిగే అవకాశం కూడా లేకపోలేదని మహిళల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు అదేవిధంగా ముందస్తు ట్రాఫిక్ నివారణ చర్యలు తీసుకునే వారు కూడా కరువయ్యారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# సీనియర్ నాయకులు ఎంపేడు ఈశ్వర్ రెడ్డి ఆరోగ్యం గురించి పరామర్శించిన ఎమ్మెల్యే

ప్రజా భూమి ప్రతినిధి : శ్రీ కాళహస్తి రూరల్..



శ్రీకాళహస్తి నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎంపేడు ఈశ్వర్ రెడ్డి నివాసానికి శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వెళ్లి వారిని పరామర్శించడం జరిగింది. ఇటీవల మోకాలి శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న వారి ఆరోగ్యం గురించి ఆరా తీసి, వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఎంపేడు గ్రామ ప్రజలు మరియు పార్టీ కార్యకర్తలతో కలిసి ఎన్నికల తర్వాత మళ్ళీ ఇంత ఆత్మీయంగా అందరినీ కలుసుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది ఈ సందర్భంగా స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలు మరియు గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై వారితో చర్చించి, సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, నిరంతరం మీకు అందుబాటులో ఉండటమే నా లక్ష్యం అన్నారు...

# అంతా మా ఇష్టం స్థలం కనబడితే చాలు ఫ్లెక్సీలు కట్టేస్తాం



ప్రజా భూమి ప్రతినిధి : నాయుడుపేట

ఉమ్మడి నెల్లూరు జిల్లా నాయుడుపేటలో దర్గా రోడ్లలో ఉన్నటువంటి డివైడర్లు పై ప్రచార బోర్డులను ఇష్టానుసారంగా ఏర్పాటు చేసి ఉన్నారు. సాధారణంగా ప్రచార బోర్డులను ఏర్పాటు చేసేందుకు మున్సిపాలిటీ అధికారుల అనుమతులు పొందడంతో పాటు చలానా చెల్లించాల్సి ఉంది అయితే నాయుడుపేట పట్టణంలోని కొంతమంది బంగారు ఇతర దుకాణదారులు మున్సిపాలిటీ అనుమతులను పట్టించుకో కుండా ఎక్కడబడితే అక్కడ ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు. వీళ్లు వ్యవహరిస్తున్న తీరు తీవ్ర విమర్శలకు దారితీ స్తున్నాయి.




పట్టణంలోని దర్గా సెంటర్ వద్ద నుంచి పాత బస్టాండ్ సెంటర్ వరకుఉన్న డివైడర్ పై ఏర్పాటు చేసి ఉన్న ఫ్లెక్సీలు వాలిపోయి ప్రమాదకరంగా మారి ఉన్నాయి. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం చోటు చేసుకుంటుందోనని ఇటు వాహనదారులు అటు పాదచారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనీసం బంగారు దుకాణదారులు సంబంధించిన ఫ్లెక్సీలు వాలిపోయి ఉన్నాయి పడిపోతదేమో అని భయంకూడా లేకుండా చూస్తూనే ఉన్నారు. ఈ తీరుపై నాయుడుపేటమున్సిపల్ అధికారులు చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూద్దాం మరి ..

# సర్వే కార్యక్రమాలపై డీఎల్‌డీఓ చిన్నరెడ్డెప్ప సమగ్ర సమీక్ష

## - గ్రామాల వారీగా వివరాల పరిశీలన.. అధికారులకు పలు సూచనలు

ప్రజాభూమి ప్రతినిధి, బుచ్చినాయుడు కండ్రిగ




తిరుపతి జిల్లా సూళ్లూరుపేట డివిజన్‌కు చెందిన జిల్లా స్థాయి అభివృద్ధి అధికారి చిన్నరెడ్డెప్ప గురువారం బి.ఎన్.కండ్రిగ మండలాన్ని సందర్శించి మండలంలో కొనసాగుతున్న వివిధ సర్వే కార్యక్రమాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. మండల అభివృద్ధి అధికారి వెంకటరత్నమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమీక్ష సమావేశంలో మండలంలోని గ్రామాల వారీగా జరుగుతున్న సర్వే పనుల పురోగతిని అధికారులు డీఎల్‌డీఓకు వివరించారు. ముఖ్యంగా ఇంటింటి సర్వే, కుటుంబ వివరాల నమోదు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అర్హుల గుర్తింపు వంటి అంశాలపై చేపడుతున్న చర్యలను వెంకటరత్నమ్మ వివరించారు. సర్వేలో నమోదు చేసే వివరాలు పూర్తిస్థాయిలో ఖచ్చితంగా ఉండేలా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని చిన్నరెడ్డెప్ప సూచించారు. ప్రభుత్వానికి ప్రజల వాస్తవ పరిస్థితులు తెలియజేసే ప్రధాన ఆధారం సర్వే కార్యక్రమాలేనని, ప్రతి సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపారు. గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సిబ్బంది సమన్వయంతో వ్యవహరించి సరైన సమాచారం సేకరించాలని ఆదేశించారు. అలాగే ఎక్కడైనా లోపాలు తలెత్తితే వెంటనే సరిదిద్దే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరాలంటే క్షేత్రస్థాయిలో నిర్వహించే సర్వేలు అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రజలు కూడా అధికారులకు సహకరించి నిజమైన వివరాలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి వెంకటరత్నమ్మ మాట్లాడుతూ సర్వే కార్యక్రమాలను ప్రభుత్వం నిర్దేశించిన విధంగా వేగవంతంగా పూర్తి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో సిబ్బందిని సమన్వయం చేస్తూ ఎలాంటి పొరపాట్లు లేకుండా పర్యవేక్షణ చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, గ్రామ సచివాలయ ఉద్యోగులు, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

# కిషోర్ బాలికల సాధికారిత మనందరి బాధ్యత అనీమియా రక్తహీనతపై అవగాహన...

ప్రజా భూమి ప్రతినిధి : శ్రీ కాళహస్తి రూరల్..



శ్రీకాళహస్తి రూరల్ మండలం ఈశ్వరయ్య గిరిజన కాలనీలో కిషోర్ బాలికలకు బాలికల సాధికారిత మనందరి బాధ్యత అనీమియా రక్తహీనతపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎం పేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ మల్లీశ్వరి మాట్లాడుతూ కౌమార దశలో ఉన్న బాలికలు రక్తహీనత బారిన పడకుండా పౌష్టికాహారం తీసుకోవాలని ఆకుకూరలు కాయగూరలు పండ్లు గుడ్లు , రాగిజావ ఐరన్ అధికంగా ఉన్న గోంగూర మునగాకు ఆకుకూరలు తీసుకొని ఆరోగ్యం కాపాడుకోవాలని కౌమార దశలో ఏర్పడే పలు ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు స్త్రీ శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్లు ప్రియాంక హరిత మాట్లాడుతూ కిశోరి వికాసం పై వేసవి సెలవుల్లో మే ఒకటి నుంచి జూన్ 12 వరకు కిషోర్ బాలికలకు యుక్త వయసులో వచ్చే శారీరిక మానసిక మార్పులు వలన జరిగే సంఘర్షణలు ఎదుర్కొని విద్యలో రాణించాలని ఎలాంటి ప్రలోభావాలకు లోను కాకుండా భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని మెలగాలని అవగాహన కల్పించారు ప్రగతి స్వచ్ఛంద సంస్థ శ్రీ కాళహస్తి మండల కోఆర్డినేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కిషోర్ బాలికలకు తల్లిదండ్రులు 18 సంవత్సరాలు దాటే వరకు వివాహ ప్రయత్నాలు చేయవద్దని వారిని విద్యలో ప్రోత్సహించాలని కోరారు అనంతరం కిషోర్ బాలికలతో బాల్య వివాహాలు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేద్దామని నినాదాలు చేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం చైతన్య ఆశ వర్కర్ రేవతి అంగన్వాడి టీచర్లు సౌజన్య మంజుల వాణి కిషోర్ బాలికలు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మట్టి తవ్వకాల్లో అధికారుల రెవిన్యూ ఇరిగేషన్ మౌనమేలా...?



ప్రజా భూమి ప్రతినిధి దొరవారి సత్రం.

ప్రభుత్వ అధికారులకు అవినీతి అక్రమ వ్యాపారాలపై అధికారం లేదా..? దొరవారిసత్రం మండల పరిధిలో జరుగుతున్న అక్రమ మట్టి తవ్వకాలపై అధికారులు ఎందుకు చర్యలు చేపట్టడం లేదు...? కార్యాలయం ముందే మట్టి వాహనాలు వెళుతున్న అధికారులకు కనిపించవా దొరవారిసత్రం మండల పరిధిలోని వడ్డి కండ్రిక గ్రామం అక్రమ మట్టి తవ్వకాల వ్యాపారులకు ప్రధాన కేంద్రమైంది. పగలు,రాత్రి తేడా లేకుండా, భూగర్భ సంపాదన ఓ బడా కాంట్రాక్టర్ భారీ యంత్రాలతో తరలించకపోతున్న రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు పాలన సాగిస్తున్నారా అన్న ప్రశ్నలు ఎదురవుతున్నాయి. బడా కాంట్రాక్టర్ అధికారులను మభ్యపెట్టి, గ్రామస్తులకు డబ్బులు చెల్లించి మట్టి తవ్వకాలు చేస్తున్నారా లేక రెవిన్యూ ఇరిగేషన్ వారికి కూడా ఇందులో వాటాలు ఉన్నాయా. అనే అనుమానాలు కూడా ఉన్నాయి. మైనింగ్ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు, భారీ లోతైన గోతులు తీసేస్తున్నారు. వర్షాలు పడితే ఆ గుంతలు నీళ్లు చేరి పలువురు ప్రాణాలు పోగొట్టుకునే పరిస్థితులు ఏర్పడినన్నాయి. రెవెన్యూ అధికారులు మాత్రం అక్రమ మట్టి తవ్వకాలు కట్టడి చేసే అధికారం మాది కాదన్నట్లుగా మౌనం వహిస్తున్నారు. డివిజన్ స్థాయి అధికారులు కూడా మట్టి మాఫియాను కట్టడి చేయడంలో విఫలమయ్యారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా దొరవారి సత్రం మండలం అక్రమ మట్టి తవ్వకాలకు నిలయంగా మారింది. అధికార యంత్రాంగం మండల పరిధిలో పనిచేస్తున్నారా అనే భావన ప్రజల్లో వ్యక్తం అవుతుంది. ఇలాగే కొనసాగితే మండల పరిధిలోని చెరువులు, ప్రభుత్వ భూములు ప్రమాద స్థలాలుగా మారిపోయే పరిస్థితి ఉంది. ఇలాగే అధికారులు చర్యలు చేపట్టకపోతే ఆయా గ్రామాల్లో కొందరు లోకయుక్తలో ఫిర్యాదు చేయాలని సంసిద్ధమవుతున్నట్లు సమాచారం

# రెడ్డిపల్లి లో నిరుపేద ఇంటిని యంత్రాలతో యంత్రాలతో కూల్చివేత సిపిఐ శివకుమార్ కండన

ప్రజా భూమి ప్రతినిధి : శ్రీ కాళహస్తి రూరల్..



శ్రీకాళహస్తి రూరల్ ప్రాంతం ఉన్నటువంటి రెడ్డిపల్లి బీసీ కాలనీకి చెందినటువంటి మల్లికార్జున అప్పు చేసి నిర్మించుకున్నటువంటి ఇంటిని ప్రభుత్వ అధికారులు యంత్రాలతో తొలగించడం దారుణమని సిపిఐ నాయకులు మించల శివకుమార్ డిమాండ్ చేశారు ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఇంటి స్థలాలు లేక ప్రభుత్వ స్థలాల్లో నిర్మించుకున్నటువంటి నిరుపేద కుటుంబానికి సంబంధించినటువంటి మల్లికార్జున ఇంటికి ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా తొలగించడం దారుణమని దయపట్టారు రెడ్డిపల్లి లో ఇంటి స్థలాల కోసం గత పది సంవత్సరాలుగా అధికారులు కార్యాలయాలు చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగిన నిరుపేదలకు ఇంటి స్థలాలు సాగు భూములు ఇచ్చిన పాపాన పోలేదని మండిపడ్డారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేదలు లేని రాజ్యాన్ని తీసుకురమ్మని ప్రకటన చేస్తున్న చేస్తున్న క్రింద స్థాయిలో అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించడంలో పూర్తిగా విఫలమవుతున్నారని కొనియాడారు బడా భూస్వాములు స్థానికేతరులు దర్జాగా ప్రభుత్వ భూమిని కొల్లగొడుతున్న వారి జోలికి వెళ్ళగానే స్థానికంగా ఉన్నటువంటి నిరుపేదలు ఉన్నటువంటి భూములను కొల్లగొట్టడం మరి దారుణం అన్నారు కమ్యూనిస్టు పార్టీగా ఎన్నో సంవత్సరాలుగా రామాపురం వెడం తొండమనాడు అమ్మపాలెం సుబ్బా నాయుడు కండిగ కొత్తపాలెం మిట్ట రెడ్డిపల్లి ఎల్లంపల్లి ఎస్టీ కాలనీ గ్రామాలలో గత 15 సంవత్సరాలుగా ఎంతమందికి ఇంటి స్థలాలు సాగు భూములు ఎంతమందికి మంజూరు చేశారు అని సంబంధిత అధికారులు శ్వేత పత్రం విడుదల చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు స్వాతంత్రం వచ్చే 76 సంవత్సరముల కావస్తున్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల జీవన విధానం అధికారుల వల్ల మరి దారుణంగా పేదల జీవితాలు నలిగిపోతున్నాయని అని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం భూమలన్నీ ఆక్రమించుకున్నటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో మండలంలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అందరినీ సమీకరించి కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు..

# ఒకే కుటుంబంలో తండ్రి కొడుకులకు అందిన గిన్నిస్ వరల్డ్ రికార్డు సర్టిఫికెట్, మెడల్

ప్రజా భూమి ప్రతినిధి వరదయ్యపాలెం.




"హల్లెల్ మ్యూజిక్ స్కూల్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన శుభసందర్భముగా ఏప్రిల్ 8, 2026 న విజయవాడలోని హల్లెల్ మ్యూజిక్ స్కూల్ ప్రాంగణంలో 'అచీవర్స్ మీట్' (అచీవర్స్ మీట్ ) నిర్వహించబడింది. ఫిబ్రవరి 2, 2026న హైదరాబాదులో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధుల ఆద్వర్యం జరిగినది . ఈ బృహత్తర కార్యక్రమంలో 22 దేశాల నుండి 2,000 మంది కీబోర్డ్ వాయిద్యకారులు పాల్గొన్నారు. అందులో కీబోర్డ్ వాయించుటలో ప్రతిభను చూపిన 777 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ ప్రతిభావంతులకు ఈ స్కూలు వ్యవస్థాపకులు అగస్టిన్ దండింగి విజయవాడలో స్వయంగా సర్టిఫికేట్లు అందజేసి అభినందించారు. గతంలో ఎలియాజర్ పల్లిపట్టు విద్యారంగంలో తాను గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ లో పాల్గొని సర్టిఫికెట్ సాధించాడు. ఇలా ఒకే కుటుంబంలో తండ్రి కొడుకులకు గిన్నీస్ సర్టిఫికెట్స్ రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మన గ్రామానికి చెందిన ఎలియాజర్ పల్లిపట్టు కుమారుడు జెరుబ్బాబెల్ పల్లిపట్టు పాల్గొని, గిన్నిస్ వరల్డ్ రికార్డులో చోటు సంపాదించాడు. వీరు మన గ్రామానికి చెందిన నైస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు 4వ తరగతి చదువుతున్నాడు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం గ్రామ పెద్దలు అభినందించారు.



# బంగారు దుకాణాలలో ని డిజిటల్ తూకం మిషన్ల ను తనిఖీ చేసిన అధికారులు

ప్రజా భూమి ప్రతినిధి
సూళ్లూరుపేట.




తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో అసిస్టెంట్ కంట్రోలర్ లీగల్ మెట్రాలజీ టీం స్వామి ఆధ్వర్యంలో బంగారు షాపులను ఆకస్మిక తనిఖీ చేశారు. బంగారం కొనుగోలు, అమ్మకాల లావాదేవీలు, బిల్లుల నిర్వహణ, రిజిస్టర్ వివరాలు, వినియోగదారుల రికార్డుల ను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ తనిఖీలలో వ్యాపారులు ఉపయోగిస్తున్న డిజిటల్ తూకం మిషన్ల వినియోగం లోపాలను తనిఖీ చేసి యజమానులకు అవగాహన కల్పించారు. అనుమానాస్పద లావాదేవీలు, సరైన పత్రాలు లేకుండా జరుగుతున్న కొనుగోళ్లపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారు. కొన్ని దుకాణాల్లో కొనుగోలు బిల్లులు, జీఎస్టీ రికార్డులు, పాత బంగారం మార్పిడి వివరాలను అధికారులు తనిఖీ చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని లీగల్ మెట్రాలజీ డిపార్ట్మెంట్ అధికారులు హెచ్చరించారు. ఈ ఆకస్మిక తనిఖీలు సూళ్లూరుపేట పట్టణంలోని అన్ని బంగారం దుకాణాలలో నిర్వహించడం జరుగుతుందని, ఈరోజు బంగారు షాపు మూసి వేసినా మళ్లీ ఏదో ఒక రోజు కచ్చితంగా తనిఖీ చేయడం జరుగుతుందని అధికారులు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని, వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని విజిలెన్స్ అధికారులు సహకరించాలని తెలిపారు.

# తిరుపతి సమగ్ర అభివృద్ధికి పార్లమెంటరీ కమిటీ మద్దతు కోరిన తుడా ఛైర్మన్ 'డాలర్స్' దివాకర్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



తిరుపతి నగరంలోని తాజ్ హోటల్‌లో 'హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్' పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ (2025-26) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి. పాల్గొన్నారు. ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుపతి నగరాన్ని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దడానికి కేంద్ర ప్రభుత్వం నుంచి లభించాల్సిన ప్రత్యేక సహకారంపై కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా డాలర్స్ దివాకర్ రెడ్డి. మాట్లాడుతూ తిరుపతి కేవలం స్థానిక జనాభా కే కాక, ప్రతిరోజూ లక్షలాది మంది వచ్చే 'ఫ్లోటింగ్ పాపులేషన్' (యాత్రికులు) ఉన్న నగరమని, దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక పట్టణ అభివృద్ధి నిధులను సమకూర్చాలని తెలిపారు. అమృత్ 2.0 పథకం ద్వారా నగరంలో తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థలను మెరుగుపరచడంలో సాధించిన పురోగతిని వివరించారు. స్వచ్ఛ భారత్ మిషన్ - సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ద్వారా వ్యర్థాల నిర్వహణ,మెరుగైన పారిశుధ్య యంత్రాలు, చెత్త శుద్ధి ప్లాంట్ల ఏర్పాటుపై కమిటీ నివేదిక ఇచ్చారు. పేదలు మరియు సేవా రంగ కార్మికుల కోసం సరసమైన ధరల్లో గృహ నిర్మాణం చేపట్టడం,వీధి వ్యాపారుల కోసం ప్రత్యేకంగా 'ఆర్గనైజ్డ్ వెండింగ్ జోన్ల' ఏర్పాటు ద్వారా వారి జీవనోపాధి పెంచడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. కాలుష్య రహిత తిరుపతి కోసం ఎలక్ట్రిక్ బస్సులసంఖ్యను పెంచాలని, ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి మల్టీ-లెవల్ పార్కింగ్ కేంద్రాల అవశ్యకతను వివరించారు. కాలుష్య రహిత రవాణా కోసం ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్యను పెంచుతూ, మెరుగైన పార్కింగ్, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ వ్యవస్థ ఏర్పాటు చేయడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. తిరుపతి యొక్క వారసత్వాన్ని కాపాడుతూనే, భవిష్యత్ తరాల అవసరాలకు తగ్గట్టుగా సమగ్ర సుస్థిర అభివృద్ధి చేయడమే తుడా లక్ష్యమని డాలర్స్ దివాకర్ రెడ్డి.స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పార్లమెంటరీ కమిటీసభ్యులు, కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ ఉన్నతాధికారులు తుడా వైస్ చైర్మన్,మరియు స్థానిక ఎమ్మెల్యే, తుడా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి -జే ఎం ఓ డాక్టర్ నిర్మల్ అలెగ్జాండర్

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం



గ్రామాలలో ప్రజలు అంటు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కడప మలేరియా ఆఫీసర్ డాక్టర్ నిర్మల్ అలెగ్జాండర్ కోరారు. శుక్రవారం మండలంలోని సి.రామాపురం పంచాయతీ ఇందిరమ్మ కాలనీలో ఫ్రైడే - డ్రై డే కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులకు డ్రై డే యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే కీటక జనిత వ్యాధులు తరిమికొట్టొచ్చన్నారు. ప్రజలు డెంగ్యూ, చికున్ గున్య ,మలేరియా, ఫైలేరియా ,మెదడు వాపు వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించారు, ప్రతి శుక్రవారం అన్ని గ్రామాల్లో ఫ్రైడే - డ్రై డే నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. వేసవిలో ప్రజలు వడదెబ్బకు వైద్య ఆరోగ్య సిబ్బంది ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం కాలనీలో ఇంటింటికి వెళ్లి మహిళలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి జి మోహన్ బాబు, ఎం పి హెచ్ ఓ లు నిత్యపూజయ్య, రమేష్ బాబు ,పర్యవేక్షకులు సుబ్రహ్మణ్యం, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# రేషన్ కార్డులకు 100 శాతం ఈకేవైసీ చేయాలి



ప్రజా భూమి ప్రతినిధి
రామచంద్రపురం

మండలంలోని రేషన్ కార్డుదారులందరూ రెండు రోజుల్లో డీలర్ల వద్ద ఈ కేవైసీ చేసుకోవాలని తహశీల్దార్ యు మధుసూదన్ రావు తెలిపారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో ఎఫ్ పి షాప్ డీలర్లతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 రెవెన్యూ గ్రామాలలోని 31 చౌక దుకాణాలలో 28052 రేషన్ కార్డులకు గాను 26417 రేషన్ కార్డులకు ఈ కేవైసీ పూర్తయిందని,721 మంది ఐదు సంవత్సరాలు లోపు వయసు కలిగిన వారు ఉన్నారని, 914 మంది ఇంకా ఈ కేవైసీ నమోదు చేసుకోలేదని ఆయన తెలిపారు. సివిల్ సప్లై డిటి యుగంధర్ మాట్లాడుతూ ఈకేవైసీ నమోదు చేసుకొని వారు రేషన్ డీలర్ల వద్దకు వెళ్లి వెంటనే చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కేవైసీ ని 100% పూర్తి చేయాలని డీలర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో డీలర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆటెన్షన్ ప్లీజ్... అబ్బో గుంత - పడితే అంతే..

## పట్టణ నడిబొడ్డున యమ" డేంజర్"

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.



తిరుపతి జిల్లా సత్యవేడు పట్టణంలోని శ్రీకాళహస్తి మార్గంలో ఏర్పడ్డ గుంత యమ డేంజర్గా మారింది. గతంలో ఈ మార్గంలో వేసిన సిమెంట్ రోడ్డుకు నాణ్యత లోపించడంతో సిమెంట్ కంకర లేచిపోయి గుంతగా ఏర్పడ్డాయి.ఈ నేపథ్యంలో సత్యవేడు నుంచి ప్రతినిత్యం వందలాది లారీలు,ద్విచక్ర వాహనాలు శ్రీసిటీ,చిన్నపాండూరు,శ్రీకాళహస్తి వంటి పట్టణాలకు వెళ్తున్నాయి. అయితే ప్రధానంగా ద్విచక్ర వాహనాలు సిమెంట్ రోడ్డుకు ఏర్పడ్డ గుంతను దాటి వెళ్లాలంటే వాహనదారులు ప్రాణాలను అరిచేతిలో పెట్టుకోవాల్సిందే.ఇక్కడ ఎదురుగా వచ్చే వాహనాలను తప్పించాలన్న వాహనదారులు నానా తంటాలు పడాల్సి వస్తుంది.ప్రస్తుతం అకాల వర్షాలు పడుతున్నడంవల్ల ఈ గుంతలో నీరు చేరడంతో వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది. గత ఆరేడేళ్లుగా ఈ పరిస్థితి కొనసాగుతున్న దీన్ని బాగు చేయించడానికి సంబంధిత రోడ్లు భవనాల శాఖ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకున్న పాపాన పోలేదు.ఈ నేపథ్యంలోనే కొందరు స్థానిక ప్రజాప్రతినిధులు,పోలీస్ అధికారులు గతంలో సిమెంటు రోడ్డుకు ఏర్పడ్డ గుంతను తాత్కాలికంగా పూడ్చిన అది మూన్నాళ్ళ ముచ్చటగా మిగిలిపోయింది. పూడ్చిన గుంతలో సిమెంటు కాంక్రీట్ లేచిపోవడంతో మళ్లీ యదాస్థితిగా మారిపోయింది. ప్రస్తుతం సత్యవేడులో రాబోవు బుధ,గురువారాల్లో గంగ జాతర వైభవ్వేతంగా నిర్వహించడానికి గంగ జాతర ఉత్సవ కమిటీ ఏర్పాట్లు చేస్తోంది.అయితే పట్టణంలోని శ్రీకాళహస్తి మార్గం గోపి హోటల్ ఎదుట సిమెంట్ రోడ్డుకు ఏర్పడ్డ గుంత దర్శనమివ్వడంతో వాహనదారులకు ప్రమాద హేతువుగా మారుతోంది. అబ్బోగుంత పడితే అంతే.. అంటూ వాహనదారులు పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా దీనిపై అధికారులు స్పందించి రానున్న గంగజాతరను దృష్టిలో ఉంచుకొని ప్రమాదానికి నెలవుగా మారిన గుంతను పూడ్చడానికి తగు చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు పలువురు కోరుతున్నారు.

## జిల్లాలో గర్భిణీ స్త్రీల గురించి వైద్య సిబ్బందికి అవగాహన సదస్సు - ఆర్డీవో ఏ మురళి



ప్రజా భూమి,కడప సిటీ :
జిల్లా కడప రెవెన్యూ డివిజనల్ అధికారి ఏ.మురళి అధ్యక్ష తన పి.సి.,పి. ఎన్. డి. టి. స ట్టముపై ఎన్.డి.ఎల్.ఎం.ఎం.ఏ.ఏ., ఎస్.డి.ఎల్.ఏ.సి.సమి క్షా సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావే శములో పి.సి.పి.ఎన్.డి.టి.నోడల్ ఆ ఫీసర్ డాక్టర్ జె. ప్రవీణ్ కుమా ర్ కడప డివిజన్ పరిధిలోని స్కానింగ్ సెంటర్లను వాటి ప నితీరును పరిశీలించి, అను మానిత స్కాన్ సెంటర్స్ పై డెకాయఆపరేషన్నిర్వహించి తగుచర్యలుతీసుకోవలసిందిగా కోరడమైంది. ప్రాధమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఐ సి డీస్ సిబ్బంది పరిధిలోని గర్భ వతులకు,వారి కుటుంబ స భ్యలకు గర్భస్థ పూర్వ పిండ పిండ లింగ నిర్ధారణ చట్టం గురించి,ఆడబిడ్డల ప్రాముఖ్య త గురించి వివరించాలని తె లియజేసారు. కడప రెవెన్యూ డివిజనల్ అధికారి ఏ. మురళిమాట్లాడుతూ స్కానింగ్ సెంటర్ల మీద ఆకస్మిక తనిఖీలు చేయాలని,ఎవరైనా లింగ ని ర్ధారణకు పాల్పడిన యెడల వారిపై కఠిన చర్యలు తీసుకో వాలని సూచించారు.మీటింగ్ కు హాజరైన అధికారులందరికీ వారి వారి పరిధిలో చైల్డ్ మ్యా రేజెస్,టీనేజ్ ప్రెగ్నెన్సీస్, ఆడ పిల్లల ప్రాముఖ్యత గురించి గ్రామసభలు నిర్వహించి త ద్వారా ప్రజలలో అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఈ సమావేశములో డాక్టర్ ర బ్బాని గైనకాలజిస్ట్,డాక్టర్ డే విడ్ చక్రవర్తి రేడియాలజిస్ట్, డాక్టర్ బాలకృష్ణ పీడియాట్రీ షన్,డెమో భారతి, వన్ టౌన్ సిఐ చిన్న పెద్దయ్య, విజయ ఫౌండేషన్ కిరణ్, ఉషారాణి పాజిటివ్ నెట్వర్క్ సొసైటీ కడప, సూపర్వైజర్ సరితా దేవి, ఎం సుగుణ,డెమో సి బ్బంది పాల్గొన్నారు.

## కమనీయంగా శ్రీ శ్రీనివాస కళ్యాణం



ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు
తిరుపతి జిల్లా వాకాడు మండలం గంగన్నపాళెం గ్రామంలో లోక కళ్యాణార్థం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభ వంగా జరిగింది. బాలిరెడ్డిపాళెం గ్రామంలోని శ్రీ పట్టాభిరామాల యం కేంద్రంగా నడపబడుతున్న శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో వంజివాక రమణయ్య, రాధిక, సుబ్రహ్మణ్యం, సామ్రాజ్యం ,శ్రీనివాసులు,ప్రసూన దంపతులు కన్యాదాతలుగా వ్యవహరించారు. తిరుపతి జిల్లా అర్చక సలహా మండలి సభ్యులు దీవి అనంతాచార్యులు శ్రీ వైఖానస ఆగమోక్తంగా కళ్యాణ ఘట్టాలను వివరిస్తూ విష్వక్సేన ఆరాధన,పుణ్యాహవాచనం,కంకణ ధారణ,వస్త్ర సమర్పణం,మాంగళ్య ధారణ,యజ్ఞోపవీత ధారణ,తలంబ్రాలు కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రత్యేకంగా తెప్పించిన వివిధ రకాలైన సుమారు వంద కేజీల పుష్పాలతో కళ్యాణం అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి శ్రీ పుష్పయాగం అరసి నరేష్ శర్మ,కోన సాయిబాబు,సతీష్ శర్మ లు అత్యంత వైభవంగా జరిపించారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదం వినియోగం,అన్నప్రసాద వితరణ ఏర్పాట్లు చేశారు. కోటకు చెందిన శాంతి నృత్యాలయం చిన్నారుల శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు, విద్వాన్ వరద వేంకట సుబ్రహ్మణ్య వినోద్ కుమార్ అన్నమాచార్య కీర్తనలు,అంకయ్య బృందం నాదస్వర కచేరి భక్తులను అలరింపచేశాయి. కార్యక్రమంలో పోలయ్య,సుబ్బయ్య,మహేంద్ర తదితరులు పాల్గొన్నారు

## పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణపై ఎంఈఓల పరిశీలన

### నెలవాయి జడ్పీ హైస్కూల్‌లో రెమిడియల్ తరగతుల తనిఖీ



ప్రజాభూమి ప్రతినిధి, బుచ్చినాయుడు కండ్రిగ
తిరుపతి జిల్లా బి.ఎన్.కండ్రిగ మండల విద్యాశాఖ అధికారులు శుక్రవారం మండలంలోని నెలవాయి జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించి పదో తరగతిలో అనుత్తీర్ణులైన విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ తరగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బోధిస్తున్న విధానాన్ని గమనించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రతి అంశాన్ని సులభంగా అర్థమయ్యే విధంగా బోధించాలని సూచించారు. పదో తరగతి ఫలితాల్లో మెరుగైన ఉత్తీర్ణత సాధించేందుకు రెమిడియల్ తరగతులు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. అనుత్తీర్ణులైన విద్యార్థులను నిరుత్సాహపడనీయకుండా వారికి మానసిక ధైర్యం కల్పిస్తూ అదనపు శిక్షణ అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని కోరారు. పాఠశాలలో హాజరు శాతం, బోధన విధానం, విద్యార్థుల అభ్యాస స్థాయిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తోందని, ఉపాధ్యాయులు సమర్థవంతంగా అమలు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కే,రమణయ్య ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వర్ణ రథముపై ఊరేగిన శ్రీదేవి- భూదేవి- సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి..!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:
శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక వసంతోత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం నిర్వహించిన స్వర్ణరథోత్సవం భక్తి పారవశ్యంలో కన్నుల పండుగగా జరిగింది. దివ్య కాంతులతో మెరిసిన స్వర్ణరథంపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు అభయ కటాక్షాలు ప్రసాదించారు. "గోవిందా... గోవిందా..." నామస్మరణల మధ్య మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగడం విశేషంగా ఆకట్టుకుంది. మంగళ వాయిద్యాలు, వేద పండితుల మంత్రోత్సవాలు నడుమ, భక్తులు అడుగడుగునా, హారతులతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగాయి. ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాల, కొలువు, పంచాంగ శ్రవణం, సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులను వసంత మండపానికి తీసుకువచ్చి ఆస్థానం నిర్వహించారు. మధ్యాహ్నం జరిగిన స్నపన తిరుమంజనంలో పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్లు, పసుపు, చందనంతో పవిత్ర అభిషేకం నిర్వహించి స్వామివారికి విశేష సేవలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డిప్యూటీ ఈవో వరలక్ష్మి, సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు మునికుమార్, ధనశేఖర్, ఇంజనీరింగ్ అధికారులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన వైఎస్సార్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్

### విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల
స్థానిక వైఎస్సార్ క్రికెట్ స్టేడియంలో గత 40 రోజులుగా ఉత్సాహంగా కొనసాగిన వైఎస్సార్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ యువత, క్రికెట్ అభిమానుల కేరింతల మధ్య విజయవంతంగా శుక్రవారంతో ముగిసింది. ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి సహాయ సహకారాలతో, మాజీ కౌన్సిలర్ కోడి రమణ, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, నిరంజన్ రెడ్డి ల స్పాన్సర్‌షిప్‌తో ఈ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించబడింది. ఫైనల్ మ్యాచ్‌లో సాయి గణేష్ ఎలెవెన్స్, పోలీస్ ఎలెవెన్స్ జట్లు తలపడగా, సాయి గణేష్ ఎలెవెన్స్ జట్టు విజేతగా నిలిచింది. పోలీస్ ఎలెవెన్స్ రన్నర్స్‌గా నిలిచింది. అలాగే భాకరాపురం టీమ్, నాయక్ టీమ్ మంచి ప్రతిభ కనబరిచాయి. టోర్నమెంట్‌లో విజయం సాధించిన క్రీడాకారులకు మున్సిపల్ ఇంచార్జ్ వైస్ మనోహర్ రెడ్డి , మాజీ చైర్మన్ వరప్రసాద్ , పట్టణ అధ్యక్షులు హాల్ గంగాధర్ రెడ్డి,పట్టణ ఉపాధ్యక్షు లు పార్నపల్లి కిషోర్ ల చేతుల మీదుగా బహుమ తులు అందజేశారు. ఇటువంటి క్రీడా టోర్నమెంట్ నిర్వహించిన ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి కి క్రీడాకారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టోర్నీ నిర్వాహకులు శ్రావణ్ రెడ్డి, ఖాదర్, గిరి, శేషు, సతీష్, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలోని పి.ఆర్. గెస్ట్ హౌస్‌లో ప్రజా విన్నపాల స్వీకరణ





ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి
నియోజకవర్గ నలుమూలల నుండి వచ్చిన ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నాను. ముఖ్యంగా ఈరోజు వచ్చిన అర్జీలలో అధిక శాతం రెవెన్యూ సమస్యలే ఉండటం గమనార్హం. గత వైకాపా పాలనలో ఆ పార్టీ నాయకులు రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా అస్తవ్యస్తం



చేశారు. వారి స్వార్థ ప్రయోజనాల కోసం భూ రికార్డులను తారుమారు చేసి, సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేశారు. వైకాపా హయాంలో జరిగిన ఈ రెవెన్యూ గందరగోళం వల్ల నేడు సామాన్యులు తమ సొంత భూముల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అందిన ప్రతి విన్నపాన్ని నిశితంగా పరిశీలించి, చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించాను. గత ప్రభుత్వ అవినీతిని ప్రక్షాళన చేసి, పారదర్శకమైన పాలనను అందించడమే మన కూటమి ప్రభుత్వ లక్ష్యం.

## టిడిపి నేతకు ఘన సన్మానం



ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు
వాకాడు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, తిరుపతి జిల్లా పార్లమెంట్ రైతు ఉపాధ్యక్షుడు,తూపిలి చెరువు సంఘం అధ్యక్షులు తిరుమూరు శ్రీనివాసులు రెడ్డికి నెల్లిపూడి సచివాలయంలో శుక్రవారం నెల్లిపూడి పంచాయతీ ఇన్చార్జి కల్లూరు హరీష్ బాబు నాయుడు చేతుల మీదుగా పూలమాలు వేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఏవో వ్యవసాయ శాఖ దీప, బ్యారేజీ ఏఈ శ్రీనివాసులు,తిరుపతి జిల్లా పార్లమెంటు అధికార ప్రతినిధి కుంచం దయాకర్, నెల్లూరు సుధాకర్ రెడ్డి, టిడిపి నేత మధుసూదన్ రెడ్డి, టిడిపి నాయకులు ఇంగిలాల వెంకటేశ్వర్లు, హరికృష్ణ రెడ్డి, నెల్లిపూడి పంచాయతీ పరిధిలోని టిడిపి నాయకులు పలువురు ఆయనకు పూలమాలు వేసి శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా సన్మాన గ్రహీత శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ నెల్లిపూడి పంచాయతీ పరిధిలోని ప్రజలతో పాటు రైతులందరూ నన్ను గుర్తించి సన్మానించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు, స్వర్ణముఖి బ్యారేజీ నందు ఉన్న రైతులందరికీ రెండు కార్లు పంట పండించే విధంగా తగినంత నీరును తీసుకురావడం తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.

## ఖరీఫ్ రైతుకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

### - వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

ప్రజా భూమి ప్రతినిధి,అమరావతి
రాష్ట్రంలో ఖరీఫ్--2026 సీజన్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు వ్యవసాయశాఖ సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతోందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, సాగునీరు సమయానికి అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందన్నారు. 2026-27 సంవత్సరానికి రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా రూ.294 కోట్ల బడ్జెట్‌తో 7.46 లక్షల క్వింటాళ్ల విత్తనాలను రైతులకు రాయితీపై సరఫరా చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించడం ద్వారా అధిక దిగుబడులు సాధించేలా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఖరీఫ్--2026 సీజన్‌కు అవసరమైన 93 వేల క్వింటాళ్ల పచ్చిరొట్ట ఎరువు విత్తనాలను గత సంవత్సరాల మాదిరిగానే 50 శాతం రాయితీపై సరఫరా చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే 30 వేల క్వింటాళ్ల పచ్చిరొట్ట విత్తనాలను సేకరించి రైతు సేవా కేంద్రాల ద్వారా పంపిణీకి సిద్ధం చేసినట్లు చెప్పారు. మిగిలిన అవసరాల కోసం టీజీఎస్ డీసీ, హెచ్‌ఐఎల్, ఎన్ఎస్ సీ, ఆంగ్రూ సంస్థల ద్వారా అదనపు విత్తనాల సేకరణ చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ ఏడాది 2.20 లక్షల క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలను 40 శాతం రాయితీపై పంపిణీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. వేరుశనగ విత్తనాల సేకరణకు సంబంధించిన టెండర్ ప్రక్రియ పూర్తయిందని, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా మే 20 నుంచి రైతు సేవా కేంద్రాల ద్వారా పంపిణీ ప్రారంభమవుతుందని చెప్పారు. అలాగే 1.62 లక్షల క్వింటాళ్ల వరి విత్తనాలను మే 15 నుంచి రాయితీపై రైతులకు అందజేయనున్నట్లు వెల్లడించారు. చిరుధాన్యాలు, అపరాలు తదితర ఇతర విత్తనాలను జూన్ 15 నుంచి రైతు సేవా కేంద్రాల ద్వారా పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఏపీ సీడ్స్ ద్వారా సరఫరా చేసే ప్రతి విత్తనాన్ని సంబంధిత ప్రయోగశాలల్లో నాణ్యతా పరీక్షలు నిర్వహించిన తరువాత మాత్రమే రైతు సేవా కేంద్రాలకు పంపిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలే అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. 2025-26 సంవత్సరం నుంచి గ్రామీణ విత్తనోత్పత్తి పథకానికి ప్రత్యామ్నాయంగా కొత్త విత్తన రకాల పెంపొందించడానికి తోడ్పాటు అనే సవరించిన సమగ్ర పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా ఇప్పటివరకు 1,03,901 క్వింటాళ్ల విత్తనోత్పత్తి జరిగిందని, 2026-27 సంవత్సరానికి 1,20,678 క్వింటాళ్ల విత్తనోత్పత్తి లక్ష్యంగా ప్రణాళిక రూపొందించామని చెప్పారు.

## ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి

### -సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య



ప్రజాభూమి,పులివెందుల
పట్టణ పరిధిలోని శ్రీరామ్ టెంపుల్, రాజీవ్ నగర్ కాలనీలలో శుక్రవారం "ఫ్రైడే--డ్రైడే" కార్యక్రమాన్ని సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమములో దోమకాటు వల్ల వచ్చు వ్యాధులు గురించి అవగాహనా కల్పిం చి, కరపత్రాలు పంపిణిచేసి నిల్వల నీటిని తొలగించడమైనది. ఈ సందర్భంగా సిద్దయ్య మాట్లాడుతూ, డెంగ్యూ, మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని తెలిపా రు. ప్రతి శుక్రవారం ఇంటి పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించడం, నీటి పాత్రలను శుభ్రపరచ డం, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, కూలర్లు, ఫ్రిజ్ ట్రేలు వంటి వాటిలో నీరు నిల్వ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సిద్దయ్య సూచించారు. ప్రతి కుటుంబం వారానికి ఒక రోజు "డ్రైడే" పాటిస్తే దోమల పెరుగుదలను సమర్థవంతంగా అరికట్టవ చ్చని పేర్కొన్నారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ హెప్సిబా, ఆరోగ్య కార్యకర్తలు శేషగిరి నాయక్, చిన్ని, స్వర్ణ, లక్ష్మి ఆశా కార్యకర్తలు, సునీత, లక్ష్మి దేవి పాల్గొన్నారు.

## రైతన్నకు అండగా కడూరు సహకార పరపతి సంఘం

### ఖరీఫ్ సీజన్‌లో యూరియా పంపిణీ ప్రారంభం..

### దళారుల దోపిడీకి చెక్



ప్రజాభూమి ప్రతినిధి, వరదయ్య పాలెం
ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఎరువుల కొరత లేకుండా సకాలంలో అందించేందుకు వరదయ్య పాలెం మండలం కడూరు సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో యూరియా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతులు తమ రైతు కార్డులను నమోదు చేసుకుంటే తొలి విడతలో ఎకరాకు ఒక యూరియా బస్తాను కేవలం రూ.270కే అందజేస్తున్నట్లు సహకార పరపతి సంఘం చైర్మన్ ఆణిముత్యం నందకిషోర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచి దళారుల దోపిడీకి అడ్డుకట్ట వేయడమే లక్ష్యమన్నారు. "రైతు బాగుంటేనే గ్రామం బాగుంటుంది" అనే ఉద్దేశంతో రైతులకు సకాలంలో అవసరమైన ఎరువులు అందించే చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. వ్యవసాయానికి అవసరమైన ప్రతి సహాయం అందించేందుకు సహకార పరపతి సంఘం ఎల్లప్పుడూ రైతు పక్షాన నిలుస్తుందని తెలిపారు. రైతులు అధికారిక కేంద్రాల నుంచే ఎరువులు పొందాలని, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, సహకార సంఘం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఎఫ్2 ఫ్యామిలీ పార్క్ రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి దంపతులు



ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి
శ్రీకాళహస్తి పట్టణంలోని స్కిట్ కాలేజ్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎఫ్2 ఫ్యామిలీ పార్క్ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మరియు వారి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి రెస్టారెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీకాళహస్తిలో కొత్త వ్యాపార సంస్థలు ప్రారంభమవడం ఆనందదాయకమని, యువ పారిశ్రామికవేత్తలు ముందుకు రావడం ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. కుటుంబ సభ్యులు ప్రశాంత వాతావరణంలో సమయం గడిపేలా ఈ ఫ్యామిలీ పార్క్ రెస్టారెంట్‌ను అందంగా తీర్చిదిద్దడం అభినందనీయమని పేర్కొన్నారు. రెస్టారెంట్ యాజమాన్యానికి ఆయన శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపారం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, అభిమానులు, టిడిపి నాయకులు మరియు పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## దివంగత సీఎం నేదురుమల్లి జనార్దన్ రెడ్డి వర్ధంతి మే 9న ఘనంగా జరగనుంది



ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ నేదురుమల్లి జనార్దన్ రెడ్డి 12వ వర్ధంతి సందర్భంగా వెంకటగిరి నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఉదయం 7:00 గంటలకు వాకాడు స్వర్ణముఖి బ్యారేజ్ వద్ద ఉన్న నేదురుమల్లి జనార్దన్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించను న్నట్లు నేదురుమల్లి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. అనంతరం వాకాడులోని నేదురుమల్లి స్వగృహంలో అల్పాహార విందు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం గా జరగనుంది

## ఖరీఫ్ 2026 కు గాను యూరియా కార్డు పొంది ఉండాలని -మండల వ్యవసాయ అధికారి ఆర్మూర్ దాసు



ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు
వాకాడు మండలం లోని వరి నాటు రైతులు అందరూ ఖరీఫ్ 2026కు గాను యూరియా కార్డు పొంది ఉండాలని మండల వ్యవసాయ అధికారి ఆర్మూర్ దాసు సూచించారు. రైతులు ఆయా గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా యూరియా పంపిణీ కార్డులను పొందవచ్చు నన్నారు. ఖరీఫ్ 2025 ఇ-క్రాప్ ఆధారంగా కార్డుల పంపిణీ ఉ ంటుందన్నారు. ఒకవేళ రైతులు గత సంవత్సరం ఇ-క్రాప్ చేసుకోకపోయినా క్షేత్రస్థాయిలో పరిశీలించి కార్డులను ఇవ్వగలరని, కావున రైతులు అందరూ గమనించి కార్డు పొందాలన్నారు. అలాగే వ్యవసాయ పనిముట్లకు సంబంధించి మండలానికి 10.45 లక్షల (పది లక్షలు) బడ్జెట్ కేటాయించినట్లు, ఇందులో భాగంగా వ్యవసాయ ట్రాక్టరు పనిముట్లు, స్ప్రేయర్లు రాయితీతో పొందవచ్చునన్నారు. దీనికి గాను ఆయా రైతు సేవా కేంద్రం వద్దగాని లేదా ఆన్లైన్ లో ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు.

# అమరావతి నడిబొడ్డున అంతర్జాతీయ ఆతిథ్యం

**రాజధానిలో గ్లోబల్ వైబ్స్**

**అమరావతిలో 'కోర్టుయార్డ్ బై మారియట్' హోటల్‌కు భూమి పూజ.. పాల్గొన్న మంత్రులు కందుల దుర్గేష్, టీజీ భరత్**

**అమరావతిని గ్లోబల్ సిటీగా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం: మంత్రి కందుల దుర్గేష్**



అమరావతి ప్రజాభూమి ప్రతినిధి

నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో పర్యాటక, పారిశ్రామిక రంగాలు సరికొత్త పుంతలు తొక్కుతున్నాయి. కృష్ణా తీరానికి సమీపంలో రాజధాని నడిబొడ్డున ప్రతిష్టాత్మక 'కోర్టుయార్డ్ బై మారియట్' హోటల్ ప్రాజెక్టుకు శుక్రవారం ఘనంగా భూమి పూజ నిర్వహించారు. సదరన్ గ్లోబ్ హోటల్స్ & రిసార్ట్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో పర్యాటక మంత్రి కందుల దుర్గేష్, పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ "ప్రజా రాజధాని అమరావతిలో అంతర్జాతీయ బ్రాండ్ అయిన 'మారియట్' హోటల్ శంకుస్థాపన జరగడం శుభపరిణామం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ ప్రకారం అమరావతిని గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దుతున్న క్రమంలో ఇటువంటి భారీ ప్రాజెక్టులు పర్యాటక రంగానికి వెన్నెముకగా నిలు స్తాయి.మారియట్ గ్రూప్ ప్రమాణాలకు అనుగుణంగా 175 రూమ్స్, విశాలమైన స్విమ్మింగ్ పూల్, బ్యాంకెట్ హాల్, బిజినెస్ లాంజ్, మల్టీ కుజీన్ రెస్టారెంట్ తదితర సకల హంగులతో రాజధా నికి వచ్చే అంతర్జాతీయ పర్యాటకులకు, వ్యాపారవేత్తలకు ఇది అత్యున్నత స్థాయి వసతిని కల్పిస్తుంది" అని పేర్కొన్నారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం లింగాయపాలెంలోని ఏపీ సీఆర్డీయే కార్యాలయం ఎదురుగా నిర్మితమవుతున్న ఈ హోటల్ 2028 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని హోటల్ ప్రతినిధులు వెల్లడించారు. అమరావతి లాంటి అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో తాము ఈ హోటల్ నిర్మిస్తుండటం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. సదరన్ ట్రావెల్స్, గ్లోబ్ సివిల్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్, డెల్టా ప్యూర్ కంపెనీలు ఈ ప్రాజెక్టులో కీలక భాగస్వాములుగా వ్యవహరిస్తున్నాయి. రాజధాని ప్రాంతంలో అంతర్జాతీయ స్థాయి ఆతిథ్య రంగానికి ఈ ప్రాజెక్ట్ ఒక చిరునామాగా మారుతుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



## ఆపదలో ఉన్న విలేకరికి అండగా.. ఆర్కే రామకృష్ణ ఔదార్యం

**రోడ్డు ప్రమాదంలో గాయపడిన రిపోర్టర్‌ను స్వయంగా ఆసుపత్రికి తరలింపు మానవత్వాన్ని చాటుకున్న నేతపై సర్వత్రా ప్రశంసలు**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

రాజకీయాలు అంటే కేవలం పదవులు, విమర్శలు మాత్రమే కాదు.. సాటి మనిషి ఆపదలో ఉన్నప్పుడు స్పందించే గుణమని ఆర్కే రామకృష్ణ మరోసారి నిరూపించారు. ప్రమాదానికి గురై అపస్మారక స్థితిలో ఉన్న ఒక విలేకరిని కాపాడి, తనలోని మానవత్వాన్ని చాటుకున్నారు.ఘటన వివరాల్లోకి వెళ్తే..మచిలీపట్నంలోని హోటల్ వాణి సమీపంలో శుక్రవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో బిగ్ టివి న్యూస్ రిపోర్టర్ దేవన బోయిన రాజేష్ తీవ్రంగా గాయపడి, రక్తపు మడుగులో అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారు. సరిగ్గా అదే సమయంలో అటుగా వెళ్తున్న ఆర్కే రామకృష్ణ, గడ్డం రాజు ఈ ప్రమాదాన్ని గమనించారు.వాహనంలోనే ఆసుపత్రికి..క్షణం కూడా ఆలస్యం చేయకుండా, అంబులెన్స్ కోసం వేచి చూడకుండా ఆర్కే రామకృష్ణ తన సొంత వా హనంలోనే గాయపడిన రాజేష్‌ను చికిత్స నిమిత్తం మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తర లించారు. ఆసుపత్రికి చేరుకున్నాక అక్కడి వైద్యులతో మాట్లాడి, బాధితుడికి మెరుగైన అత్యవసర చికిత్స అందేలా పర్యవేక్షించారు.ధైర్యం చెప్పిన తీరు అమోఘంకేవలం ఆసుపత్రిలో చేర్పించడమే కాకుండా, రాజేష్ కుటుంబ సభ్యులు మరియు స్నేహితులు అక్కడకు చేరుకునే వరకు రామకృష్ణ అక్కడే ఉండి వారికి ధైర్యం చెప్పారు. బాధితుడికి అవసరమైన వైద్య ఖర్చులు లేదా ఇతర సహాయ సహకారాలు అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని భరోసా ఇచ్చారు.ఆపదలో ఉన్న వ్యక్తి వృత్తిని గానీ, ప్రాంతాన్ని గానీ చూడకుండా తక్షణమే స్పందించిన ఆర్కే రామకృష్ణ సేవాభావాన్ని స్థానికులు మరియు జర్నలిస్టు లోకం ప్రశంసలతో ముంచెత్తుతోంది. మానవత్వమే అసలైన రాజకీయం అని ఆయన నిరూపించారని పలువురు కొనియాడారు.

## కేడీసీసీ బ్యాంకు భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు: నెట్టెం రఘురాం




ప్రజల దాహార్తినికి చలివేంద్రం ఏర్పాటు

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి:

ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్ పర్సన్ నెట్టెం రఘురామ్ పిలుపు మేరకు జిల్లాలో ఉయ్యూరు బ్రాంచి నందు చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఉయ్యూరు బ్రాంచి పరిధిలోని చైర్‌పర్సన్లు, స్థానిక ప్రజాప్రతినిధులు నాయకుల ఆధ్వర్యంలో, సీఈఓ శ్యాం మనోహర్ పర్యవేక్షణలో స్థానిక బ్రాంచ్ చీఫ్ మేనేజర్ సిబ్బంది సమన్వయంతో ఈ సేవా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు కేడీసీసీ బ్యాంక్ చేపట్టిన ఈ సామాజిక సేవా కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు హర్షాతిరేకాలతో అభినందించారు. మండుటెండల్లో ప్రజలకు అండగా నిలుస్తూ మానవతా దృక్పథంతో బ్యాంక్ నిర్వహిస్తున్న సేవలు ప్రశంసనీయమని పలువురు కొనియాడారు. చైర్మన్ నెట్టెం రఘురామ్ నిరంతర సహకారం, ప్రోత్సాహంతో ప్రజలకు ఉపయోగపడే ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ అధికారులు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలతో ప్రజాసేవే లక్ష్యంగా కేడీసీసీ బ్యాంక్ ముందుకు సాగుతోందని, భవిష్యత్తులో కూడా ప్రజలకు అండగా నిలిచే మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని అధికారులు తెలిపారు.

## హ్యుమానిటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం




మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి: హ్యుమానిటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మచిలీపట్టణం లోని పరాసుపేట నందు చలివేం ద్రాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతి థిగా సి. భార్గవ (కృష్ణాజిల్లా అసిస్టెం ట్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరిటెండెంట్) పాల్గొని చలివేంద్రంలో ప్రారంభించారు. గౌరవ అతిథి సాయి స్వరూప్ ( విశ్రాంత ఎక్సైజ్ సి. ఐ ) తో కలిసి బాటసారులకు చల్లటి మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ షైక్ నూర్జహాన్, ట్రెజరర్ నాగూర్ హుస్సేన్, గౌరవ సలహాదా రులు కాగిత సాంబశివరావు, వి. సత్య నారాయణ మూర్తి, మణి కుమారి తదితరులు పాల్గొన్నారు.

## అవనిగడ్డ ఎమ్మెల్యేను కలిసిన నూతన డీపీఓ ధనలక్ష్మి



అవనిగడ్డ/ప్రజాభూమి ప్రతినిధి

జిల్లా పంచాయతీ అధికారిణిగా ఇటీవల నూతన బాధ్యతలు చేపట్టిన ఎం.ధనలక్ష్మి శుక్రవారం అవనిగడ్డలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలమొక్క అందించి సత్కరించారు. కొద్దిసేపు ఆయనతో సమావేశమై నియోజకవర్గ అభివృద్ధి అంశాలు చర్చించారు. గ్రామ అభివృద్ధి ప్రణాళిక తయారులో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు చురుకుగా పని చేసేలా కృషి చేయాలని ఎమ్మెల్యే డీపీఓను కోరారు. కార్యక్రమంలో డీ.ఎల్.పీ.ఓ రజావుల్లా, డిప్యూటీ ఎంపీడీఓలు కే.టీ.సుందరి, చంద్రశేఖర్, పంచాయతీ ఈఓ తోట శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.






## సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య కు ఘన సన్మానం

ప్రజాభూమి ప్రతినిధి,చల్లపల్లి:

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్యను చల్లపల్లిలో పూలే అభిమాన సంఘం ప్రతినిధులు మనంగా సత్కరించారు. రైతుసంఘం రాష్ట్రసమితి సమావేశాల్లో పాల్గొనేందుకు వచ్చిన ఈశ్వరయ్యను శుక్రవారం మధ్యాహ్నం వారు మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సన్మానించారు. విశ్రాంత ఈవోఆర్డీ దాసి సీతారామరాజు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు, ఉప్పల సాంబశివరావు, మీర్ రిజ్వాన్, నడకుదురు లీలాబ్రహ్మేంద్ర జగ్గవరపు బాబూరావు, బత్తుల ప్రసాద్, అల్లూరి బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా వర్సిటీ పీజీ, ఫార్మసీ ఫలితాలు విడుదల

**- ఫలితాలను వెల్లడించిన వీసీ ప్రొఫెసర్ కూన రాముజీ**

**- ఈ నెల 20 వరకు రీ-వాల్యూయేషన్ దరఖాస్తుకు ఛాన్స్**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి




కృష్ణా విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వ హించిన వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలు విడుదలయ్యాయి. విశ్వవిద్యాలయ ఉపకులపతి (వైస్ ఛాన్సలర్) ప్రొఫెసర్ కూన రాముజీ శుక్రవారం ఈ ఫలితాలను అధికారికంగా విడుదల చేశారు. ఈ మేరకు పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ పి. వీరబ్రహ్మాచారి ఒక ప్రకటనలో వివరాలను వెల్ల డించారు.విడుదలైన ఫలితాల వివరాలుపీ జీ, ఎంబీఏ, ఎంసీఏ: మొదటి సెమిస్టర్ ఫలితాలు.బి.ఫార్మసీ మొదటి మరియు ఎనిమిదవ సెమిస్టర్ ఫలితాలు.యూజీ మొదటి సెమిస్టర్ రీ-వాల్యూయేషన్ (పునఃసమీక్ష) ఫలితాలు.విద్యార్థులు తమ ఫలితాల కోసం విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్‌ను సంప్రదించాలని అధికారులు సూచించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను వీసీ ప్రొఫెసర్ కూన రాముజీ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్. ఉష అభినందించారు. విద్యా ర్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, విశ్వవిద్యాలయానికి గర్వకారణంగా నిలవాలని వారు ఆకాంక్షించారు. రీ-వాల్యూయేషన్ గడువుపీజీ, ఎంబీఏ, ఎంసీఏ మరియు బి.ఫార్మసీ మొదటి సెమిస్టర్ పరీక్షలకు సంబంధించి రీ-వాల్యూయేషన్ కోరుకునే విద్యార్థులు ఈ నెల 20-05-2026 లోపు నిర్ణీత ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని పరీక్షల నియంత్రణాధికారి స్పష్టం చేశారు.

## కోడూరులో ఘనంగా మండలి వెంకట కృష్ణారావు, శత జయంతి వేడుకలు



అవనిగడ్డ/కోడూరు ప్రజాభూమి ప్రతినిధి

ఎం వి కృష్ణారావు శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు కోడూరు ప్రధాన సెంటర్లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన, మందపాకల గ్రామ జనసేన పార్టీ నాయకులు కడవ కోళ్ల నాంచారయ్య మరియు గాదె వేంకటేశ్వర రావు దివిసీమ గాంధీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, ఎం వి కృష్ణారావు శత జయంతి ఉచ్చవాలు ఆగస్టు 4 నుంచ్చి నిర్విరామంగా కొనసాగుతున్నాయి.ఈ కార్యక్రమ లో జనసేన పార్టీ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- రోడ్డు భద్రత, శక్తి యాప్‌పై అవగాహన**

**- సీఐ టి. నరసింహులు**

ప్రజాభూమి, వేంపల్లె

జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సీఐ టి. నరసింహులు స్థానిక పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ప్రజలకు రోడ్డు భద్రతా నిబంధనలు, శక్తి యాప్ వినియోగం, సైబర్ నేరాలపై అవగాహన, జూదం నిర్మూలన, మాదకద్రవ్యాల నియంత్రణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సైబర్ మోసాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో అపరిచితుల ఫోన్ కాల్స్, లింకులు, ఓటీపీలు, బ్యాంకు వివరాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సీఐ సూచించారు. మహిళల భద్రత కోసం రూపొందించిన శక్తి యాప్‌ను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని తెలిపారు. అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు. యువత జూదం, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సీఐ నరసింహులు కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కిశోర వికాసం సమ్మర్ సెషన్ మూడోవ ప్రోగ్రాం

ప్రజాభూమి నందిగామ :

చందర్లపాడు మండలం చందర్లపాడు గ్రామం లో శుక్రవారం అంగన్వాడి కేంద్రం తోమిదోవ నందు కిషోరీ వికాసం సమ్మర్ సెషన్ మూడు ప్రోగ్రామును నందిగామ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ లక్ష్మీ భార్గవి గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో భాగంగా జీవన నైపుణ్యాల గురించి ఆరోగ్యమేళ మరియు ఎనీమియా ( రక్తహీనత ) వల్ల కలుగు అనారోగ్య సమస్యల గురించి వివరిస్తూ తీసుకోవలసిన జాగ్రత్తలను తెలిపారు & మంచి పనులు చేయడానికి సరైన నిర్ణయాలు తెలుసుకోవడానికి సహాయపడే సామర్థ్యాలు జీవన నైపుణ్యాల విద్యా అంటే ఏమిటి ఇది కిషోరీ లు చురుకుగా పాల్గొని నేర్చుకునే విధానం ఇందులో కేవలం వినడమే కాకుండా మాట్లాడడం ఆలోచించడం చర్చించడం కార్యకలాపాలు చేయడం ద్వారా నేర్చుకుంటారు మన వ్యక్తిత్వమే మన బలము అని ఆరోగ్యమేళ సెషన్ 3 ఈ కార్యక్రమం గురించి ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలత తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ నందిగామ సూపర్వైజర్ పి శ్రీలత అంగన్వాడి వర్కర్స్, కిషోరీ బాలికలు పాల్గొనడం జరిగినది.

# బందరు అభివృద్ధి చూసి ఓర్వలేకే పేర్ని నాని విషప్రచారం.. టీడీపీ నేతల ధ్వజం

**పిట్టలదొర డ్రామాలు ఆపాలి..**

**దోచుకున్నది నువ్వు కాదా?**

**మంత్రి కొల్లు రవీంద్రపై బురదజల్లితే సహించేది లేదు**

**మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె నాని హెచ్చరిక**




మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

బందరు ప్రజలను ఐదేళ్లపాటు మోసం చేసిన మాజీ మంత్రి పేర్ని నాని, ఇప్పుడు అవాస్తవాలతో డ్రామాలు ఆడుతున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మచిలీపట్నం టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె నాని, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ తదితరులు పాల్గొని పేర్ని నాని తీరుపై నిప్పులు చెరిగారు.అధికారులను బెదిరిస్తే ఊరుకోంమార్కెట్ యార్డ్‌లో హౌసింగ్ అధికారులు ఉంచిన స్టీల్‌పై పేర్ని నాని చేస్తున్న ఆరోపణలు హాస్యాస్పదమని నాయకులు కొట్టిపారేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి వచ్చిన లేఖ ఆధారంగా, ప్రభుత్వ నిబంధనల ప్రకారమే 25 క్వింటాళ్ల స్టీల్ పంపిణీ జరిగిందని, ఇందులో అంతా పారదర్శకత ఉందని స్పష్టం చేశారు.

కేవలం ఖాళీగా ఉన్నాననే నెపంతో ప్రతిరోజూ మైక్ ముందు కూర్చుని అధికారులను బెదిరించడం పేర్ని నానికి అలవాటుగా మారిందని విమర్శించారు.దోపిడీ చరిత్ర నీది.. అభివృద్ధి మాది!పేర్ని నాని అవినీతి చరిత్రను గుర్తు చేస్తూ టీడీపీ నేతలు సంధించిన ప్రశ్నలు బియ్యం దోపిడీ7000 బస్తాల బియ్యం దోచుకున్నది నువ్వు కాదా..? తప్పు దొరికిపోవడంతో వెనక్కి డబ్బులు కట్టింది వాస్తవం కాదా..?" అని నిలదీశారు.భూకబ్జాలు: మంగలేరు వద్ద అడ్డగోలుగా తవ్వకాలు జరిపి, మూడు ఎకరాలు పూడ్చుకున్న విషయాలు బందరు ప్రజలందరికీ తెలుసని పేర్కొన్నారు. ఉప్పునీటి పర్రలో లేఔట్లు: పేదలకు ఇచ్చిన 19 వేల పట్టాల్లో మెజారిటీ అనాథరైజ్డ్‌లేనని, కనీసం మంచినీటి సౌకర్యం లేని ఉప్పునీటి పర్రలో లేఔట్లు ఇచ్చి పేదలను ఇబ్బందుల్లో నెట్టారని ధ్వజమెత్తారు.అభివృద్ధి పథంలో మచిలీపట్నం మంత్రి కొల్లు రవీంద్ర నాయకత్వంలో బందరు పరుగులు పెడుతోందని నేతలు తెలిపారుమంగినపూడి బీచ్ అభివృద్ధి, పోర్టు ఆధారిత పరిశ్రమలు, గోల్డ్ కవరింగ్ రంగం ద్వారా యువతకు ఉపాధి కల్పించడమే మంత్రి లక్ష్యం. కొల్లు రవీంద్ర గారికి అభివృద్ధి గురించి ఆలోచించడానికే సమయం సరిపోవడం లేదు. నీలాగా బురదజల్లే రాజకీయాలు చేయాల్సిన అవసరం మాకు లేదు.

సవాళ్లు - హెచ్చరికలుమచిలీపట్నం నగరవాసులకు కనీసం ఒక్క సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ కూడా నిర్మించలేని వ్యక్తి, ఇవాళ నీతులు మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఇకనైనా నాటకాలు మానుకుని వాస్తవాలు మాట్లాడాలని, లేనిపక్షంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఈ సమావేశంలో 30వ డివిజన్ ఇంచార్జ్ పిప్పళ్ళ వెంకన్న, 5వ డివిజన్ ఇంచార్జ్ రామగాని రత్నరావు తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు.


Printed by Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at and published at DOOR NO. 19-4-378, S T V NAGAR, NEAR OLD TVS SHOW ROOM, OPPOSITE TIRUPATHI (URBAN) editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .PRGINo. "APTEL/25/A2316,Phone No. Cell : 9502116677